RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 6 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, ఏప్రిల్, 19, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## హైదరాబాద్‌లో భారీ స్థాయిలో..

# ఏఐ డేటా సెంటర్ క్లస్టర్



- హైదరాబాద్ అభివృద్ధికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా : సీఎం రేవంత్‌రెడ్డి
- రండి.. తెలంగాణ రైజింగ్ లో పెట్టుబడి పెట్టండి
- జపాన్ పారిశ్రామికవేత్తలకు రేవంత్ ఆహ్వానం

టోక్యో,ఏప్రిల్ 18: జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టోక్యోలో నిర్వహించిన ఇండియా-జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో పాల్గొన్నారు. జపాన్‌లోనిపలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో రాష్ట్ర బృందం సమావేశమైంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలుపుష్కలంగా ఉన్నాయన్నారు. ఈవీ,టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాల ని కోరారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం ప్రచార వీడియోలను రేవంత్ బృందం ప్రదర్శించింది. హైదరాబాద్ అభివృద్ధికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నానని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. భారత్, జపాన్‌కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్ నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటాసెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలోసీఎంరేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపైప్రభుత్వ అధికారులు,సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ. 562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది.సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా,పంపిణీ రంగంలో పెట్టుబడులు,ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది.



## ఇందిరాగాంధీ.. ఉదంతం గుర్తులేదా?

### జగదీప్ ధన్‌ఖడ్‌కు సిబల్ కౌంటర్

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18:** తమిళనాడు బిల్లులను క్లియర్ చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులు క్లియర్ చేయాలని పేర్కొంది. అయితే సుప్రీం వ్యాఖ్యలను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయవాది, రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ తాజాగా కౌంటర్ ఇచ్చారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ధన్‌ఖడ్ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం తనను విచారానికి, దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. "దేశవ్యాప్తంగా ప్రజావిశ్వాసం చూరగొన్న సంస్థ ఏదైనా ఉందటే అది న్యాయవ్యవస్థే. రాష్ట్రపతి పదవి అనేది ఒక పొజిషన్ మాత్రమే. క్యాబినెట్ సలహాల మేరకు మాత్రమే రాష్ట్రపతి వ్యవహరిస్తారు.రాష్ట్రపతిని ఆదేశించే విధంగా న్యాయ వ్యవస్థ వ్యహరించడాన్ని జగ్‌దీప్ ధన్‌ఖడ్ వ్యతిరేకించారు.

## త్వరలోనే బీజేపీ కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటన

### కేబినెట్ విస్తరణ ఉండే ఛాన్స్..!

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వారసుడిగా ఎవరొస్తారన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. త్వరలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రకటించనుంది. ఏప్రిల్ 22, 23 తేదీల్లో ప్రధాని మోడీ సౌదీ అరేబియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటించే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. అనంతరం కేబినెట్ విస్తరణ కూడా ఉండే ఛాన్సుందని తెలుస్తోంది.ప్రస్తుతం బీజేపీ అధ్యక్ష రేసులో కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. ఎక్కువగా మనోహర్ లాల్ ఖట్టర్‌కు అవకాశం ఉన్నట్లు వార్తలు తెలుస్తోంది. ప్రధాని మోడీతో ఖట్టర్‌కు మంచి సంబంధాలు ఉన్నట్లుగా సమాచారం. ఈ నేపథ్యంలో ఆయనకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. అనంతరం మోడీ కేబినెట్ విస్తరణ చేసే అవకాశం కూడా ఉంది. త్వరలోనే బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్డీఏ మిత్రపక్షాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వొచ్చని సమాచారం. ఎన్‌సీపీ, శివసేనతో పాటు బీహార్‌లోని ఇతర మిత్రపక్షాలకు చోటు లభించే ఛాన్సుంది. కొత్త ముఖాలకు అవకాశం ఉంది. ఇక బీహార్ నుంచి ఉపేంద్ర కుష్వాహా వంటి నేతకు కేబినెట్‌లో చోటు లభించే ఛాన్సుంది. వక్ఫ్ చట్టంపై ముస్లింలలో ఉన్న వ్యతిరేకత నేపథ్యంలో చాలా వ్యూహాత్మకంగా బీజేపీ హైకమాండ్ అడుగులు వేస్తున్నట్లుగా తెలుస్తోంది.

## మోడీ కృషి వల్లే హైదరాబాద్‌కు కంపెనీలు: కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్,18,తెలంగాణ పత్రిక:** మోడీచేస్తున్న కృషి వల్లనే హైదరాబాద్‌కు పరిశ్రమలు వస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ ఒక్కటే కాదని అంబర్‌పేట, నాంపల్లి, ఖైరతాబాద్ కూడా నగరంలో భాగమేనని చెప్పారు. బీఆర్ఎస్ కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉన్న ప్రాంతంలోనే అభివృద్ధి చేసిందని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే నగరం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. బేగంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికపై నిర్వహిం చిన బీజేపీ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్నించారు. మజ్లిస్‌కు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం చేస్తుందని తమ పార్టీని ఓడించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పనిచేస్తున్నాయని అన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత



### సన్నబియ్యం పంపిణీపై దుష్ప్రచారం : మంత్రి సీతక్క

ములుగు జిల్లాలో భూభారతి పైలెట్ ప్రాజెక్టుని ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు

**వెంకటాపురం,ఏప్రిల్,18,తెలంగాణ పత్రిక:** ములుగు జిల్లా వెంకటాపురంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టుని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కలు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. భూభారతి చట్టం అమలులో పైలెట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లాలోని వెంకటాపురం ఎంపిక చేయడం రెవెన్యూ మంత్రి శ్రీనన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భూమి అనేది ఒక ఆత్మబలం, ఒక ఆదాయం.. గత ప్రభుత్వం ధరణి పేరుతో దగా చేసిందని అన్నారు. గతంలో నిజమైన రైతులకు గత ప్రభుత్వంలో పట్టాలు కాకుండా నష్టం జరిగింది.




గత ప్రభుత్వ హయాంలో అధికారులను వాడుకొని బీఆర్ఎస్ నాయకులు వాళ్ల పేరు మీద భూములను ఎక్కించుకున్నా సందర్భాలు ఉన్నాయి. పేదవారిని ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడితే గత పాలకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారన్నారు. ప్రజలకు ఏమి దక్కాలో అది దక్కేలా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని మంత్రి అన్నారు. మహిళలకు ఇవ్వాల్సిన 3,000 కోట్ల వడ్డీని ఎగకొట్టి పోయారని.. అవన్నీ మేము ఇస్తున్నామన్నారు. ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారు? ఎవరు దోచుకున్నారో ఆలోచించండి అంటూ మంత్రి మాట్లాడారు.

## రేవంత్ రెడ్డి పై విచారణ జరపండి

# మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి

### మోడీకి కెటిఆర్ వినతి

**హైదరాబాద్,ఏప్రిల్,18,తెలంగాణ పత్రిక:** కంచగచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ జరిపి కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని ప్రధాని మోదీని కోరారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్. హెచ్‌సీయూలో జరిగిన విధ్వంసం విషయంలో మోదీ తన చిత్తశుద్ధిని నిరూపిం చుకోవాలి. హెచ్‌సీయూలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన విధ్వంసంపై ప్రధాని మోదీ మాట్లాడింది కేవలం బూటకం కాకుంటే చర్యలు తీసుకోవాల న్నారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్విట్ చేశారు..కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ. 10 వేల కోట్ల ఆర్థిక మోసమని అన్నారు. . కాంగ్రెస్ చేసిన ఆర్థిక మోసంపై ఇప్పటికే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సీబీఐ, ఆబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐఓలకు ఆధారాలతో సహా తెలియజేశామని చెప్పారు. ఆర్థిక అవకతవకలు జరిగినట్టు కేంద్ర సాధికార కమిటీ కూడా నిర్ధారించిందని, స్వతంత్ర విచారణ చేయాలని కేంద్ర సాధికార కమిటీ సూచించిందని గుర్తు చేశారు.



## మస్క్‌తో ప్రధాని మోడీ

# ఫోన్ భేటీ..!



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18:** ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. టెక్నాలజీ, సృజన రంగాల్లో భారత్, అమెరికా మధ్య సహకారం పటిష్ఠతలో పరస్పర ఆసక్తిని ఉభయులూ పునరుద్ఘాటించారు. భారతీయ విద్యుత్ వాహన విపణిలో ప్రవేశానికి టెస్లా అవకాశాలను అన్వేషిస్తున్నట్లు భావిస్తున్న సమయంలో ఉభయుల మధ్య టెలిఫోన్ సంభాషణ చోటు చేసుకున్నది. ఈ సంవత్సరం మొదట్లో వాషింగ్టన్ డిసిలో తమ గత సమావేశం నేపథ్యంలో ఉభయులూ విస్తృత శ్రేణి అంశాలపై చర్చించారు. తాము వివిధ అంశాలపై చర్చించినట్లు మస్క్‌తో సంభాషణ అనంతరం ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'ఎలాన్ మస్క్‌తో మాట్లాడాను. ఈ ఏడాది మొదట్లో వాషింగ్టన్ డిసిలో మా భేటీలో ప్రస్తావించిన విషయాలు సహా వివిధ అంశాల గురించి చర్చించాను.టెక్నాలజీ, సృజన రంగాల్లో సహకారానికి గల అపార అవకాశాలను మేము చర్చించాం' అని ఆయన తెలిపారు.



## లొంగిపోయిన 33 మంది నక్సల్స్



సుక్మా: మావోయిస్టు సిద్ధాంతాల భావజాలం, స్థానిక గిరిజనలపై జరిగిన దురాగతాలపై విసిగిపోయి లొంగిపోతున్నట్టు వీరంతా ప్రకటించారని సుక్మా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ తెలిపారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'నియాద్ నెల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) పథకానికి వీరంతా ఆకర్షితులైనట్టు చెప్పారు.వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలైట్లను తుదముట్టిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గురువారం మరోమారు ప్రకటించిన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో 33 మంది నక్సలైట్లు శుక్రవారంనాడు లొంగిపోయారు. వీరిలో 17 మంది నక్సల్స్‌పై రూ. 49 లక్షల రివార్డు ఉంది. తాజాగా లొంగిపోయిన వారిలో తొమ్మిది మంది మహిళలతో సహా 22 మంది సీనియర్ పోలీసులు అధికారులు, సీఆర్‌పీఎఫ్ ముందు లొంగిపోయారు. ఆ తర్వాత మరో 11 మంది పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. వీరిలో ఇద్దరు మహిళా నక్సల్స్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చిత్రాలు,విచిత్రాలు కామన్... 12లో..

# కానీ ఈ స్టోరీ అంతకుమించి..!

## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్



మెదక్ జిల్లా చేగుంట మండల్ ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకుఇబ్రహీంపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన ఎర్ర గొల్ల పోచమ్మ దిశా దిన కర్మకు వారి కుటుంబానికి చౌదరి శ్రీనివాస్ 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో.ఎర్ర గొల్ల మల్లేశం. ఎర్ర గొల్ల పెంటయ్య. బోయిని రాములు. ఎర్ర గొల్ల కనకరాజు. చాకలి నరసింహులు. ఎర్ర గొల్ల పద్మ ఎర్ర గొల్ల నరసింహులు. ఎర్ర గొల్ల కొమరయ్య. ఎర్ర గొల్ల నాగులు. ఎండి అప్సర్. ఎర్ర గొల్ల రాములు. బెదరమైన స్వామి. తిప్రమైన మహేష్. బి సాయి. మట్టం రమేష్. తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ మహంకాళి అమ్మవారి వార్షికోత్సవం ....



నంగునూరు,ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు గణపతి పూజ, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఇంటి నుంచి తెచ్చిన నీటితో దంపతులు అమ్మవారికి జలాభిషేకం చేశారు. భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు చల్లారం రాజశేఖర్ రెడ్డి,ఆలయ అధ్యక్షుడు చల్లారం రజనీకర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో గ్రామస్తులందరూ కూడా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారి కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కుప్పలపైకి బైక్ ఎక్కి గాయలపాలైన వ్యక్తి



కొండపాక, ఏప్రిల్ 18,(తెలంగాణ పత్రిక):వరి ధాన్యం కుప్పలపైకి ఎక్కి ద్విచక్ర వాహనదారుడు గాయాలపాలైన సంఘటన శుక్రవారం కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లిలో చోటుచేసుకుంది. గుర్రాల చంద్రం వయస్సు 50సంవత్సరాలు, గ్రామం లకుడారం గ్రామానికి చెందిన వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై తిమ్మారెడ్డి పల్లి గ్రామం నుండి కొండపాక వెళ్లే మార్గంలో రోడ్డుపై ఆరబోసిన వడ్ల కుప్పలపై వాహనం ఎక్కడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతనిని అంబులెన్సులో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేషనల్ హెరాల్డ్ కేసు పక్కా రాజకీయ కక్ష సాధింపు: అజయ్ రెడ్డి యార

వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) ఈ దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ . నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ ని, రాహుల్ గాంధీ పేర్లను చేర్చిన కారణంగా భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి కేసులు పెట్టడం అప్రజాస్వామికం అంటూ మోడీ ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేస్తుంది అన్నారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ.. ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో శ్రీమతి సోనియా గాంధీ ని, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం బీజేపీ రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది అన్నారు. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుందన్నారు . ఇది ఎల్లకాలం నడవదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి నాయకులను కేసుల పేరుతో బెదిరించాలనుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలి అని జిల్లాలోని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.



# నేల రాలిన పంటలు..అడుగంటిన ఆశలు

### -అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి - నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలిస్తున్న చందుపట్ల కీర్తిరెడ్డి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,18 (తెలంగాణ పత్రిక): రెక్కల కష్టాన్ని నమ్ముకొని పంటలు పండించిన రైతన్నకు అకాల వర్షాలు తీవ్ర నష్టాన్నే మిగిల్చాయని..చేతికొచ్చిన పంట కళ్ళముందే కొట్టుకుపోతుంటే ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో రైతులు కూరుకుపోతున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. ఈనెల 15న రాత్రి ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతుల పంటలను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి, నేతృత్వంలోని బిజెపి బృందంతో పర్యటించి పంటలను పర్యవేక్షించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వానకు వరి, మామిడి, మొక్కజొన్న అరటి, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే స్పందించి అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను సర్వే చేయించి..పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ:50 వేలు ఇప్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించాలని డిమాండ్ చేశారు. అసత్యపు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. అధికారంలో ఉండి వినతి పత్రాలు ఇస్తే ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. దేశవ్యాప్తంగా బీమా యోజన అమలవుతుంటే, తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. దీంతో అకాల వర్షాలకు..ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు



నష్టపోయిన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో తెలంగాణలో ఫసల్ బీమా యోజనను అమలు చేసే విధంగా కృషిచేసి రైతులను ఆదుకోవాలే తప్ప..మీ చేతకానితనాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నమనేని భూమారావు, బలుగూరి రాజేశ్వర్ రావు, లోకులబోయిన తిరుపతి, మండల ఉపాధ్యక్షులు బలుగూరి కిషన్ రావు, రంగపురం మాజీ ఉప సర్పంచ్ వైనాల ప్రియాంక శివకుమార్, నాయకులు బలుగూరి తిరుపతిరావు, అరికాంతపు కృష్ణారెడ్డి, చిలుకమారి రాజేంద్రప్రసాద్, రంగపురం బూత్ అధ్యక్షులు తక్కలపల్లి విజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోము

### - కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్



కొండపాక, ఏప్రిల్ 18, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపైన, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైన అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ హెచ్చరించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ప్రీతంల ఆదేశాల మేరకు శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మోడీకి అమిత్ షాలకు బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే వారి పైన పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకొని సోనియా గాంధీ కుటుంబానికి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు అండగా కాంగ్రెస్ పార్టీతో పాటు ఈ దేశ ప్రజలంతా ఉన్నారని విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ, సీనియర్ నాయకులు దాస అంజయ్య, మార్క సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్లు ఉపాధ్యక్షులు పుట్ల ఏసు, కొత్తూరు నరహరి, సీనియర్ నాయకులు కోదాది రమేష్, జిల్లా కన్వీనర్లు పోన్నల రాజేష్ ,ముత్యాల యాదగిరి, బొడ్డు బాలరాజు, బయ్యారం యాదగిరి, పుట్ల ప్రసాద్ ఐఎన్టియూసీ నాయకులు రవీందర్ గౌడ్, బాలరాజు, కనకయ్య, రామస్వామి, సామెల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

నర్సంపేట ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక): ఈ నెల 27 న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయుటకై నర్సంపేట మున్సిపాలిటీ 6 , 7 వార్డులలో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసిన పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ బిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ , సెంట్రల్ ఏసి ఆడిటోరియం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సెంట్రల్ లైటింగ్, అం తర్గత రోడ్లు నిర్మించడం జరిగింది అని తెలియజేశారు..ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు 6 7 వార్డులలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి బిఆర్ఎస్ పార్టీ కుటుంబాన్ని 25 ఏళ్ల సభకు రావాలని ఆహ్వానించడం జరిగింది. క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు ,వాసం సాంబయ్య,



రామాసాయం సుధాకర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు దొంగల సురేష్, దుగ్గి రాజు,7 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసరూ రవి, సట్ల బిక్షపతి, గద్దల ఎల్లయ్య, ఎల్లబోయిన కట్టయ్య, చీర శ్రీను, చీర చిన్న కొమురయ్య, మోట విక్రమ్, చీర కుమార్, పాపని రవి, మొగిలి హరిశంకర్, దేవులపేల్లి శ్రీను, పెండెం సాంబయ్య. 6 వార్డు ప్ర ధాన కార్యదర్శి పెండ్యాల రాజు, నాయకులు గాండ్లోజు భాస్కర్, మునిగాల సాయికృష్ణ రెడ్డి, కాసర్ల రవీందర్ రెడ్డి, రాయరాకుల వీరన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు....

# యేసుక్రీస్తు రక్తతర్పణం సర్వమానవాళికి నిత్యజీవం ప్రభు సేవకుడు,పాస్టర్,రేవ.చిర్ర, డేవిడ్

పరకాల ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) సంగెం మండల కేంద్రంలో షాలోమ్ ప్రార్థన మందిరం నందు ప్రభు సేవకుడు,పాస్టర్,రేవ.చిర్ర.డేవిడ్. బోధి స్తూ ప్రేమ, క్షమాపణ, త్యాగం, దయ,కరుణ,జాలి మనిషిని మరింత ఉన్నతంగా మార్చుతాయన్న యేసు క్రీస్తు త్యాగాలను స్మరించుకుందాంగుడ్ ఫ్రైడే మానవాళి పాప పరిహారార్థం సిలువపై ప్రాణం త్యాగం అని తెలిపారు. సిలువ పై ప్రేమ సందేశం యేసుక్రీస్తు సిలువ పై పలికిన 7 మాటలు 7 విలువైన మాటలు ఆచరణీయ పాఠాలు. యేసు తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము (లూకా 23:34), నేడు నీవు నాతోకూడా పరదైసులో ఉందువు (లూకా 23:43),



అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను. తయివాత శిష్యుని చూచి 'ఇదిగో నీ తల్లి అని చెప్పెను. (యోహాను19:26-27), నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివని అర్థం ( మత్తయి 27:46), దప్పిగొనుచున్నాను ( యోహాను 19:28), సమాప్తమైనది (యోహాను19:30), తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొను చున్నాను.(లూకా 23:46.గుడ్ ఫ్రైడే వేడుక నిర్వహించారు.షాలోమ్ ప్రార్ధన మందిరం చర్చి సంగెంలో పిల్లలు,పురుషులు, మహిళలు,యువతి, యువకుల కాళ్లు అందరివి కాళ్లు కడిగి బ్రెడ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. యేసుక్రీస్తు శిలువ వేయబడిన అనంతరం సమాధి చేయబడిన రోజును క్రైస్తవులు గుడ్ ఫ్రైడేగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.యేసుక్రీస్తుకు శిశ్యులుగా ఉన్న 12 మందిని స్మరిస్తూ మార్గము ఆయన చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సురేశ్,రాజు, యాదగిరి,నరసింహారాములు, కుమారస్వామి,విద్యారాణి, సుప్రియ, వరలక్ష్మి,కావ్యశ్రీ,శైని, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దళిత సంఘాల రాష్ట్ర అధ్యక్షుని దాడిని ఖండిస్తున్నాం తెలంగాణ దళిత సంఘా లు

మెదక్ జిల్లా చేగుంట మండలం ఏప్రిల్ 18. (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా అధ్యక్షుడు ఎగ్గడి శేఖర్ సిద్దిపేటలో నిర్మించినటువంటి అంబేద్కర్ కాలనీలో హనుమాన్ దేవాలయాన్ని బత్తుల చంద్రం నిర్మించడం జరిగింది ఆ నిర్మాణానికి శిలాఫలకం పెట్టడం జరిగింది శిలాఫలకంపై చందనం పేరు పెట్టడం జరిగింది అందుకు కాలనీలో ఉన్న అగ్రవర్ణ పేదలు శిలాఫలకాన్ని తీసి వాళ్ల పేరు రాయించుకోవడం జరిగింది అందుకు రాయిస్తున్నారని అడగడానికి పోతే బత్తుల చందనంపై దాడి చేయడం జరిగింది వెంటనే వెళ్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికీ రెండు నెలలు కాస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మన ఎస్సీ ఎస్టీ కమిషనర్ అయినటువంటి బక్క వెంకయ్య గారు గుడి వద్దకు వచ్చి ఎస్ఎస్సి కేసు పెట్టాలని పోలీసులకు చెప్పడం జరిగింది అయినా ఈనాటికి ఎటువంటి కేసు లేదు దయచేసి కేసు పెట్టి వాళ్ళని అరెస్టు చేయాలని కోరుకుంటున్నాము లేని ఎడల రాష్ట్రంలో అన్ని జిల్లాలలో మండలాలలో ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరుగుతుంది ఇట్లు మీ ఎగ్గడి శేఖర్ ఈ కార్యక్రమంలో మాల



మహానాడు మండల నాయకులు నరేష్ మరియు ఎగ్గడి బాబు. ఎగ్గడి వెంకటి మొయ్య రాజు ఎగ్గడి కుమార్. మోడమైన స్వామి.ఎగ్గడి లాలు. ఎగ్గడి స్వామి. మోడమైన బాలెల్లం. ఎగ్గడి దుర్గయ్య. మొయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీని ఆదరిస్తున్న ప్రయాణికులకు సన్మానం చేసిన డిపో మేనేజర్




నర్సంపేట ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) ఆర్టీసీ నర్సంపేట బస్టాండు యందు శుక్రవారం రోజు కర్టసి డే సందర్భంగా ఆర్టీసీని ఆదరిస్తున్న ప్రయాణికులకు మర్యాదపూర్వకంగా గులాబీ పుష్పాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ . బస్సులో రెగ్యులర్ ప్రయాణం చేస్తన్న నర్సంపేట కి చెందిన మెండు సారంగం, నారక్కపేట గ్రామానికి చెందిన లెంకల ప్రనీత ని శాలువాలతో సన్మానం చేసి గులాబీ పుష్పాలు అందించారు. ఈ కార్యక్రమం లో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , ఏ డి సి మల్లికార్జున్, రవీందర్, రాంబాబు, తేజశ్విని డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అప్పగించిన చిట్యాల సీఐ డి మల్లేష్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్, 18(తెలంగాణ పత్రిక): పోగొట్టుకున్న ఫోన్లను శుక్రవారం చిట్యాల సిఐ డి మల్లేష్ బాధితులకు అప్పగించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో గల జూకల్ గ్రామానికి చెందిన సిరిగిరి రవీందర్ రెండు నెలల క్రితం తమ ఒప్పో మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. అలాగే వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల రవీందర్ నెల క్రితం తన రెడ్ మీ ఫోన్ ను పోగొట్టుకోని..చిట్యాల పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా..సీఈఐఆర్ పోర్టల్ ద్వారా చిట్యాల పోలీసులు ఫోన్లను గుర్తించారు. కాగా శుక్రవారం చిట్యాల ఎస్ఐ శ్రవణ్ కుమార్ తో కలిసి చిట్యాల సిఐ డి మల్లేష్ బాధితులకు ఫోన్లను అప్పగించారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన కానిస్టేబుల్ లాల్ సింగ్ ని సీఐ మల్లేష్ అభినందించారు.

## గ్రామ గ్రామన జై భీం జై బాపు జై సంవిధాన్ ర్యాలీలు...




వర్ధన్నపేట, ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక)వర్ధన్నపేట మండలం రామవరం ,డివిటీపల్లి ,బండౌతపురం గ్రామాలల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాలతో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ జనగాం రమేష్ గౌడ్, వర్ధన్నపేట మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న,తాల్లపెల్లి శ్రీనివాస్,మరుపట్ల సాయి కాంగ్రెస్ శ్రేణులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## సత్తుపల్లి లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

### ఏసుక్రీస్తు శిలువను మోసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

సత్తుపల్లి, ఏప్రిల్ 18, (తెలంగాణ పత్రిక):
త్యాగానికి ప్రతిరూపమైన గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం సత్తుపల్లి పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణం, మెయిన్ రోడ్ లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ క్రైస్తవసోదర, సోదరి మణులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేస్తూ మానవాళి కోసం యేసు క్రీస్తు చేసిన త్యాగాలను, ప్రభోదించిన శాంతి బోధనలను గుర్తు చేసుకోవాలని కోరారు.



# సంపాదకీయం

## భారతీయ రైతును రక్షించేదెవరు?

భారత వ్యవసాయ రంగ ప్రగతిలో జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, ప్రాంతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాల పాత్ర కీలకం. వాటిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒకటి. దానిని రైతు ఉద్యమ నాయకుడు, అఖిల భారత కిసాన్ సభ మొదటి కార్యదర్శి అయిన ఆచార్య ఎన్.జి.రంగా పేరు మీద మార్పు చేసుకొన్నాం. అటువంటి అనేక మంది రైతు నాయకుల స్ఫూర్తితో, రైతు వ్యవసాయాన్ని రక్షించుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం. దేశం సాధించిన హరిత, క్షీర, నీలి విప్లవాలకు దోహద పడిన మానవ వనరు–విద్య విస్తరణ పరిశోధనకు తగినట్లుగా–రూపొందించుకొంటున్నాం. దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపుగా అనేక పురస్కారాలు లభించాయి. స్వపరిపాలన మొదటి దశలో కేవలం 50 మిలియన్ టన్నులున్న తిండి గింజల ఉత్పత్తిని మూడు నాలుగు దశాబ్దాల కాలంలో ఐదారు రెట్లు పెంచుకోవటానికి దోహదపడ్డాం. అదే విధంగా పాలు, చేపలు, గుడ్లు, మాంసం, పండ్లు, కూరగాయల ఉత్పత్తులు పెరిగే సాంకేతికాల్ని అభివృద్ధి చేశాం. దేశం ఆహార భద్రతకు చేరగలిగింది. అయితే, 1990 నుండి మన వ్యవసాయం మరో మలుపు తిరిగింది. కేవలం ఉత్పత్తులపై కేంద్రీకరించిన ఫలితంగా, వ్యవసాయ వనరులు దిగజారాయి. ముఖ్యంగా మన కుటుంబ వ్యవసాయానికి కీలకమైన సన్న–చిన్న కారు రైతులు ప్రతికూల స్థితికి నెట్టబడ్డారు. పర్యావరణ పరంగా, ప్రజారోగ్య రక్షణ పరంగా నష్టపోతూ వస్తున్నాం. ప్రపంచ స్థాయి సంస్థలు క్రోడీకరించిన అంశాల్ని గుర్తించి, వ్యవసాయ పరంగా మార్పులు చేసుకోవాలనే స్థితికి వచ్చాము. లేకుంటే జరుగుతున్న పరిణామాలు మనల్ని మళ్లీ ఆహార భద్రత లేని దేశంగా మార్చే దశలోకి వస్తామని గుర్తించాము. 2013లో మనం చేసుకొన్న 'ఆహార హక్కు చట్టం' నీరు కార్చే స్థితిలోకి వచ్చిందా? అని గందరగోళం వైపు నెట్టబడ్డామా? దీనికి ప్రపంచ వాణిజ్య సంస్థ (గాట్) తెచ్చిన, మేధోపర హక్కు నియమాలు (ఐ.పి.ఆర్) వ్యవసాయాన్ని కూడా ప్రభావితం చేశాయి. భారత దేశానికి అనువైన కుటుంబ వ్యవసాయం బదులుగా ఐరోపా, అమెరికా, జపాన్, ఇజ్రాయిల్ కార్పొరేషన్ల వ్యవసాయాన్ని మనం కూడా అమలు చెయ్యాల్సిన స్థితికి నెట్టబడ్డాం. వ్యవసాయం ముఖ్య మానవ వనరైన సన్న చిన్నకారు రైతులు, దిన కూలీలు నిరుద్యోగులుగా మారుతున్న దశ మొదలయ్యింది. పంటల విత్తనాలు కంపెనీల గుత్త సొమ్ముగా మారాయి. అలాగే వ్యవసాయ రసాయనాలు, ఇతర ఉపకరణాలు అత్యంత 'ఖరీదుగా' మారాయి. పంటల ఉత్పత్తి పెట్టుబడులు అనూహ్యంగా పెరిగాయి. ఈ పరిణామాల్ని గుర్తించిన కొందరు వ్యవసాయ రంగ అనుభవ నేపథ్యమున్న వారు 'మన కోసం మనం' అనే డా.వర్గీస్ కురియన్ తాత్వికతను ముందుకు తెచ్చే ప్రయత్నం 2012లో గుంటూరు జిల్లాలో మొదలెట్టారు. ముఖ్యంగా పంట విత్తనాలపై హక్కు రైతుకు వుండాలని రైతులు తక్కువ పెట్టుబడితో సాగు వైపు మరలే విధంగా పరిశోధనా రంగం, విస్తరణ శాఖలు పని చేయాలని ఉద్యమాన్ని మొదలెట్టారు. ప్రాంతీయంగా గుంటూరు ప్రకాశం, కృష్ణా, ఖమ్మం జిల్లాల పత్తి రైతుల్ని పరస్పర సహకార సహాయ సంఘాల ద్వారా ప్రభావితం చేసే ప్రయత్నాలు మొదలెట్టారు. వారికి సహకారంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం 'లాం', శాస్త్రవేత్తలు, గుంటూరు వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు రైతు శిక్షణలు జరిపారు. దాన్ని 'రైతు రక్షణ వేదిక'గా నడిపారు. అయినా ఆ ప్రయత్నం ఇంకా ప్రారంభ స్థాయిని దాటలేదు. దానికి ముఖ్య కారణం స్థానిక విత్తన వ్యవసాయ రసాయన కంపెనీల ప్రచార హోరు, తాత్కాలిక ఫలితాలిచ్చే ఉపకరణాల జోరు. రైతు రక్షణ వేదిక సభ్యులు కొందరు ప్రభుత్వ సహకారంతో, దాతృత్వ పెట్టుబడిదారుల దన్నుతో నడపబడే ప్రకృతి వ్యవసాయం, వరవడిలో పడ్డారు. అయినా ఆంధ్రప్రదేశ్ నిరంతరం వ్యవసాయ సంక్షోభ రాష్ట్రంగానే గుర్తించబడుతున్నది. రైతుల ఆత్మహత్యలు ఆగలేదు. వ్యవసాయ రసాయనాల వాడుక పరంగా రాష్ట్రం మొదటి వరసలోనే ఉంది. ప్రభుత్వం నియమించిన వ్యవసాయ సంక్షోభ కమిటీల సిఫార్సులు అమలుకు నోచుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రొ.స్వామినాధన్ నేతృత్వాన అధ్యయన కమిటీని వేసింది. ఆ కమిటీ సూచించిన అంశాన్ని గత యు.పి.ఎ ప్రభుత్వంగాని, ఇప్పటి ఎన్.డి.ఎ ప్రభుత్వం గాని పట్టించుకోలేదు. దానికి స్పందించిన ప్రొ.స్వామినాథన్ తన అభిప్రాయాన్ని ఈ విధంగా వ్యక్తపరిచారు."భారతదేశం ఇరవయ్యవ శతాబ్దం చివరి దశలో ఆహార కొరత నుండి బయటపడ్డదని చెప్పుకొచ్చాం. కాని 21వ శతాబ్దంలో మళ్లీ మనల్ని ఆహార భద్రతలో ఉంచగలిగేదెవరు? అనే అనుమానం వస్తున్నది. గత రెండున్నర దశాబ్దాలుగా, ఆత్మహత్యల వార్తల్లో రైతులే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. దాదాపు 3.5 లక్షల మంది ఆహార ఉత్పత్తిలో అత్యంత కీలకమైన రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనేక మంది రైతు, రైతు కూలీలు వ్యవసాయం వదిలేసే దశకు చేరారు. ఈ ప్రభావం వల్ల భారత ప్రభుత్వం తన ఆర్థిక సంస్కరణల వలయం నుండి బయటపడి మానవతతో కూడిన అభివృద్ధి పథకాల్ని చేపడతామని, 2004లో స్పష్టంగా ప్రకటించి పాలన మొదలెట్టింది. ఆ క్రమంలో జాతీయ వ్యవసాయ కమిషన్ వేసి నన్ను దానికి చైర్మన్ చేసి, వెంటనే తగిన పరిష్కార సిఫార్సులు చెయ్యమన్నారు. అయితే మిత్రులు సాయినాథ్, దేవేంద్ర శర్మ, సునీతా నారాయణ్, సుమన్ సహారు, సతీష్, రామాంజనేయులు వంటి అనేక మందితో చర్చించి అది వ్యవసాయ కమిషన్ కాదు రైతు కమిషన్" అని నిర్ధారించి ప్రభుత్వానికి సమగ్రంగా (6) నివేదికల ద్వారా 2007 నాటికి ముందుంచాము. ప్రభుత్వం దాన్ని పార్లమెంటులో చర్చించి సహేతుకమైన సిఫార్సుల్ని అమలు చేస్తారని ఆశించాను. తద్వారా వ్యవసాయ రంగాన్నే నమ్ముకొని బతుకుతున్న చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు రక్షించబడతానని ఎదురు చూస్తూ వచ్చాం. కాని ఇప్పటి వరకు వాటి అమలు విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కారణం అర్థమౌతూనే ఉంది. ప్రభుత్వం దృష్టిలో, ఆహార–వ్యాపార వర్గం అత్యంత కీలకం. ఈ సమస్యను దేశ ఉన్నత న్యాయస్థానం కూడా చర్చించి ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం (ఎన్.డి.ఎ) వచ్చింది. ఇది ఎన్నికల ముందుగా చెప్పినట్లు 'జాతీయ రైతు కమిషన్' ముఖ్య సిఫార్సుల్ని అమలు చేయగలదేమో చూద్దాం! ప్రముఖ ఆర్థికవేత్తలైన వి.కె.రామచంద్రన్, మధురా స్వామినాధన్, వెంకటేష్ ఆత్రేయ, కిసాన్ సంఘ నాయకుడు హన్నన్ మొల్లా తోపాటు అనేక మంది ఆలోచనాపరులు, సామాజిక ఉద్యమకారులు (ప్రొ.ఎం.ఎస్.స్వామినాధన్ పరిశోధనా కేంద్రం–చెన్నై, 24.6.2015) పాల్గొన్న సమావేశంలో, స్వామినాధన్ ముఖ్య వక్తగా చేసిన ప్రసంగ సారాంశమిది (నేను ఆ సమావేశంలో పాల్గొన్నాను). గత దశాబ్ద కాలంలో జరిగిదేంటో చూశాం. చెప్పేదానికి ప్రభుత్వం కట్టుబడకపోగా, ఇంకా వ్యాపార వర్గాల ప్రయోజన లక్ష్యంతో, రైతుల్ని దిగజార్చే చట్టాల్ని చేసింది. దేశ ఉన్నత న్యాయ స్థానం ఇచ్చిన సూచనలను, తీర్పును గౌరవించలేదు. పైగా రైతు సంఘాల ఉద్యమాల్ని అణచటానికి భయంకర నియంతృత్వ ధోరణిలో రైతులపై కాల్పులు జరుపుతున్నది.

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయోత్సవం చేయాలి

### పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చింతల యాదగిరి మాజీ కార్పొరేటర్ వరంగల్



వర్ధన్నపేట, ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో మాజీ వరంగల్ గ్రేటర్ కార్పొరేటర్ చింతల యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై తేదీ 27 ఏప్రిల్ 2025 రోజు వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ప్రపంచంలోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పిలుపునిచ్చిన సందర్భంగా పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ఎంపిటీసీ ల పరిధిలలో శుక్రవారం గోపనపల్లి, అనంతరాం, కొంకపాక, శ్రీనగర్, చౌటపల్లి, సోమారం, జామలాపురం, గోరుగుట్ట తండా ముఖ్య కార్యకర్తల సన్నాహక సమా వేశంలో మండలంలోని ప్రతి గ్రామంలో నుండి ప్రతి ఒక్కరిని కలిసి బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ సభకు ఆహ్వానించాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు కోల మల్లయ్య, సూర రమేష్, కరిమిళ్ల మోహన్ రావు, మట్టపల్లి లావణ్య, మాజీ సర్పంచులు దేవేందర్, మహేష్, రమేష్, ఏర్పుల శ్రీనివాస్, బానోత్ వెంకన్న,పిడుగు రేణుక సాయిలు, గోపగాని రాజు మాజీ ఉప సర్పంచ్ లు సూర అశోక్, దర్నోజు దేవేందర్, తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు రతన్, సంపత్, వంశీ, మాసాని వెంకట్, లక్ష్మీనారాయణ, కొల్లూరు రవి మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, సీనియర్ నాయకులు మట్టపల్లి చిన్న మాధవరావు, రఘుపతిరావు, జంగిల్ యాకయ్య, రైతు విభాగం అధ్యక్షుడు వెంకట్రాజం, జంగిలి బాబు, బొట్ల భాస్కర్, పిట్టల రాజు, రాపాక మధు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య

### - దళారులను నమ్మి మోసపోవద్దు-రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



వర్ధన్నపేట, ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక):వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం, ల్యాబర్తి మరియు వెంకట్రావుపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మరియు పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరతో పాటు, సన్నాలకు బోనస్ కూడా పొందాలని మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మరియు పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేయబడిన ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు దొడ్డు రకం ధాన్యానికి 2300/– లకు అదేవిధంగా సన్న రకం ధాన్యాన్ని 2320/– కు కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు క్వింటాలుకు 500/– బోనస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది కావున రైతులెవ్వరు మధ్యదళారులకు అమ్ముకోని మోసపోవద్దు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమశాతం 17% ఉండే విధంగా చూడాలని అలాగే 41 కేజీలతో మాత్రమే రైతుల నుంచి ఐకెపి కొనుగోలుదారులు కాంటాలు నిర్వహించాలని సూచించారు. 41 కేజీల కంటే అధిక తూకంతో కాంటాలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన అనంతరం వాటిని తడవకుండా చూసుకునే బాధ్యత ఐకెపి కొనుగోలుదారులదేనని వారు అన్నారు. అదేవిధంగా ఖరీదు చేయబడిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలు ఎప్పటికప్పుడు లిఫ్ట్ చేసి గోదాములకు తరలించాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్రంలోని 43 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో ఉన్న 90 లక్షల తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై మూడు వేల కోట్ల రూపాయల భారం పడుతుంది. అయినను పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డి,మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి బాను ప్రసాద్,జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి,ఎండీ వలి పాషా,యూత్ నాయకులు ప్రశాంత్, అడ్డగట్టా రాములు,మహిళా నాయకురాలు బండ సరిత లు పాల్గొన్నారు.

## మే డే ను జయప్రదం చేయండి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి




పాలకుర్తి,ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక):మే ఒకటో తారీకు నాడు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో సిపిఎం సిఐటియు జెండాలు ఆవిష్కరించాలని మేడే కార్యక్రమంలో కార్మికులు, రైతాంగం, కూలీలు, ప్రజలందరూ పాల్గొని మేడే ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారులి. ఈ సమావేశానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎదునూరి మదార్ అధ్యక్షత వహించగా..కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పురుడు పోసిన పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మేడే కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గం కమ్యూనిస్టు ఉద్యమానికి పుట్టిన ఊరుగా ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఈ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ ఎర్రజెండా చేత పట్టుకొని నైజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని తుంగలో తొక్కి కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా నినాదాలు చేస్తూ. నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ. మరోవైపు ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై భారాలు వేస్తున్నారని. రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడం. దళితులకు. గిరిజనులకు రక్షణ లేకుండా కేంద్ర ప్రభుత్వం పాలన నిరసిస్తూ దేశవ్యాప్తంగా మేడే కార్యక్రమం నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, కమిటీ సభ్యులు సోమసత్యం, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, బాణాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్



వర్ధన్నపేట, ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, చౌటపల్లి, తురకల,సోమవారం, దౌలత్ నగర్, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అధికారులు మహిళా సంఘాల సభ్యులతో కలిసి ఒడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ. ఇది రైతు ప్రభుత్వమని, రైతు సంక్షేమం కోరే ప్రభుత్వం అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని ప్రతి రైతుకు కాంటైన వెనువెంటనే డబ్బులు వారి అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. దాంతోపాటు అదనంగా 500 రూపాయల బోనస్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని ఇచ్చిన మాట నిలుపుకునే దశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మా నాయకుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రైతులకు సబ్సిడీ ద్వారా పనిముట్లు ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని మా నాయకుడు శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు సారథ్యంలో కొనుగోలు మొదలుపెట్టి రైతులకు ఇబ్బంది కాకుండా చూడడమే లక్ష్యంగా మా నాయకుడు పనిచేస్తున్నాడని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు ఎంతో ఇబ్బందులు గురయ్యారని తాలు, తేమ, తరుగులతో రైతులను దోచుకున్నారని రైతులను ఎన్నో ఇబ్బందులు పెట్టిన గత ప్రభుత్వం మని,మా ప్రజా ప్రభుత్వంలో రైతులు రాజు చేయడమే మా ఏకైక లక్ష్యమని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు మాట్లాడుతూ ఇచ్చిన 6 గ్యారెంటీలు నిర్వహించడమే మా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రైతులకు బోనసు,రుణమాఫీ, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,లాంటి పథకాలు తీసుకొచ్చి రైతులను ఆనందంగా ఉండటం కోసం మా ప్రభుత్వం పని చేస్తుందని అనిల్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమార్ రావు, సొసైటీ డైరెక్టర్ గోపాల్ రావు,అమృత రావు,గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డం జనార్ధన్, పంతు నాయక్,కత్తుల వెంకన్న, ఆయా గ్రామాల సీనియర్ నాయకులు,సదయ్య, మాజీ ఎంపిటిసి రజభైన శ్రీనివాస్, వారితోపాటు ఎస్టి నాయకులు లచ్చు నాయక్, సుధాకర్, బిచ్చ నాయక్,సూర్య నాయక్, చల్ల వెంకన్న, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బందెల వెంకన్న,సొసైటీ డైరెక్టర్ యాఖ్య నాయక్, వంగ సాయికృష్ణరైతులు గుర్రం యాదగిరి, వెంకటేశ్వరరావు,కిషన్, సూర్య నాయక్,ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మహిళా సంఘాల సభ్యులు, హమాలీ సంఘం సభ్యులు,అధికారులు, వివిధ హోదాలో పనిచేస్తున్న నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ కు ఉత్తమ ప్రశంసా పత్రం




కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన నెలవారీ క్రైమ్ సమీక్షా సమావేశంలో భాగంగా మార్చి నెలలో ఫోక్సో కేసులో నిందుతుడికి జీవిత ఖైదు తో పాటు వివిధ కేసులలో నిందితులకు శిక్షలు పడే విదంగా కృషి చేస్తు డి.సి.ఆర్.బి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పర్యవేక్షణ విధులు చేస్తున్న ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ద్వారా ప్రశంస పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, డి.సి.ఆర్.బి డిఎస్పీ ఎన్ మల్లయ్య స్వామి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, డి.సి.ఆర్.బి సిబ్బంది ఎస్సై ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

## ఉచిత చేతి పంపులు ప్రారంభం

### - సిడిప కార్యదర్శి ఏనోష్ కుమార్...



కల్లూరు ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక)మండల కేంద్రము లో శాంతినగర్, రఘునాధ బంజర, మండాలపాడు గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపులను సిడిప కార్యదర్శి ఏనోస్ కుమార్, వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైకేల్ వైజర్ తో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు సిడిప కార్యదర్శి ఏనోష్ కుమార్ కి తెలియజేయటం జరిగిందని అన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా సుమారు 2 లక్షల పది వేల రూపాయల విలువగల చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను వారు చేసిన సహాయమును బట్టి గ్రామంలో చేతిపంపులను ఏర్పాటు చేయగ గ్రామస్తులు,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని పూల మాలలతో ,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకులు తేలూరి సంజీవరావు, ఇజ్రాయిల్, జీవన్ కుమార్,రాజశేఖర్, సత్యనారాయణ, జైదీప్, మహిళలు పలువురు పాల్గొన్నారు.

## జలగం యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జలగం జన్మదిన వేడుకలు.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ: జలగం యువసేన ఆధ్వర్యంలో కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు శ్రీ జలగం వెంకటరావు. జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం ఆసుపత్రిలో ఉన్న రోగులకు మరియు పాల్వంచ కూడలిలోని యాచకులకు పండ్లు, బ్రెడ్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జలగం యువసేన నాయకులు మాట్లాడుతూ– అభివృద్ధి కోసం జలగం వెంకటరావు కృషి, తపన గొప్పవని, ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంజూర్, మసూద్, బొల్లం భాస్కర్, శ్రీపాద సత్యనారాయణ, అప్పల నాయుడు, టైగర్, సమి, సురేష్ నాయక్, మురళీకృష్ణ, కొండపల్లి సీతారామయ్య, మౌలాలి, ఖాసిం, జల్లారపు నాగేశ్వరరావు, బిల్లా సుజిత్, బిల్లా శ్రీను, పెద్దిరాజు, మల్లికార్జున్, బూర్గుల సురేష్, అనంత్ లాకేష్, నరేష్, విజయ్, ఫక్రుద్దీన్, నిసార్ అహ్మద్, రాకేష్, అఖిల్, మంగిలాల్, నాని తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ నెహ్రూ నగర్ గృహిణి తుపాకుల అనసూయ మృతి పట్ల సంతాపం తెలిపిన రాష్ట్ర మార్కెట్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నెహ్రూనగర్ కి చెందిన గృహిణి తుపాకుల అనసూయ, అనారోగ్యంతో మరణించినారు. నెహ్రు నగర్ లోని ఆమె స్వగృహంలో భౌతిక కాయానికి రాష్ట్ర మార్కెట్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె కుమారులు,తుపాకుల శోభన్ బాబు రాంబాబు రవిబాబు శేఖర్ బాబులను, ఓదార్చారు. సంతాపం ప్రగాఢ సానుభూతిని తెలి పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,,బంధువులు తుపాకుల రంగయ్య కోళ్ల రాంబాబు కోళ్ల నర్సయ్య, రామిశెట్టి శ్రీను, రామయ్య, కోళ్ల మోహన్ రావు, కోళ్ల శ్రీను, కొత్తచెరువు హర్షవర్ధన్, పాల్గొన్నారు.



## ఆదివాసీ సోదరుడి నివాసంలో రేషన్ సన్న బియ్యంలో
# భోజనం చేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



పెనుబల్లి, ఏప్రిల్ 18, (తెలంగాణ పత్రిక) పెనుబల్లి మండల పరిధి, పార్దసారథి పురం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ సన్న బియ్యం తో ఆదివాసీ సోదరుడు పాస్టర్ పద్దం ఐజాక్, రాణి నివాసం లో శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పార్ద సారధి పురం ఆదివాసీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి భోజనం చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలతో మాట్లాడి పథకాలు గురించి తెలియజేశారు ఎమ్మెల్యే దంపతులు. పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ సన్న బియ్యం ఇవ్వటం పట్ల ఈ సందర్భంగా పార్ధసారధి పురం ఆదివాసీ ప్రజలు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రులు బట్టికి, తుమ్మల కి, పొంగులేటికి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులకు ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసీల ఇంటికి వచ్చి వారి ఇంట భోజనం చెయ్యటం పట్ల ఆదివాసీ సోదర కుటుంబ సభ్యులు ఎంతో ఆనందం గా వుంది అని తెలిపారు.. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండలం, పార్ధసారధి పురం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, ఆదివాసీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌కు నెలకు రూ. 10 వేలు
# ఇసుక అక్రమ వ్యాపారల నుంచి వసూళ్లు

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో. ఓ పోలీస్ స్టేషన్ కు. కాసుల పంట.- కానిస్టేబుల్ ముందు పెట్టి అతని ద్వారా ఆఫీసర్ దందా.- పోలీసు నిఘా వర్గాల ఆరా**





కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతమైన. ఏజెన్సీ మండల పోలీస్ స్టేషన్ల పరిధిలోని. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కొన్ని పోలీస్ స్టేషన్లు. ఒక్కొక్క ట్రాక్టర్కు 10,000 చొప్పున వసూలు చేస్తున్న పోలీస్ స్టేషన్ లూ. నిఘా వర్గాల. తనిఖీల్లో బయటపడిన వైనం. చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న పై అధికారులు. వసూలను ఆపే నాధుడే లోడా. దీనిపైన ఇంటిలిజెన్స్ ఆరా కూడా ఉందని సమాచారం. కాసులకు కక్కుర్తి పడి. ఇసుక దందాను. నడిపే దళారులను. దళారులకు సహకరించే, పోలీస్ ఆఫీసర్లను. ఇసుక ట్రాక్టర్ల ఆపి అడిగితే. మేము మంత్లీ టేషన్ కి 10000 చొప్పున ఇస్తున్నాము. మీరు ఏ స్టేషన్లో చెప్పుకుంటారు ఆ టేషన్ లో చెప్పుకోండి. అని దబాయిస్తున్న. ఇసుక దళారులు. ఇలాంటి ఇసుక దందాను ఆపే ఆఫీసర్ లేదా ఈ జిల్లాలోని. స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఒకపక్క ప్రజా ప్రభుత్వం. ఇసుక దళారులు పైన. కఠినంగా వ్యవహరించాలని. జిల్లా యంత్రాంగానికి నివేదికలు పంపిన. చూశిస్తున్నట్టుగా వ్యవహరిస్తున్న జిల్లా అధికారులు. ఒక ప్రజా ప్రతినిధి. స్టేషన్కు ఫోన్ చేసి. మీరు ఇసుక ట్రాక్టర్లు ఆపొద్దు. పోలీసు అధికారులకు ఉ క్క%శీ% జారీ చేసిన. ప్రజా ప్రతినిధి. నేను ఒకరోజు. ఒక పోలీసు అధికారుల్ని. అడుగగా. సార్. ఇసుక దందా బాగా నడుస్తుంది. ఈ దందా పైన చర్యలు తీసుకురా సారి అని అడగగా. మనకు ప్రజా ప్రతినిధి. ఫోన్లు చేసి. ఇసుక ట్రాక్టర్ ఆపదని. మాకు ఆదేశాలు ఇచ్చారు. కోరుకుంటూ తోలుకొని అని చెప్పేసి. అధికారి అంటున్నారు. దీని పైన పోలీస్ వారు చర్యలు తీసుకోవాలని. నిఘా వర్గాలు కూడా దిష్టి పెట్టాలని. ఏ పోలీస్ అధికారి 10000 లంచం తీసుకుంటుండు. అధికారి పైన నిఘా ఉంచి. ఏసీబీ వారికి. సమాచార ఇవ్వాలని. ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. హద్దు అదుపు లేకుండా. వ్యవహరిస్తున్న దళారులను. ట్రాక్టర్ల పట్టుకొని. జరిమాన విధించాలని. కేసులు నమోదు చేయాలని. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్
# రజతోత్సవ బహిరంగ సభకు వేలాది మంది తరలి రండి

### పాల్వంచలో కార్యకర్తలకు వనమా విజ్ఞప్తి..



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గంలో అన్ని గ్రామ ప్రాంతాల్లో గులాబీ జెండాలు ఎగురవేద్దాం. వరంగల్ సభకు కెసిఆర్ దిశ నిర్దేశం చేస్తారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, మాటలతో కాలం ఎల్లదుస్తున్న కాంగ్రెస్ కు పతనం తప్పదు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ఒక్క కెసిఆర్,వలననే సాధ్యం. కెసిఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష. ఒక వరంగల్ సభతో కాంగ్రెస్ ఖేల్ ఖతం. 10 లక్షల మందితో వరంగల్ సభ. వరంగల్ సభకు లక్షలాది మంది రావాలని ప్రజలు వువ్విలూరుతున్నారు.27న తెలంగాణ రాష్ట్రం మొత్తం గులాబీమయం. ఆస్తులు అమ్మడం – అప్పులు తేవడం కాంగ్రెస్ ఎజెండా.. 6 గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ 420 వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, పట్టణ బి ఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్మూర్తి, కొత్వాల సత్యనారాయణ, డిష్ నాయుడు, కనగాల బాలకృష్ణ, ఎంపీపీ,మడివి సరస్వతి, దాసరి నాగేశ్వరరావు, ముత్యాల ప్రవీణ్, భూక్య వీరన్న, రాంబాబు, దాబా శంకర్, సమ్మయ్య గౌడ్, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, ఆర్కె, దుర్గా ప్రసాదు, కుంపటి శివ, పునుకుల ఉదయ్, నామా నవీన్, పత్తిపాటి శ్రీను, తెలంగాణ గిరి,హర్ష, ఏనుగుల శ్రీను, హబీబ్, నారకట్ల రాజశేఖర్, వీర్రాజు, బట్టు సురేష్, రంజిత్, రాజశేఖర్ మరియు నవభారత్ ఆనంద్, పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల
# సమస్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతా

### హామీ ఇచ్చిన మంత్రి
### దామోదర రాజనర్సింహ



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.రాజ్యాంగ హక్కులు,అధికారాలు కోల్పోయిన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను హైదరాబాద్ తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసి వివరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల స్థానిక రాజకీయ రిజర్వేషన్లు, సాగు భూములకు హక్కు పత్రాలు,స్థానిక ఉద్యోగ నియామకాలు లేకుండా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ నిరుపేదలను(నాన్ ట్రైబ్స్,) గా అభివృద్ధి చెందిన కులాలతో జతకట్టి అభివృద్ధికి దూరం చేశారని తెలియజేశారు. స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ ఏజెన్సీ ప్రాంత స్థానిక ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారం జరిగే వరకు వదిలిపెట్టబోనని మంత్రి రాజనర్సింహ హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ గౌరవ సలహాదారు హైకోర్టు న్యాయవాది మల్లన్న,రాష్ట్ర కమిటీ సభ్యులు బలవంతపు సంపత్ కుమార్, రజిని అంబేద్కర్,రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం 2025 ను
# తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయవద్దు

### యంఏ. రజాక్. కాంగ్రెస్ నాయకులు







కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం : అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం అధ్యక్షతన పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. కొత్తగూడెం జామియ మసీద్ లో జరిగిన పోస్ట్ కార్డ్ ఉద్యమ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఛైర్మన్ యం.ఏ.రజాక్ కార్యక్రమన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025 భారత రాజ్యాంగానికి విరుద్ధంగా సవరించిందని, ఈ రాజ్యాంగ వ్యతిరేకమైన చట్టం ను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయవద్దు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు పోస్టు కార్డులు రాసి తమా అవేదనను వ్యక్తం చేశారు. జమ్మూ నమాజ్ అనంతరం జరిగిన ఏ.యస్.జే. చైర్మన్ యం.ఏ.రజాక్, జిల్లా అధ్యక్షుడు, షేక్ అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ పాషా, మహమ్మద్ హుస్సేన్ ఖాన్, జామియ మసీద్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్, అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా, మహబూబ్ ఖాద్రీ, మహమ్మద్ ఇస్మాయిల్ రైల్వే, మ. మహమ్మద్ నీసార్, మహమ్మద్ షఫీ, షేక్ నయీమ్, మహమ్మద్ ఉస్మాన్, మహమ్మద్ అక్తర్ పాషా, మోయిన్, యం.ఏ. రహమాన్, పాల్గొన్నారు.

## చివరి క్షణాల్లో కూడా శత్రువులను
# క్షమించిన యేసు క్రీస్తు అందరికి ఆదర్శం

### బేతేలు చర్చి పాస్టర్
### నందిగామ అమృత రెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 18): శిలువ పై ఉన్న చివరి క్షణాల్లో కూడా శత్రువులను సైతం క్షమించి తన ప్రేమతత్వాన్ని చాటిన ఏసుక్రీస్తు జీవితం ప్రజలందరికీ ఆదర్శమని ఏలువారిగూడెం బేతేలు ప్రార్ధన మందిరం పాస్టర్ నందిగామ అమృత రెడ్డి అన్నారు. మండల పరిధిలో తిరుమలాయపాలెం పిండిప్రోలు సుబ్లేడు మాదిరి పురం బీరోలు కాకరవాయి ఏలూవారి గూడెం గోపాలపురం మేడిదపల్లి కొక్కిరేణి గోపాలపురం పలు గ్రామాల్లో సిఎస్ఐ ఆర్ సి ఎం మేడగది బేతేలు ప్రార్ధన మందిరాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బేతేలు ప్రార్ధన మందిరం చర్చి పాస్టర్ నందిగామ అమృత రెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవాళి పట్ల ప్రేమ,నిస్సహాయుల పట్ల కరుణ,శత్రువుల పట్ల క్షమా హృదయం కలిగి తన బోధనలతో ప్రజలను మంచి వైపు నడిపించారాని తెలిపారు.మనుషుల మధ్య సామరస్యం ఉండాలని,త్యాగనితి కలిగి ఉండాలని,తోటివారికి నిస్వార్ధ సేవ చేయాలనే క్రీస్తు బోధనలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పాస్టర్ అమృత రెడ్డి అన్నారు.గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకుని క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో తెల్లవారుజాము నుండి ప్రార్ధనా మందిరాలలో క్రైస్తవులు ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం వివిధ గ్రామాల్లో క్రైస్తవులు పురవీధుల్లో సిలువ మార్గం నిర్వహించారు.శిలువ వేసిన సమయంలో ఏసు ప్రభువు చెప్పిన ఏడు మాటలను ధ్యానం, ప్రార్ధన సందేశాలను క్రైస్తవ మందిరంలో పంచుకున్నామని అమృత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలివారిగూడెం బేతేలు చర్చి పాస్టర్ అమృత రెడ్డి సిస్టర్ ఉమా గ్రే స్, పాల్ రెడ్డి, ఆమోతి రెడ్డి, యోనా రెడ్డి, సంపత్ రెడ్డి, శాంత కుమార్, షడ్రక్ స్టీఫెన్ కాలేబ్ అవరోణ్ పవన్ నిఖిల్ డేవిడ్ రాజు ఏలు వారి గూడెం చర్చి సంఘ పెద్దలు తో పాటు తిరుమలయపాలెం సి ఎస్ ఐ చర్చి పాస్టర్ మెరుగు జార్జి, పిండిప్రోలు సిఎస్ఐ పాస్టర్ వేముల ప్రకాశం రిటైర్డ్ పాస్టర్ కామల్ల యోహాన్ , బీరోలు సి ఎస్ ఐ చర్చి పాస్టర్ బి సామేలు , కాకరవాయి సిఎస్ఐ చర్చి పాస్టర్ ప్రవీణ్, చౌటపల్లి చర్చి పాస్టర్ గిద్యోను , సుబ్లేడు సిఎస్ఐ చర్చి పాస్టర్ దత్తం రాజేష్, మేడిదపల్లి సి ఎస్ ఐ చర్చి పాస్టర్ జి రమేష్ , మాదిరిపురం చర్చి పాస్టర్ పరిమళరావు మేడ గది ప్రార్ధన మందిరం చర్చి పాస్టర్ జాన్ మత్తయి పాస్టర్ పప్పుల యోహాన్ పాస్టర్ టెంకటి ప్రకాశం సంఘ పెద్దలు పప్పుల దానియేలు గోపోజి చిరంజీవి పప్పుల మాణిక్యరావు తదితరు పాల్గొన్నారు.

## అలేర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటి నార్కోటిక్స్ పై
# అవగాహన కల్పించిన ఎస్.ఐ రజనీకర్





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18 అలేర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన కార్యక్రమం లో భాగంగా ఏర్పాటుచేసిన మాదకద్రవ్యాల నివారణ సైబర్ నేరాలపై అవగాన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలేర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.రజనీకర్ హాజరై సందర్భంగా మాట్లాడుతూ..విద్యార్థులు తెలిసి తెలియక మత్తు పదార్థాల బారిన పడి లీగల్ కేసుల్లో ఇరుక్కుని ఆరోగ్యాన్ని,భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఎవరైనా గంజాయి వాడడం లేదా అమ్మకాల సమాచారం తెలిస్తే 1908 కి,సైబర్ నేరాలకు 1930, అత్యవసర పోలీస్ సేవలకు డయల్ 100 లాంటి టోల్ ఫ్రీ నంబర్స్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.ఇలా సమాచారం ఇచ్చిన వారి వివరాలు చాలా గోప్యంగా ఉంచుతారని చెప్పారు.విద్యార్థులు మత్తు పదార్థాల కు బానిస అయ్యి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ప్రభుత్వడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.రాజారాం సూచించారు,

కళాశాల యాంటి డ్రగ్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు మాదకద్రవ్యాల పై పూర్తి అవగాహన కల్పించారు. యువత చేడు స్నేహాలతో మత్తులో చిత్తు అయి తల్లి తండ్రులకు దుఃఖాన్ని మిగల్చొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.రాజారాం,యాంటి డ్రగ్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ మల్లేశం,డాక్టర్ సి హెచ్ జానయ్య,డాక్టర్ బి.రవిందర్, వి.నందకుమార్,డాక్టర్ ఎన్ సి సౌజన్య,ఎస్.నాగమణి,డాక్టర్ జ్యోతి,ఎమ్. విద్యాసాగర్,డాక్టర్ ఎన్.ముత్యాలు,డాక్టర్ జె.భారతి,జి.నర్సయ్య, చైతన్య, పి.సహజ ఎం.బాలరాజు,కర్ణాకర్,ఉదయభాస్కర్,విదార్దులు,ఉష,సువర్ణ, ఇందు ,కావేరి,కల్పన,అపూర్వ.చైతన్య ,జ్యోత్స్న,రాజు,పవన్,శ్రీను,చారి తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నికైన నూతన ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య భవనం వద్ద ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సముద్రాల కుమార్,ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపు నూరి వీరేశం ల అధ్యక్షతన ఆర్యవైశ్య సంఘం పట్టణ సమావేశం నిర్వహించడం జరిగింది.ఆర్యవైశ్య సంఘం ఆలేరు పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా సముద్రాల శ్రీనివాస్ (ఐడియా),ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్,సముద్రాల రవి,కోశాధికారి సముద్రాల శీను,బిలాల్పూర్ సహ కార్యదర్శి తోట ప్రశాంత్,పొద్దుటూరి కుమార్,ఉపాధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్,పవర్ బి.కాశీనాథ్,పిఆర్ఓ చొల్లేటి నాగేశ్వర్,కార్యవర్గ సభ్యులుగా ప్రొద్దుటూరు మల్లికార్జున్,నాగ బండి నాగేందర్,పడకంటి సందీప్,మురారి శెట్టి వెంకటేష్,మురారి శెట్టి అశోక్,పొద్దుటూరి మల్లేశం, ముఖ్య సలహాదారులుగా పసుపు నూరి వీరేశం,సముద్రాల సత్యం,సిహెచ్. ప్రకాష్,తాటికొండ ఉపేందర్,గంప కృష్ణ,సముద్రాల శ్రీధర్,ఐత వెం కటేష్,నాగబండి జగదీష్,గందె అంజయ్య లు గా ఎన్నికయ్యారు.

# కల్లూరులో ఘనంగా సజీవసిలువమార్గం...

### - కల్లూరు పట్టణ వీధులలో యేసు యొక్క 14 స్థలాల సజీవ యాత్ర ప్రదర్శన..- ప్రభువు నేర్పిన ప్రేమ త్యాగం మరువలేనివి - కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం..





కల్లూరు ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక):కల్లూరు పట్టణంలో అడుగడుగున పులకించిన నేల పవిత్ర శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా కల్లూరు పట్టణంలోని పురవీధులలో ఘనంగా సజీవ సిలువ మార్గం యాత్రను కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి విచారణ గురువులు రెవ.ఫాదర్ సురేష్ జోషి ఆధ్వర్యంలో కళ్ళకు కట్టినట్లుగా సజీవ సిలువ యాత్రను పట్టణ పురవీధులలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కల్లూరు పట్టణంలోని గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆనాడు యేసుక్రీస్తు 14 స్థలాలను ఆయన పడిన పాట్లు శ్రమలు అనుభవించిన కష్టాలు ధారలై కారిన రక్తము కన్నీటి పర్యంతమైన భక్తులు వేలాది సంఖ్యలో కల్లూరు మండలంలోని నలుమూలల నుండి భారీ స్థాయిలో సజీవ శిలువ యాత్రలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు ఏసుప్రభు అనుభవించిన శ్రమలతో పాటు, ఆయన శిష్యులు యొక్క పాత్ర ఈ లోకానికి రక్షకుడుగా వచ్చి ప్రేమను పంచి దాన్ని సిలువపై మరణించిన సన్నివేశాలను కల్లూరు జాతీయ రహదారిపై అంబేద్కర్ సెంటర్ వద్ద పందిర స్థలం లో యేసు క్రీస్తును సజీవంగా సిల్వను వేసిన సన్నివేశాన్ని పలువురు సూపర్ లకు కంట కన్నీరు మున్నీరయ్యింది క్రైస్తవ భక్తులు 40 రోజులపాటు అత్యంత ప్రీతికర భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో బాధ రక్షకములు దూరం చేసుకుని ఈ సజీవ శిల్వయాత్రలో పాల్గొని నలభై రోజులపాటు ఉపవాస దీక్షలు ఒక పూట భోజనంతో నిరంతరము భక్తితో ప్రజలు నమ్మకము ఆయన చూపిన ప్రేమ ఆయన ఇచ్చిన అద్భుత కార్యములు అన్నిటికి నిదర్శనంగా తమ కుటుంబాలలోని శాంతిని నింపి అశాంతిని తొలగించాలని అనేక విధాలుగా భక్తులు తమ యొక్క విశ్వాసంతో ఈ తపస్ కాలంలో పాల్గొని గుడ్ ఫ్రైడేలో అత్యంత ప్రతి కరంగా ఏసుక్రీస్తు యొక్క గొప్పతనాన్ని చాటుతూ ఎర్రటి ఎండలో జాతీయ రహదారిపై బహిరంగ సిలువ యాత్ర సాగింది ఈ సన్నివేశాలను చూసిన ప్రతి ఒ అనురాగము ఎంతో గొప్పదని కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ దేవి అన్నారు. అనంతరం లిటిల్ ఫ్లవర్ చర్చిలో సిలువ సన్నివేశాలతో పాటు సిలువ ఆరాధన మరియు పూజ బలి సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఏసుప్రభు యొక్క తిరుదేహమును భారీ సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని వీధులలో యేసు యొక్క పాటలను గానం చేస్తూ జపాలతోనూ పాటలతో ఊరేగించారు సుమారు 4000 మంది ఈ యొక్క సజీవ శిలువయాత్రలో పాల్గొని ఇంత చక్కని ఆదరణ ఇచ్చిన క్రైస్తవ భక్తులందరికీ పాల్గొన్న ప్రతి ఒక్కరికి మరియు కల్లూరు జాతీయ రహదారిపై పోలీసులు ఒక ఆదరణ ప్రజాప్రతినిధులు యొక్క అభిమానము జాతీయ రహదారిపై ఉన్న వివిధ షాపుల వారు క్రైస్తవులకు చల్లని మజ్జిగ అందించడమే కాక వారి యొక్క భక్తి విశ్వాసాన్ని చాటుకున్నారని ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు విచారణ గురువులు సురేష్ జోషి తెలిపారు ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్లు ఆనంద్, విజయ్, కల్లూరు విచారణ సిస్టర్లు, కల్లూరు ప్యారిస్ కమిటీ, మరియాదళం, కల్లూరు విచారణ పరిధిలోని 10 గ్రామాల ప్రజలు భక్తులు ఉపదేశకులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో కోరా హాస్పటల్లో డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నటరాజ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మెట్రో పోలీస్ డయాగ్నస్టిక్స్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు. పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మచ్చ కోరా శ్రీ,, డయాగ్నస్టిక్స్ నిర్వాహకులు,గోర్ల కృష్ణ మచ్చ నాగార్జున, కోటయ్య,మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,బండి అంబేద్కర్,పులి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబంలో సన్న బియ్యంతో భోజనం చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని గుండె బాలనర్సయ్య నర్సమ్మ నిరుపేద కుటుంబంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న "సన్నబియ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భోజనం చేశారు.ఈ సందర్భంగా వారి ఇంట్లో భోజనం చేస్తూ సన్నబియ్యం పథకం తో పాటు ఇతర పథకాలు ఎలా ఉన్నాయో మహిళలను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తునట్లు తెలిపారు.ఈ సన్నబియ్యం తింటూ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి లయన్స్ క్లబ్ 3000 రూపాయల ఆర్థిక సహాయం



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ చెందిన రెడపంగు శోభన్ అనారోగ్యంతో బాధపడుతుండగా, వైద్య ఖర్చుల నిమిత్తం లయన్స్ క్లబ్ తరఫున రూ.3000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ పేదవారికి సేవా దృక్పథంతో తోడ్పాటు అందిస్తోందని చెప్పారు.ఈ సహాయం అందించడంలో సహకరించిన వల్లూరి శ్రీనివాస్, కొనతం సీతారాం రెడ్డి, బట్టు మధు గార్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, లయన్స్ క్లబ్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, లాయర్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## 27న జరిగే రజతోత్సవ బహిరంగ సభకు తరలి రండి

### ఇంటింటికి బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

చేర్యాల, ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక)చేర్యాల పట్టణంలోని చలో వరంగల్ భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ ఈనెల 27 న ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డులో జరిగే కెసిఆర్ బహిరంగ సభకు ప్రజలను తరలించుటకు తెలంగాణ స్ఫూర్తిని చాటేందుకు ప్రతి ఇంటి గోడకు వాల్ పోస్టర్లు అతికించడం మాజీ మున్సిపల్ చైర్మన్ %c% జిల్లా రైతుబంధు నాయకులు అంకు గారి స్వరూప రాణి ,శ్రీధర్ రెడ్డి పట్టణ కార్యదర్శి %c% వార్డ్ అధ్యక్షుడు బుర్గోని తిరుపతి గౌడ్ ఇంటింటికి తిరుగుతూ వరంగల్ సభను విజయవంతం చేయుట కొరకు వాల్ పోస్టర్లు అతికించారు ప్రతి ఇంటి గడప నుంచి స్త్రీలు యువత ముందుకు వచ్చి విజయవంతం చేయుటకు తరలి వస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి మంచాల కొండయ్య, బుర్గోని వాణి గౌడ్, ఆకుల బాలరాజు, బండి నరసింహులు గౌడ్ ,భూమిగారి రాజేందర్, గుడాల నరసయ్య గౌడ్ కూరెళ్ళ యాదగిరి గౌడ్, బండి కవాటి, కురెళ్ళ సర్వస్తి, బండయ్య నరసయ్య, బుర్గోని జయలక్ష్మి, ఆకుల సత్యలక్ష్మి, బుర్గోని సురేష్ గౌడ్, నరిగే బాలయ్య, నరి గే వజ్రమ్మ, తదితరులు పాల్గొన్నారు



## కనుల పండువగా శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి కళ్యాణం...



నంగునూరు, ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలో శుక్రవారం శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ 29వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పురోహితులు బ్రహ్మచారి వేద మంత్రాల మధ్య స్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తిలకించి తరించిపోయారు. ఈ సందర్భంగా భక్తులకు పురోహితులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అక్కెనపల్లి గ్రామానికి చెందిన చామంతుల కమలవ్వ-రామచంద్రం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ సన్నిధిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ఆలయ కమిటీ నిర్వాహకులు 300 స్టీల్ ప్లేట్లు, గ్లాసులతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ప్లాస్టిక్ ను నిషేధిస్తూ స్టీల్ ప్లేట్లు గ్లాసుల వాడకానికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఆలయ కమిటీ నిర్వాహకులను పలువురు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహణ సభ్యులు కైలాకొండ భాస్కర్, వెంకటయ్య, కొమురయ్య, పెద్ద రాజిరెడ్డి, రజినీకర్ రెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కొలనుపాక బ్రిడ్జి పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఆలేరు నుండి కొలనుపాక గ్రామానికి వెళ్ళు బ్రిడ్జిని 4 కోట్ల 50 లక్షలతో ప్రారంభించారు...కొలనుపాక నుండి జైన్ మందిరం వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, పనులను 18 కోట్లతో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు.

## సంగారెడ్డి భూభారతి అవగాహన సదస్సులు జిల్లా కలెక్టర్



సంగారెడ్డి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లాలో రెవెన్యూ శాఖ పారదర్శక కోసం శ్రీ ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి చేస్తున్నారని టీజీఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. కొండాపూర్ లో మల్కాపూర్ లో భూభారతి అవగాహన సదస్సును గురువారం ఆమె మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారం కావాలంటే ఇప్పటివరకు కలెక్టరేట్ చుట్టూ రైతులు తిరిగి వారని ఈ చట్టంతో అక్కడికక్కడే పరిష్కారం అవుతాయని తెలిపారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రతి గవర్నమెంట్ ఉద్యోగి మీయొక్క ఇంటి వద్దకే వచ్చి పనులు చేపడతారని ఆమె తెలిపారు. ఇకనుంచి కలెక్టర్ల చుట్టూ ఆర్డీవోల చుట్టూ తిరిగే అవసరం లేదని రైతులకు చక్కటి అవకాశం కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆమె తెలిపారు. ఎన్నో ఏళ్లగా సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని రైతులు కలెక్టర్ చుట్టూ తిరుగుతూనే ఉన్నారని ఇలాంటి పని ఇప్పుడు భూభారతిలో అయిపోతుందని వారు తెలిపారు. సైదవ నామ పొత్రాలు కూడా పట్టాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి అప్పుడు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు అదనం కలెక్టర్ మాధురి, పాల్గొన్నారు.

## బింగి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన పద్మశాలి చేయుత...



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18 ఇటీవల అనారోగ్యం వల్ల మరణం పొందిన బింగి శ్రీనివాస్ కుటుంబము ను పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.ఆలేరు పట్టణంలోని బింగి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన చేయూత సభ్యులు చిక్క శ్రవణ్ కుమార్ వారి కుటుంబమునకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు చింతకింది మురహరి,డాక్టర్.సి హెచ్. వెంకటయ్య,వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జెల రమేష్, బేతి బాలరాజు,ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్,చింతకింది బాలరాజు తదితరులున్నారు.

## జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సం విధాన్ కార్యక్రమం



సంగారెడ్డి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి పట్టణంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. మరియు టీజీ ఐ ఐ సిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మల రెడ్డి ఆధ్వర్యంలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం నుంచి పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీ జరిపారు. ర్యాలీ అనంతరం బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసినటువంటి సేవలు మర్చిపోలేని సంవిధానం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించామని నిర్మల రెడ్డి తెలిపారు. ప్రతివారు జై బాపు జై భీమ్ అని నినాదంతో కార్యక్రమాన్ని సులువు చేశారని అలంటప్పుడు ప్రజలు కోరుకునే విధంగా మనము పని చేయాలని ఆమె సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సంగారెడ్డి పట్టణంలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ పూలమాలలు వేసి మరిచిపోవడం తప్ప మరి ఏ పనులు చేయడం లేదని ఈ యొక్క సంఘాలకు నేను ప్రశ్నిస్తున్నాను అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ఉంచుకొని పనిచేయాలని ప్రతి పని వెనకాల అంబేద్కర్ లాంటి మనిషి ఉన్నారని మనం పని చేస్తేనే మన పనికి సంస్కారం వస్తుందని ఆమె తెలిపారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ వల్లనే మోదీ అమీషాలకు పదవులు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రధాని మోదీ హోం మంత్రిగా అమీషా పదవులు పొందారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు అమీషా పార్లమెంట్లో అంబేద్కర్ను అవమానపరిచేలా గతంలో మాట్లాడారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకే కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా రాయికోడ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18ప్రతినిధి బాబురావు రాయికోడ్ మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రాయికోడ్ చర్చిలో శుక్రవారం గుడ్ఫ్రైడే సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు శిలువ ఊరేగించిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రార్థనలు జరిగాయి మహిళలు చిన్నపిల్లలు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కమ్మలచెరువులో చలివేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ అధికారి



గరిడేపల్లి:ఏప్రిల్18(తెలంగాణ పత్రిక) కల్మలచెరువు కెనరా బ్యాంకు దగ్గర గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ..శ్రీ తరుణి కారు డ్రైవింగ్ స్కూల్ వారి సౌజన్యంతో.. ఏర్పాటు చేసిన చేసవి చలివేంద్రం ప్రారంభోత్సవానికి..ముఖ్య అతిథిగా కల్మల్ చెరువు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి తాళ్లూరి సురేష్ విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ను ప్రారంభించడం జరిగినది. ఆ తర్వాత కమిటీ సభ్యుల చేతుల మీదుగా మంచినీళ్ల అందజేసి దాహార్తిని తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా కల్మల్ చెరువు గ్రామ ప్రత్యేక అధికారిని శాలువతో సన్మానించారు తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు బచ్చలకూరి నాగయ్య మాట్లాడుతూ..గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకొని చల్లని నీళ్లు తాగి దప్పిక తీర్చుకోవాలని అన్నారు.రోజురోజుకు ఎండ తీవ్రత బాగా పెరగడం వలన ప్రజలు వేసవి తాపానికి వేడిమికి గురి అవుతున్నారని, వేసవికాలంలో అనేక అవసరాలకు బయటికి వచ్చే ప్రజలు.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని అన్నారు. వారి ఇక్కట్లను గుర్తించి జన సంచార ప్రాంతాల్లో వారి దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా ఉపయోగకరమైనది అన్నారు. అదేవిధంగా ప్రజలు, ప్రయాణికులు బయటికి వచ్చినప్పుడు మరియు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.వేసవికాలంలో ప్రజలకు, దాహార్తిని తీర్చడం కొరకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా భాగంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో...గ్రామ అభివృద్ధి కమిటీ ఫౌండర్ ప్రెసిడెంట్ బచ్చలకూరి నాగశేఖర్, కమిటీ వైస్ ప్రెసిడెంట్ బాలెబోని వెంకటకృష్ణ, కోశాధికారి కుక్కునూరు గోవర్ధన్, కమిటీ మహిళా ప్రెసిడెంట్ అనంత్ ప్రమీల, లావణ్య కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు రుద్ర నరసయ్య, గోపి అర్జున్, గ్రామస్తులు అనంత్ వెంకన్న,పోతురాజు చిన సంద్రయ్య, బచ్చలకూరి కవిరాజ్, బచ్చలకూరి శ్రీను, గుర్రం సీతారాం రెడ్డి, బొల్లగాని హుస్సేన్,మూలగుండ్ల వీరారెడ్డి,అలుగుబెల్లి సైదిరెడ్డి, బెజ్జం పిచ్చయ్య, కొల్లపూడి భూషణం,అమరవరపు మట్టయ్య,బచ్చలకూరి సైదయ్య, అనిల్ మగత నాయక్ మరియు గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న టాస్కోర్స్ పోలీసులు

కుకునూరుపల్లి, ఏప్రిల్ 18,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలం లోని మంగోల్ గ్రామ శివారు లో కాల్వ పక్కన ఉన్న మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం తో టాస్కోర్స్ పోలీసులు దాడులు చేసి జేసీబీ, ఒక టిప్పర్ల పట్టుకున్నట్లు తెలిపారు. ఆ రెండు వాహనాలను కుకునూరుపల్లి పోలీసులకు అప్పగించ చినట్లు తెలిపారు. వాహనాల డ్రైవర్ల వివరాలు ఇలా ఉన్నాయి. 1.వినోద్ కుమార్ తురి, తండ్రి రమేష్ తురి వయస్సు -26 సంవత్సరాలు, టిప్పర్ డ్రైవర్, నివాసం ఝార్ఖండ్. 2.లాల్ బాబు కుమార్ తండ్రి శత్రుదాన్, వయస్సు 30 సంవత్సరాలు, వృత్తి జేసీబీ డ్రైవర్, బీహార్ రాష్ట్రం అని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి






**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
**- వీర్నపల్లి మండలంలో స్వశక్తి భవన నిర్మాణానికి భూమి పూజ**
**పీ హెచ్ సీ, కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ**

వీర్నపల్లి, ఏప్రిల్ 18,(తెలంగాణ పత్రిక)ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో అలాట్మెంట్ పత్రాలను పొందిన వారు త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సూచించారు. వీర్నపల్లి మండలంలో కలెక్టర్ శుక్రవారం పర్యటించారు. ముందుగా వీర్నపల్లిలో రూ. 40 లక్షల నిధులతో స్వశక్తి భవన నిర్మాణానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన అనంతరం కలెక్టర్ లాల్ సింగ్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గ్రౌండింగ్ పూర్తయి పనులు మొదలుపెట్టిన వారి నిర్మాణాలను పరిశీలించారు. అలాట్మెంట్ ఆర్డర్ పొందిన వారందరూ త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం 4 విడుతల్లో అందించే రూ ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నిర్మాణాలను చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు మొత్తం 107 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా, ఇప్పటిదాకా 20 గ్రౌండింగ్ పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.భోజనాలు ఎలా ఉన్నాయి?ఈ సందర్భంగా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంటగదిలో సరుకులు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా? నాణ్యత ఎలా ఉంది తదితరు అంశాలపై ఆరా తీశారు.పీహెచ్సీలో తనిఖీమండల కేంద్రంలోని పీహెచ్సీలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, సిబ్బంది రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం వ్యాక్సిన్ ల గడువు తేదిని తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని, సర్కార్ దవాఖానాల్లోనే ప్రసవాలు చేసుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, డిఆర్డిఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి రాందాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు కే కే మహేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేష్ యాదవ్, తహసిల్దార్ మక్తర్ పాషా, ఎంపీడీఓ అబ్దుల్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల నిధులు విడుదల

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు**
**- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించాలి**
**- ప్రారంభించిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలి**
**- ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్18,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లాలో బేస్మెంట్ వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల నిధులు విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రభుత్వం ప్రతి మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిందని, మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద మొత్తం 1023 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశామని అన్నారు. జిల్లావ్యాప్తంగా




పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లలో 300 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, వీటిలో బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేసుకున్న 24 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మొదటి విడత ఆర్థిక సహాయం లక్ష రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు ప్రొసిడింగ్స్ పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించు కోవాలని, ప్రభుత్వం నాలుగు దశలలో ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తుందని, హౌసింగ్ శాఖ అధికారులు నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వేగంగా నిర్మించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# కానిస్టేబుల్ రాజశేఖర్ కు డాక్టరేట్ యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలకు దక్కిన అరుదైన గౌరవం

**- ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ-న్యూ ఢిల్లీ, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్ అమెరికా ద్వారా డాక్టరేట్ ప్రదానం.**

వేములవాడ,ఏప్రిల్,18, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణానికి చెందిన కానిస్టేబుల్ రాజశేఖర్ యువతకి స్ఫూర్తి గా నిలుస్తూ యువతను పోలీస్, దేశ భద్రత దళాలోకి వెళ్లే విధంగా ఉచిత శిక్షణ ఇస్తూ యువత ను సమాజ సేవలో భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ-న్యూ ఢిల్లీ, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్ అమెరికా వారు గౌరవ డాక్టరేట్ ని అందించి అభినందించారు.పోలీస్ ఉద్యోగ బాధ్యత లు నిర్వహిస్తూ దొరికిన కొద్ది సమయాన్ని యువత కోసం వినియోగిస్తూ వేములవాడ పట్టణ కేంద్రం గా గత 8 సంవత్సరాలనుండి యువతీ, యువకుల కు పోలీస్, ఆర్మీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కి సంబందించిన ఉద్యోగాల కోసం ఉచితంగా శిక్షణ ని ఇస్తూ యువత ని వివిధ సేవా కార్యక్రమాలలో వాలంటీర్లు గా సేవలు అందించే విధంగా వారిని ప్రోత్సహిస్తూ, రక్త దానం వైపు యువత కి



అవగాహన కల్పిస్తూ, రక్త దాన శిబిరాలు నిర్వహిస్తూ రక్త కొరత లేని సమాజం కోసం కృషి చేస్తూ, ఇప్పటి వరకు 35 సార్లు రక్త దానం చేసి యువత కు మార్గదర్శి గా నిలుస్తూ మరియు ఇప్పటి వరకు 50 మంది యువతని ప్రభుత్వ ఉద్యోగాలు పొందే విధంగా శిక్షణ ఇవ్వటం, కరోనా సమయం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అందులో యువత ని భాగస్వామ్యం చేస్తూ యువత కి ఆదర్శం గా నిలిచిన కానిస్టేబుల్ రాజశేఖర్ కు హైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటీ లో ప్రతిష్టాత్మక డాక్టరేట్



ని అందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తాను చేస్తున్న సేవ ని గుర్తించి డాక్టరేట్ ని అందించిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారికి చైర్మన్ డా.ఆకుల రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు, యువత కి తన వంతుగా సేవ చేస్తూ వారిని సమాజ సేవ లో భాగస్వామ్యం చేస్తూ భవిష్యత్తు లో యువత కూడా సమాజ సేవ చేసే విధంగా వారిని తీర్చి దిద్దుతూ, చెడు వ్యాసనాలకు గురి కాకుండా మంచి మార్గం లో నడిపిస్తూ వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ సమాజం లో తన వంతు బాధ్యత ని నిర్వహించడం తనకి తృప్తి ని ఇస్తుంది అని తెలిపారు.తనకి సహకారం అందిస్తున్న పోలీస్ ఉన్నత అధికారులకు, యువ ఫౌండేషన్ అభ్యర్థులకు మరియు శ్రేయోభిలాషులకు ఈ డాక్టరేట్ ని అంకితం ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు.

# తల్వార్ తో ప్రజలను భయబ్రాంతులకు గురి చేసిన వ్యక్తి రిమాండ్

**- ఒక తల్వార్ స్వాదీనం. ఒక థార్ వెహికల్ సీజ్.**

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 ఇల్లంతకుంట రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ కుంట శ్రీనివాస్ పిర్యాదు మేరకు. జవారిపేట గ్రామ ప్రాంతంలో విధులు నిర్వర్తించే సమయం లో అక్కడ ఒక పెళ్లి భరత్ లో జవారిపేట గ్రామానికి చెందిన గౌరవేణి శ్రీకాంత్ అనే అతను ప్రజలను భయబ్రాంతులకు గురి చేసే విధంగా తల్వార్ పట్టుకొని డాన్సులు చేసినాడు. డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాస్ వద్దు వెళ్ళిపో అని చెప్పిన వినకుండా అలాగే డాన్స్ చేసినాడు అని. తరువాత శ్రీకాంత్ అక్కడి నుండి థార్ వెహికల్ లో పారిపోగా, కానిస్టేబుల్ శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చెయ్యడం జరిగిందిని.సమాచారం మేరకు తాళ్లపల్లి గ్రామ చౌరస్తా లో థార్ వెహికిల్ లో వస్తున్న గౌరవేణి శ్రీకాంత్ ను పట్టుకొని విచారించగా అతడు జేసీబీ ఆపరేటర్ గా పనిచేస్తూ జీవిస్తున్నాడని అయితే అలా వచ్చిన డబ్బులు అవసరాలకు సరిపోక పోవడం తో ప్రజలను భయబ్రాంతులకు గురి చేసి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడని. ఆరు నెలల క్రితం గురుద్వారా వెళ్ళినపుడు అక్కడ తల్వార్ తో పాటు ఒక కత్తి కొనుక్కొని తీసుకొని తన వద్ద పెట్టుకొని ఎవరినైనా బెదిరించాల్సి వచ్చినప్పుడు ఆ ఆయుధాలు చూపించి డబ్బులు తీసుకుందామనుకున్నాడని తెలియజేసాడు. 16 వ తేదీన జవారిపేట లో తన స్నేహితుని వివాహం ఉన్నందున కరీంనగర్ కు వెళ్లి చింతకుంట వద్ద మహీంద్రా థార్ కిరాయికి తీసుకొని అదే వెహికల్ లో పెళ్లి కి వెళ్లి పెళ్లి భరత్ లో అక్కడ ఉన్న ప్రజలను భయబ్రాంతులకు గురి చెయ్యాలని తన వెంట తెచ్చుకున్న తల్వార్ పట్టుకొని భరత్ లో డాన్సులు చేస్తూ ఉండగా పోలీస్ వారు వెళ్లిన వినకుండా అలాగే డాన్స్ చేసి తరువాత అక్కడి నుండి అదే థార్ వెహికల్ లో తప్పించుకోగ శనివారం మధ్యాహ్నం సమయం లో తాళ్లపల్లి చౌరస్తా సమీపంలో సమాచారం మేరకు అతన్ని పట్టుకొని వెహికల్ లో చూడగా అతని వద్ద ఒక తల్వార్ మరియు ఒక కత్తి దొరికాయని అట్టి ఆయుధాలను మరియు థార్ వెహికిల్ ను సీజ్ చేసి అతన్ని రిమాండ్ కి పంపడం జరిగిందిని ఎస్సై శ్రీకాంత్ గౌడ్



ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అతని మీద గతంలో ఏడు కేసులు ఉన్నాయని. ఎవరైనా ప్రజలను భయబ్రాంతులకు గురి చేసే విధంగా ఏవైన ఆయుధాలను ప్రదర్శించినట్లయితే చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది

# విశ్వకర్మలకు 25 హెచ్ పి ల విద్యుత్ సబ్సిడీ




సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక)అఖిల భారత విశ్వకర్మ పరిషత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో విశ్వకర్మ వృత్తిదారులకు 25 హెచ్పి లకు విద్యుత్ రాయితీ ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీరాముల వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియాతో శ్రీరాముల వేణుగోపాల్, ఉపాధ్యక్షులు కాంభోజ నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి విశ్వనాథుల కిషన్, కోశాధికారి దుంపేట రవీందర్, కార్యవర్గ సభ్యులు దూంపేట ఆచారి, కొడుముంజ మహేందర్, పాలోజు మహేందర్, శ్రీనివాస్, రాజేశం, తిప్పారం గణేష్ లతో కలిసి మాట్లాడారు. అఖిలభారత విశ్వకర్మ పరిషత్ అధ్యక్షులు రాచమల్ల పున్నమాచార్యులు ఆధ్వర్యంలో చేసిన కృషి ఫలితంగా 2014లో నాలుగవ కేటగిరీ లో ఐదు హెచ్ పి లకు విద్యు త్ సబ్సిడీ ఇవ్వడం జరిగిందని, ఇది సరిపోవడం లేదని 2017 - 16 లో మళ్ళీ జరిపిన పోరాటంలో 10 హెచ్పి లకు విద్యుత్ సబ్సిడీ ఇచ్చారన్నారు. తమ వృత్తిదారులు కమ్మర్లు ఆధునికంగా వచ్చిన మిషనరీలతో 10 హెచ్పి లకు సరిపోవడం లేదని మళ్లీ పోరాటం చేయడం జరిగిందన్నారు. 2019 నుంచి జరిపిన ఈ పోరాట ఫలితం ఏడాది క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం సీఎం రేవంత్ రెడ్డిని కలవడంతో నాలుగవ కేటగిరీలో 25 హెచ్పి లకు విద్యుత్ రాయితీ పెంపుదల చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మ వృత్తిదారులకు ఇది ఎంతో ప్రయోజన కారిగా ఉంటుందని వెల్లడించారు.

# నేడే పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం..



**- వీణవంక ట్రాన్స్కో ఏ ఈ సురేశ్వర చారి ..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 18. వీణవంక, పోతిరెడ్డిపల్లి సబ్స్టేషన్ లలో శనివారం విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 09:30 గంటల నుండి 11:00 వరకు పలు గ్రామాల్లోవిద్యుత్అంతరాయంఏర్పడనుంది.వీణవంక,నర్సింగాపూర్ ,లస్మక్కపల్లి,రెడ్డిపల్లి,బ్రాహ్మణపల్లి,శ్రీరాముల పేట,కొత్తపల్లి,అచ్చంపల్లికొండపాక,హిమ్మత్ నగర్,పోతిరెడ్డిపల్లిగ్రామాలలో కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించగలరని, వీణవంక ట్రాన్స్కో ఏ ఈ సురేశ్వర చారి ఓ ప్రకటనలో తెలియజేశారు.

# మొగిలిపేటలో బడిబాట కరపత్ర ఆవిష్కరణ



మల్లాపూర్ ఏప్రిల్ 18 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలోగ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ మహబూబ్ ఖాన్ మరియు సభ్యులు, ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం లు,ఆశా వర్కర్లు , పిల్లల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు .వీరంతా కలిసి గ్రామంలో కరపత్రాలు పంచుతూ బడిబాట ర్యాలీ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. . ఇదే పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు బబ్బూరి రాజేంధర్ వారి ఇద్దరు పిల్లలను పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామం నుండి 5 అడ్మిషన్లు రావడం జరిగింది.సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిసిఎంఐ ట్రస్ట్ కొదురుపాక ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 18) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలో వేసవిలో ప్రజల దహర్తి తీర్చేందుకు కొదురుపాక బి సి ఎం ఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం కొదురుపాక లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొదురుపాక స్వగ్రామానికి చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ వైరాగ్యం రాజలింగం, రీటా బహదూర్ షా, దంపతులు కొదురుపాకలో నాలుగు సంవత్సరాల నుండి వేసవి లో ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో ప్రజల దాహార్తి తీర్చేందుకు కొదురు పాక రింగ్ రోడ్డు వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కొదురుపాక ఎక్స్ రోడ్డు వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కోదురుపాక యువత పాల్గొన్నారు

# ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా...

**- ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇప్పటి నుండి ఇంకో లెక్క..**

**- బిఆర్ఎస్ మండల ఆధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో నిన్నటి రోజున కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో జరిగిన రభస చిలికి చిలికి గాలి వానల తయారైంది ఇట్టి విషయంపై శుక్రవారం రోజున బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకుల పై చేసిన దాడిని ఖండిస్తూ కొంతమంది కాంగ్రెస్ పార్టీ కండువా కూడా లేని అటు ఇటు కాని వారు మా బిఆర్ఎస్ నాయకులను నాలుక చీరేస్తాను అన్నాడు ఆ వ్యక్తి రాష్ట్ర బిసి అధికార ప్రతినిధి అని చెప్పుకుంటూ అసలు అతను బిసి నాయకుడా ఒకవేళ బీసీ నాయకుడు అయితే బీసీల సంక్షేమం కోసమే పాటు పడాలే తప్ప ఒక పార్టీకి మాత్రమే తొత్తుగా ఉండే అతను బీసీ నాయకుడు ఎలా అవుతాడు కనీసం బీసీల అభివృద్ధి కోసం ఎప్పుడైనా కృషి చేశాడా నిన్న మొన్నటి వరకు మా కేటీఆర్ ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీలో ఉండి మాతో ఉన్న వ్యక్తి తనకు కావలసిన పనులన్నీ పూర్తి చేసుకొని వారి సొంత గ్రామం శ్రీగాధ లోనే కొంతమంది బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవద్దని ఆనాడు చెప్పారు చేర్చుకుంటే పక్కలో పాములాగా ఉంటదని అలాంటివి పట్టించుకోకుండా మనవాడే అనే నమ్మకంతో మంచి మనసుతో కేటీఆర్ నిన్ను పార్టీలో చేర్చుకొని నీకు ఒక మంచి స్థానం కల్పించారు కానీ ఇప్పుడు ఆ పాము కాంగ్రెస్ లోకి చేరింది ఇప్పుడు ఆ నాయకుడు మేము పందికొక్కుల తిన్నారని అంటున్నారు ఎవరు తిన్నారు ఎవరు డబ్బులు సంపాదించుకున్నారు ప్రతి ఒక్కరికి తెలుసు కాంగ్రెస్ నాయకుల్లారా పర్శ హనుమాన్లు మీ కార్యకర్త అయితే మరి ఆయనకు కండువా ఎందుకు వేయరు అతను ఒక ఉపాధ్యాయుడు అని ఉపాధ్యాయుడు అయితే మరి ఎంత మంది విద్యార్థులకు ఎక్కడ బోధిస్తున్నాడు ఉపాధ్యాయ వృత్తిలో లాంగ్ లీవ్ పెట్టుకుంటూ కల్తీ లిక్కర్ మందు అమ్ముతున్నాడు అత్యంత ఉన్నత వృత్తి ఉపాధ్యాయ వృత్తి అలాంటి వృత్తి సమాజాన్ని సరైన పద్ధతిలో నడిపే శక్తి ఉన్న వృత్తి అలాంటి వృత్తిని కించపరిచే విధంగా కల్తీ లిక్కర్ అమ్ముతూన్నాడు బెల్ట్ షాప్ లో స్టిక్కర్లు అతికిస్తూ పది రూపాయలు ఎక్కువ తీసుకుంటూ గల్లి గల్లి లో బెల్ట్ షాపులు నడిపిస్తున్నాడు ఇలాంటి వృత్తులు చేసే నీవు బీసీ నాయకుడవు ఎలా అవుతావు ఇంతవరకు ఎంతమంది బీసీకి దగ్గరికి వెళ్లి కష్టసుఖాలు తెలుసుకొని సహాయం అందించావు నిన్న మొన్నటి వరకు బిఆర్ఎస్ పార్టీలో ఉండి డబ్బులు సంపాదించిన నీవు ఇప్పుడు మా ప్రభుత్వం అధికారం లేకపోవడంతో సంపాదించడం కోసం కాంగ్రెస్ లోకి వెళ్లిన మాట వాస్తవం కాదా తన సొంత గ్రామంలో చేసిన గ్రూపు రాజకీయాలు మా గంభీరావుపేట పట్టణంలో చేస్తాము అంటే ఊరుకునేది లేదు అసలు నీవు బీసీ నాయకుడిగా కాంగ్రెస్ నాయకుడిగా ఉపాధ్యాయుడవ తెలియని అయోమయంలో మీ కాంగ్రెస్ తోపాటు మండల ప్రజలు ఉన్నారు నీవు ఏ అధికారంతో వడ్ల కొనుగోలు కేంద్రానికి వచ్చావో చెప్పు నీవు ఏ ఎండకు ఆ గొడుగు పట్టే ఊసరవెల్లి లాంటి వాడివి ఇప్పటికైనా నీ ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేస్తే ఎంతో చదువుకున్న నిరుద్యోగ విద్యార్థులు ఉన్నారు వారికైనా ఆ యొక్క ఉపాధ్యాయ వృత్తి అన్నం పెడుతుంది మమ్మల్ని పందికొక్కులు అన్న మీరు పెద్ద పందికొక్కులు బిఆర్ఎస్ పార్టీ లో ఉన్నప్పుడు ఎంతోమంది కార్యకర్తలను అణగదొక్కి మీరు డబ్బులు సంపాదించుకున్నారు పర్శ హన్మ%శీ%ద్లు ముందుగా నీవు కాంగ్రెస్ కండువా వేసుకొని రాజకీయం చేయాలి కాంగ్రెస్ నాయకులు కొమిరిశెట్టి తిరుపతి మార్కెట్ కమిటీ చైర్మన్ డబ్బులతో



కొనుక్కున్నారు మీరు మా గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు మీరు గతంలో ప్రభుత్వ పాఠశాలలో పెద్దమ్మ గుడిలో మైకులను ఎత్తుకుపోతే దొరికిన దొంగ ఆ ఘటన మరిచిపోయవ ఎవరి పుణ్యాన నీవు ఈరోజు ఈ స్థాయిలో ఉన్నావో మాకు తెలుసు మండల అధ్యక్షులు హమీద్ ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి నిజమైన కార్యకర్తలకు పదవులు ఇచ్చి ప్రోత్సహించాలి కొనుగోలు కేంద్రాల వద్ద ప్రోటోకాల్ ప్రకారం శాసనసభ్యులు కేటీఆర్ ఫోటో పెట్టాలి ఇలాంటివి పునవృతం కాకుండా చూసుకోవాలని లేనిచో రానున్న రోజులలో భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గంభీరావుపేట పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్. మాజీ ఎంపీటీసీలు గోగు లింగం యాదవ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి. కొమిరిశెట్టి లక్ష్మణ్. మండల మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి. యువజన నాయకులు రత్నాకర్. నాయకులు చెరాల వెంకట స్వామి గౌడ్. ధ్యాన బోయిన రాజేందర్. బరిగల అభిలాష్. సింగారాపు నాగరాజుగౌడ్. శేఖర్ గౌడ్, చెవుల మల్లేశం. పిట్ల బాబు. నాగారపు దేవేందర్. వహీద్. ఆనందం. దోసల వికాస్ బాబు. చిట్టంపల్లి బిక్షపతి పటేల్. సంజీవ్. మీను. ప్రశాంత్. నగేష్. నర్సింగారావు.

## కొండగట్టు ఉత్సవ కమిటీ మెంబర్ గా ఎన్నికైన



**- జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వారాల నర్సింగం**

బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, మార్చి, 18) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఈరోజు కొండగట్టు ఉత్సవ కమిటీ మెంబర్గా ఎన్నికైన సందర్భంగా కరీంనగర్ విద్యానగర్ ఆదిత్య నగర్ కాలని వాసుల ఆధ్వర్యంలో వారాల నర్సింగం,కి. ఘనంగా శాలువ కప్పి సన్మానం చేశారు మీరు చేస్తున్న సామాజిక సేవ లో చాలా మంది నిరుపేద కుటుంబాలకు సహాయం చేసిన మంచి గుణం ఉన్న వారాల నర్సింగం, ముందు ముందు కూడా మీరు ఇలానే ప్రజా సేవ చేస్తూ ఆ దేవుడి అనుగ్రహంతో అందరి ఆశీర్వాదంతో. ఉన్నతమైన పదవులలో ఉండాలని మనసారా కోరుకోవడం జరిగిందని. ఈ సందర్భంగా తెలియజేశారు .వారి అందరికీ వారాల నర్సింగం, పేరు పేరు న ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందిసదా మీ సేవలో వారాల నర్సింగంలికొండగట్టు ఉత్సవ కమిటీ మెంబర్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు

# కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపడుతాం ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 ఇల్లంతకుంట ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ పేరిట కోతలు విధించకుండా కొనుగోళ్లు చేపడతామని మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. శుక్రవారం మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి, మానకొండూర్, పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇక నుంచి తాలు,తేమ,తరుగు పేరిట ఎలాంటి కోతలు ఉండవని , ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. దళారుల బారినపడకుండా ఉండేందుకు వరి, పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని. రైతాంగానికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గతంలో పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి చేసిందని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతులను ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతుల బాగు కోసం పాటుపడుతున్నదని అన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ డిమాండ్**

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ కోరారు సిరిసిల్లలో శుక్రవారం ప్రెస్ మీట్ లో ఫోరం గౌరవ సలహాదారు ఆకునూరి శంకరయ్య, సిరిసిల్ల మండల అధ్యక్షుడు కందుకూరి రామా గౌడ్, వెంగల లక్ష్మణ్, బింగి ఇజ్జగిరి, మామిడాల రమణ, ఫోరండ్ల రమేష్, వేముల చెన్నయ్య, వెంగళ వెంకటేశం, వెంగళ భాస్కర్ తో కలిసి వెంగళ శ్రీనివాస్




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని వంటి హామీలు ఇచ్చారని పేర్కొన్నారు. పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామన్నారని గుర్తు చేశారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం పోరం పక్షాన గత ఏడేళ్లుగా పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. ఉద్యమకారుల హక్కులను కాపాడాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల కృషి ఫలితంగానే సీఎం రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో ఉన్నారని పేర్కొన్నారు. ఉద్యమకారుల శ్రమ, వారి పోరాట ఫలితం గానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని వెల్లడించారు. ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలని, సంక్షేమ బోర్డు కు భారీ ఎత్తున నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించే విధంగా ఒక కమిటీ వేయాలని కోరారు. ఈనెల 21న జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయాలని కోరారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంబించిన ఎమ్మెల్యే

**- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

బోయినిపల్ల(తెలంగాణ పత్రిక, మార్చి, 18) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దుంద్రపెల్లి, కోరేం, మల్కాపూర్, తడగొండ, రత్నంపేట, దేశాయిపల్లి, మన్వాడ,మల్లాపూర్, ఈ రోజు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడం జరిగింది. మండలంలోని గ్రామంలో ఐకెపి సెంటర్లను ను,గురువారం రోజు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ పాలకవర్గం, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా సంఘం సభ్యులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# యువత సేవాభావం అలవర్చుకోవాలి

**-ఉచిత ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

రాయికల్ ఏప్రిల్ 18(తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సందర్శించారు..ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, హెూమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ, యువకులతో ముచ్చటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న కోర్సుల్లో వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ యువత సేవా భావాన్ని అలవర్చుకుంటే ప్రగతి పథంలో దూసుకెళ్లి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడతారని అన్నారు.శిక్షణ కేంద్రంలో నీటి సమస్యను గురించి సిబ్బంది తెలపగా వెంటనే బోరు వెల్ ను మంజూరు చేశారు. ప్రధాన ద్వారం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్



మోర హనుమాండ్లు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి, మాజీ సర్పంచ్ డాక్టర్ తురగ రాజారెడ్డి నాయకులు కోల శ్రీనివాస్, డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి,వనిత,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత...

కోనరావుపేట ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఉన్నటువంటి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ అభివృద్ధికై గోవిందారం గ్రామానికి చెందిన మాధవి శర్మ కుమార్తెలు పూర్ణిమ,లక్ష్మి,సుష్మా ,శ్వేత లు వారి నాన్న కీర్తిశేషులు వెల్మ కన్న లక్ష్మణ శర్మ జ్ఞాపకార్థం విరాళంగా 22116 రూపాయలు,25 గ్రాముల వెండిని గ్రామ మాజీ సర్పంచ్ మంతెన సంతోష్ కు శుక్రవారం అందజేశారు.ఆలయ అభివృద్ధికి సహకరించిన వారి కుటుంబ సభ్యులకు మంతెన సంతోష్ ధన్యవాదాలు తెలిపారు.ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి గ్రామంలోని ఆలయ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో మంతెన మల్లారెడ్డి,కోనరావుపేట మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహా చారి, కదిరే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎం.ఎల్.ఏ సంజయ్

మల్లాపూర్ ఏప్రిల్ 18 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలంలోని కుస్థాపూర్, రత్నపూర్ గ్రామాల్లో ఐకెపి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను కోరుట్ల శాసనసభ్యులు సంజయ్ కుమార్ ప్రారంభించారు.కుస్థాపూర్ గ్రామంలో విడిసి సభ్యులకు మరియు మహిళ సంఘ సభ్యులకు ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే కేసీఆర్ సభను ఆశీర్వదించాలని సంజయ్ కోరారు.. వీరితోపాటు ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# గట్టుబుత్కూర్ ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన...

గంగాధర ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పూదరి శ్రీనివాస్ తన సొంత డబ్బులతో శుక్రవారం రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠాపించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ తను చిన్ననాటి నుండి ఈ పాఠశాలలో చదువుకున్నానని దీనిపై ఉన్న మమకారం తో తన తండ్రి జ్ఞాపకార్థం సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించానాని తెలిపారు. ఈ విగ్రహాని తను ఉపసర్పంచ్ గా ఉన్న కాలంలోనే ప్రతిష్టించాలని అనుకున్నాను అని కానీ ఆ సమయం లో వీలు కాక ఇప్పుడు ప్రతిష్టించానాని తెలిపారు. పిల్లలను చదువును జ్ఞానాన్ని ప్రసాదించే తల్లి సరస్వతి కావున ఈ విగ్రహాన్ని ప్రతిష్టించానని తను చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకునే అవకాశం వచ్చినందుకు చాల సంతోషంగా ఉ ఉదని చెప్పారు. పిల్లలను చదువును జ్ఞానాన్ని ప్రసాదించే తల్లి సరస్వతి కావున ఈ విగ్రహాన్ని ప్రతిష్టించడం చాల సంతోషంగా ఉ ఉదని తను చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకునే అవకాశం వచ్చినందుకు చాల సంతోషంగా ఉందని చెప్పారు.





# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్..

## - రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు వద్దు...

మల్యాల ఏప్రిల్ : 18(తెలంగాణా పత్రిక)మల్యాల మండలంలోని ముత్యంపేట బల్వంతపూర్, సర్వాపూర్, మానాల, మ్యాడంపల్లి తక్కలపల్లి, గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరిశ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లు ముత్యాల రామలింగారెడ్డి, చందు, నాయకులు దారం ఆదిరెడ్డి, మ్యాక లక్ష్మణ్,దిండు ప్రవీణ్, సతీష్ రెడ్డి, నక్క అనిల్, బండి రవి, ఎడిపల్లి మల్లయ్య,నక్క సంజీవ్, ముదుగంటి రాజిరెడ్డి సీఈవో మనోజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ముచ్చంపేటలో ఉచిత పశు వైద్య శిబిరం

మల్లాపూర్ ఏప్రిల్ 18 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పశు వైద్యాధికారి డాక్టర్ అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవులు, గేదెలు మరియు మూడు నెలలు నిండిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాధి వల్లన పశువులు తీవ్ర జ్వరము, నోటి నుండి చొంగ కారడం, నోటిలో పుండ్లు కావడం ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయని, ఈ వ్యాధి వైరస్ వలన వస్తుంది కాబట్టి ఒక పశువు నుంచి ఒక పశువుకు సోకే అవకాశం ఉ ఉదన్నారు. ఈ టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం గాని గర్భస్రావం జరగడం గానీ ఉండదు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పశువర్ధక శాఖ సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.



# సూర్య ధన్వంతరి ఆలయంలో కుంకుమ పూజ..

జగిత్యాల ఏప్రిల్ 18(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య ధన్వంతరి దేవాలయంలో మాతా ధన లక్ష్మిదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి ఆధ్వర్యంలో కుంకుమార్చన మరియు లలిత సహస్ర నామాల స్తోత్ర పారాయణం మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమ ర్పం చారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ధార ఒకర్ని సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించడము ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు అందజేశారు.అలాగే మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించి మన దేవాలయము సప్తమ బ్రహ్మోత్సవములు 08.05.2025నుండి 12.05.2025 వరకు అందులో భాగంగా 11.5.25 ఆదివారం రోజున అమ్మవార్ల కళ్యాణ మహోత్సవము జరుగును. తదనంతరం అన్న ప్రసాదం మీరు పోసిన ఒడి బియ్యాన్ని అన్న ప్రసాదంలో మీవంతుగా మీరు కొంత మందికి అన్న ప్రసాదం పెట్టిన వారు అవుతారు. ఈ విధంగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజకుకావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చ గలరు. మరియు రవాణా సౌకర్యం కలదు.ఈ కార్యక్రమము దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ %డ% చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న ఆర్గనైజింగ్ సెక్రెటరి వొద్నాల శ్రీనివాస్,ధర్మకర్త భారతాల రాజాసాగర్, ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు వొద్నాల లత,వడ్ల గట్ల స్వాతి, భారతాల గీత, సాయి రాణి, విజయ, మానస, లక్ష్మి, రమాదేవి, లత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# వీణవంక మండలంలో 20 శాతం పెరిగిన హమాలి కూలీల రేట్లు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 18.వీణవంక మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో పని చేస్తున్న బజార్, సిమెంటు ,ఫర్టిలైజర్ ఐకెపి , మేల్ ,ఫిమేల్ వరిధాన్యం ,మక్కలు, ఐరన్, ఎగుమతులు దిగుమతులు సంబంధించిన, కూలీరేట్లను ప్రస్తుతం ఇస్తున్న దానిపై అదనంగా 20 శాతం పెంచి ఇప్పటికు పలు దఫాలుగా మండల వర్తక, వ్యాపార, యజమాన్యాలు రైతులు హమాలీ సంఘం పెద్దమనిషులు సిఐటియు యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో పలు దఫాలుగా చర్చలు జరిపి, ఇరు వర్గాలకి ఆమోదయోగంగా ఈ యొక్క ఒప్పందం రెండు సంవత్సరాలు అమల్లో ఉంటుందని చేయడం జరిగినది.ఈ యొక్క ఒప్పందం ప్రకారం అన్ని గ్రామాలలో హమాలీలు లిస్టు ప్రకారం రేట్లు తీసుకోవాలని, కొన్నిచోట్ల పొందాలని, ఉల్లంఘించి రైతుల వద్ద అధిక రేట్లు తీసుకున్నట్లయితే, దీనికి యూనియన్ వారిపై తీసుకునే చర్యకు కట్టుబడి ఉండాలని తెలియజేయడం జరిగినది .ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్, మండల కార్యదర్శి, వర్తక పెద్దలు కె రాజశేఖర్, ఏ రాంబాబు, కే శ్రీనివాస్, కే లక్ష్మయ్య, కె పున్నం, కే రమేష్, ఎం వీరేందర్ రెడ్డి, ఎం మధుకర్ రెడ్డి, ఎం శ్రీనివాస్, జి నారాయణ, ఎండి ఫారుక్, ఎం సదయ్య, హమాలి నాయకులు మర్రి రవీందర్, మంత్రి రవీందర్, మేడుదుల శంకర్, హమాలి సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి అమ్మవారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించిన ధర్మపురి దేవస్థానం

ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) ధర్మపురి పట్టణం మహాలక్ష్మి అమ్మవారివార్షికోత్సవమును పురస్కరించుకుని మహాలక్ష్మీ వారి దేవస్థానం ధర్మపురి గోదావరి నది వడ్డగల దేవాలయమునకు ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు ప్రతి సంవత్సరము వలె ఈ సంవత్సరము కూడ ధర్మపురి దేవస్థానం పక్షాన దేవస్థానం అర్చకులకి అందజేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి రమణయ్య సూపరింటెండెంట్ కిరణ్ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ చలో వరంగల్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ...





## - పోయింది అధికారం మాత్రమే.
## - తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే
## - ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం..
## - భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం!బి
## - రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 ఇల్లంతకుంట బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా ఈ నెల 27 న వరంగల్ లోని ఎల్కతుర్తిలో లక్షలాది మందితో నిర్వహించే రజతోత్సవ సభ "చలో వరంగల్" పోస్టర్ ను శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి అధ్యక్షతన రాజన్న సిరిసిల్లా జిల్లా జెడ్పి వైస్ చైర్మన్, సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, ఆవిష్కరించారు.అనంతరం సిద్ధం వేణు మాట్లాడుతూ ఎల్కతుర్తిలో ఈ నెల 27 న జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశానిర్దేశం చేయనున్నారని,సభకు తరలి వెళ్లేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలతో భాగస్వామ్యం చేసి వేలాదిగా సభకు తరలి వెళ్లి విజయవంతం చేయాలన్నారు.అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టి కాలం గడుపుతుందని అన్నారు. ఈ రాష్ట్రాన్ని పాలించే హక్కు ఒక్క కేసీఆర్ కే ఉందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారుమూల పల్లెలకు నల్ల నీరు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పనిచేసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. 16నెలలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టిందన్నారు.మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలని, కేసీఆర్ నాయకత్వమే మనకు శ్రీరామ రక్ష అని అన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర...

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని కలికోట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఇప్పుడు రాజ్యాంగంపై బిజెపి నాయకులు చేస్తున్న దాడిని ఖండిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహిస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో బిజెపి పార్టీని గద్దె దించాలని లేకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు.రెండు గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా వెళ్తూ నినాదాలు చేస్తూ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితి నాగరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి. టిపిసిసి కార్యవర్గ సభ్యులు అంజయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధ కృష్ణ , హరి ప్రసాద్,కల్లెడ గంగాధర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణినాయకులు యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# అక్రమ కేసులకు భయపడేది లేదు

## - భీమ్గల్ లో లాఠీచార్జ్ విచారకరం ఆవేదన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల జిల్లా (ప్రతినిధి, ఏప్రిల్ 18,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ,నిజామాబాద్ జిల్లా భీంగల్ లో ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని నిలదీస్తే పోలీసులచే లాఠీ ఛార్జ్ చేయడం దురదృష్టమని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజల పక్షాన నిలదీస్తే పోలీసులచే లాఠీ ఛార్జ్ చేయించడం చాలా దుర్మార్గమైన చర్యని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీల్లో ఒకటి అమలు కాకపోవడం దురదృష్టమని అన్నారు, అలాగే నిన్న గంభీరావుపేట్ మండల కేంద్రంలో ప్రోటో కాల్ పాటించలేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులను నిలదీస్తే కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు ప్రజల పక్షాన అడుగుతుంటే దాడులు చేయడం కేసులు బనాయించడం జరుగుతుందని అన్నారు ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని దాడులు చేసినా బిఆర్ఎస్ పార్టీ భయపడే ప్రసక్తే లేదని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ ఉద్యమాల పార్టీ అన్నారు కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతూ మీరు ఇచ్చిన హామీలను ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్ట శ్రీనివాస్,అనిల్,శ్రీకాంత్ గాజుల,మహేష్,ముజ్జు,రాకేష్,శ్రీనివాసరావు,నరేష్,వెంకటేష్,రాజు ,సాయి,తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షం ఆందోళనలో రైతన్న...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి రాజుపేట గ్రామంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో ఈదురు గాలులకు సుమారు 100 ఎకరాల వరకు వరి పూర్తిగా నేలకు ఒరిగి వడ్లు రాలిపోయినట్లు రైతులు తెలిపారు కోసిన వరి ధాన్యం కల్లాలలో ఉ ఉదగా అకాల వర్షానికి పూర్తిగా నీటితో పోవడంతో ధాన్యం తడసి ముద్దయింది ఆరుకాలం కష్టం చేసిన మాకు ఈ ఏకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయంటూ అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తూ తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు



# నిజామాబాద్ నగరంలో నో వయలెన్స్.. ఓన్లీ సైలెన్స్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 18నిజామాబాద్ నగరంలో శబ్దకాలుష్యం చేస్తున్న వాహనాలపై సీపీ సాయిచైతన్య ప్రత్యేక దృష్టి పెట్టారు.నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనదారులపై కోరాడ ఝులిపించారు.వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చి నగరవాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకున్నారు.దీంట్లో భాగంగా ఇటీవల వాహనాలకు తొలగించిన సైలెన్సర్లను శుక్రవారం నగరంలోని ఎన్టీఆర్‌చౌరస్తా వద్ద వరుసగా పేర్చి రోడ్డురోలర్ తో ధ్వంసం చేయించారు.ఇకపై బైక్‌లకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# బ్లేడుతో దాడి చేసిన వ్యక్తి కోసం గాలింపు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 18నిజామాబాద్రైల్వే స్టేషన్ లో ఈనెల 12న ఓ వ్యక్తిపై బ్లేడుతో దాడి చేసిన అనుమానితుని కోసం గాలిస్తున్నట్లు రైల్వే ఎస్సై సాయి రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. ఈనెల 12న నిర్మల్ జిల్లా కుబీర్ మండలానికి కు చెందిన కుంచెపు బాబు అనే వ్యక్తి నిజామాబాదు రైల్వేస్టేషన్ లో బుకింగ్ కౌంటర్ వద్ద పడుకొని ఉండగా గుర్తు తెలియని వ్యక్తి అతనితో గొడవపడ్డాడు. అంతేకాకుండా బ్లేడ్ సాయంతో బాబు మెడపై గాయపర్చాడు. బాబు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈవిషయమై ఒకటో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి రైల్వే పోలీస్ నిజామాబాదు కు పంపారు.రైల్వే పోలీసులు కూడా అతడిపై కేసు నమోదు చేశారు. అతని ఆచూకీ ఇంత వరకు దొరకలేదు.బాబు పై దాడి చేసిన వ్యక్తి యొక్క ఫోటోలను విడుదల చేశారు. అతడిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ఈనంబర్ కు 8712658591 సమాచారం ఇవ్వాలని ఎస్సై సాయిరెడ్డి కోరారు.

# నిజామాబాద్ నగరంలోని అక్బర్ బాగ్‌లో భారీ చోరీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 18నిజామాబాద్ నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. ఈ సంఘటన శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. మిస్బావుల్ రెహ్మాన్ అనే వ్యక్తి కుటుంబ సమేతంగా హైదరాబాద్ వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. పడక గదిలో ఉన్న బీరువాను ధ్వంసం చేసి అందులోని 13 తులాల బంగారం, 40 తులాల వెండితోపాటు నగదును ఎత్తుకెళ్లారు. ఈ చోరీ గురువారం రాత్రి జరిగి ఉంటుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం ఉదయం మిస్బాహుల్ రెహమాన్ కొడుకు ఇంటికి వచ్చేసరికి గేట్ తాళం వేసింది వేసినట్టు ఉండగా ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడినట్టు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు. పోలీసులు క్లూస్ టీం ద్వారా ఆనవాళ్ళు, వేలిముద్రలు సేకరించారు. నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీల ఘటనలు విపరీతంగా పెరిగాయి.

# విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని చదవాలి...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 18విద్యార్థులు చదువులతో పాటు సమాజాన్ని చదవాలని అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన ఎస్ఆర్ విద్యాసంస్థల నిజామాబాద్ జోనల్ ఇన్చార్జ్ శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ అధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 సెంటర్ 900 మంది విద్యార్థులకు నిర్వహించిన మోడల్ ఎప్ సెట్ – నీట్ పరీక్ష పత్రాన్ని కంటేశ్వర్ లోని ఎస్ఆర్ ( ఎంఎస్ఆర్ ) క్యాంపస్ లో విద్యాసంస్థల నిజామాబాద్ జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..ప్రభుత్వం నిర్వహించే ఎఫ్ సెట్ పరీక్షలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మోడల్ ఎఫ్ సెట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ నిర్వహించే పరీక్షలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వృధా కాకుండా పరీక్ష ఎలా రాయాలా అనేది కూడా చాలా ఉపయోగమని వీటన్నిటికైనా ఒక అవగాహన కల్పించేందుకు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన మోడల్ ఎంసెట్ ఎంతో ఉపయోగం అని అందుకు ఏఐఎస్ఎఫ్ జిల్లా జిల్లా నాయకత్వం అయినా అభినందించారు.ఏఐటీయూసీ నిజామాబాద్ జిల్లా నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ...విద్యార్థులు ఎప్సెట్ ఎగ్జాం మనోధైర్యం కోల్పోకుండా ధైర్యం తోటి రాయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం,ఎస్ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ మహిపాల్ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ నాయకులు కుషాల్ ,వంశీ ,కార్తీక్ ,శిరీష ,నరేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ని సన్మానించిన సేవాలాల్ సేన కమిటీ సభ్యులు



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18.కోటగిరి మండల నూతనంగా ఎస్సై పదవి బాధ్యతలు చేపట్టిన డి. సునీల్ ( సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) ను మండల సేవాలాల్ సేన ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా సేవలల్ సేన అధ్యక్షులు కోలా సీతారాం నాయక్ మాట్లాడుతూ... ఎస్సై సునీల్ కు మర్యాదపూర్వకం కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని పాత్రికేయులతో తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవలాల్ సేన అధ్యక్షులు కోలా సీతారాం నాయక్ ఉపాధ్యక్షులు కోర్ర రవి నాయక్ మండల సేవలల్ సేన అధ్యక్షుడు వడిత్య తారసింగ్ ఉపాధ్యక్షుడు రామ్ కిషన్ కేతావత్ తుకారాం పవన్ గుగులోతు లక్ష్మణ్ గోపాల్ వడిత్య ఫకిరా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం ను వెనక్కు తీసుకోవాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన




తెలంగాణ పత్రిక బోథ్ ఆర్సీ ఏప్రిల్ 18: బోథ్ మండలం లోని జామ,గుల్జార్, బిలాల్, మహమ్మదియా మసీదుల లో వక్ఫ్ చట్టం వెంటనే వెనక్కు తీసుకోవాలని శుక్రవారం నమాజ్ అనంతరం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఇటీవల ఆమోదించబడిన వక్ఫ్ (సవరణ) చట్టం ను తమ వ్యతిరేకతను వినిపించారు. శుక్రవారం, జరిగిన ఈ నిరసన, వక్ఫ్ ఆస్తులు అలాగే ముస్లిం సమాజ హక్కులపై కొత్త చట్టం యొక్క చిక్కుల గురించి నివాసితులలో పెరుగుతున్న ఆందోళనలను ప్రతిబింబిస్తుందని, ఈ చట్టం వక్ఫ్ ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేయడం జరిగిందిసుప్రీం కోర్టు సైతం ఈ చట్టం పట్ల పలు సందేహాలను లేవనెత్తడం తో పాటు ఇది ముమ్మాటికీ ఒక వర్గ ప్రజల యొక్క ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడం వంటిదే నని ఆర్టికల్ 26 ప్రకారం భారత దేశ మైనారిటీ ల యొక్క మత సంస్థలు, వాటి ఆస్తుల పరిరక్షణ, వారి విద్యాసంస్థల ఏర్పాటు కు పూర్తిగా రక్షణ ఉంటదని హామీ ఇస్తుంది. ఈ నూతన వక్ఫ్ సవరణ చట్టం ముమ్మాటికీ ఆర్టికల్ 26 ను ఉల్లంఘిస్తుంది కావున ఈ చట్టం వెనక్కు తీసుకోవాల్సిందేనని తమ నీరసనను తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమం లో మౌలానా అఖీల్ అహ్మద్, మాజీదుద్దీన్,అబ్దుల్ అలీ, ఫయీమ్ లతో పాటు మైనారిటీ నాయకులు, యువకులు పాలుగోన్నారు.

# ఇస్రోజివాడిలో పిడుగుపాటుతో 40 గొర్రెలు మృత్యువాత



కామారెడ్డి ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి మండలం ఇశ్రోజివాడి గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం పిడుగుపాటుతో 40 గొర్రెలు మృతి చెందాయి ఇదే గ్రామానికి చెందిన దేవయ్య రోజు శుక్రవారం మాదిరిగానే గొర్రెలను మేతకు తీసుకువెళ్లగా ఉరుములతో కూడిన పిడుగులు గొర్రెల మందపై పడడంతో 40 కి పైగా గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి దీంతో సుమారు 5 లక్షల పైగా నష్టం వాటిల్లినట్లు బాధితులు రామస్తులు తెలిపారు ప్రభుత్వం బాధ్యుణ్ణి ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# ప్రమాదవశాత్తు కానిస్టేబుల్ మృతి



కామారెడ్డి ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పిట్లం పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కే బుచ్చయ్య చారి గురువారం తన విధులు ముగించుకుని పిట్లం నుండి బాన్సువాడ తన యొక్క బైక్ పైన వెళుతుండగా రాత్రిఎవ్ అందాజా 11 గంటల సమయంలో సిద్దాపూర్ గ్రామ శివారులో చెరువు కట్ట వద్ద రోడ్డు పక్కన గల ఈత చెట్టుకు గుద్దుకొని చాతికి తలకు బలమైన గాయాలు అక్కడికక్కడే మరణించినాడు ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు నట్లు ఎస్సై రాజు తెలిపారు

# టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్‌ను కలిసిన షబ్బీర్ అలీ



కామారెడ్డి ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ నిజామాబాదు మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని వారి నివాసంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓ బి సి సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**- సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో....**




పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18. పోతంగల్ మండలంలోని దోమలేడిగి గ్రామంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ సంఘ కమిటీ సభ్యులు, సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ ఉత్సవాలో భాగంలో మహా బోధి మహావీర్ విముక్తి పోరాటానికి మద్దతుగా డాక్టర్ బాబాసాహెబ్ బిర్.అంబేద్కర్ మాతృ సంస్థ అయిన సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో గ్రామంలోని కావాత్తు నిర్వహించి ప్రముఖ బౌద భిక్షవు బుద్ధ గోష్ గారిచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సమతా సైనిక తెలంగాణ రాష్ట్ర సంఘటకులు మర్షల్ డాక్టర్ అడ్వకేట్ మహీంద్రా జాదవ్ రాష్ట్ర మహిళా విభాగ సహా సంఘటకులు తక్షశిల కథం మార్షల్ శుభం కంబ్లె ప్లానింగ్ ఆఫీసర్ మార్షల్ విద్యావర్ధన్ కోటేశ్వరరావు నిజామాబాద్ జిల్లా సంఘటనలు కపిల్ కాలేవార్ జిల్లా ట్రైనింగ్ అధికారి రాజరత్న సోన్ కామ్రే సమతా సైనిక్ దళ్ గ్రామ సైనికులు గ్రామ పెద్దలు దిగంబర్ పటేల్ విట్టల్ పటేల్ ఆంజనేయులు గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం

**- వేసవి కాలం కావడంతో రక్తం దొరకక చిన్నారుల ఇబ్బందులు**

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**




కామారెడ్డి ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ల సంయుక్త ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు తెలియజేశారు.ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలలో 400 మందికి పైగా చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారని వేసవికాలం కావడంతో రక్త నిల్వలు తగ్గిపోవడం వలన 15 రోజులకు కావలసిన ఒక యూనిట్ రక్తం 30 రోజులు గడిచిన దొరకడం లేదని వీరిలో చాలామంది హైదరాబాద్, నిజామాబాద్ కి రక్త మార్పిడికి వెళ్లడం జరుగుతుందని వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం రక్తదాన శిబిరాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తున్న రక్తదాతలకు పదివేల రూపాయల విలువైన జ్యూస్ బాటిల్లను అందజేస్తున్న ముస్యాల రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్మన్ గా కాపర్తి నాగరాజు,ముఖ్య అతిథులుగా శేర్ లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా,కార్పొరేటర్ మాధవరం రోజా దేవి,యూత్ అధ్యక్షులు కట్ట రవి కుమార్ లు రావడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,ఎర్రం చంద్రశేఖర్,వెంకటరమణ లు పాల్గొన్నారు

# పెద్దమ్మ కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు ఇలియాస్



కామారెడ్డి ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం లోని పెద్దమ్మ కళ్యాణోత్సవానికి శుక్రవారం మాజీ మంత్రి షబ్బీర్ అలీ తనయుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు ఇలియాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయంలోని అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ-పెద్దిరాజుల కళ్యాణం లో పాల్గొని అమ్మవారికి అక్షింతలు వేసి ఆశీర్వాదాన్ని కోరుకున్నారు. ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాది చంద్రకాంత్ రెడ్డిలను ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగరపు ఎల్లయ్య తోపాటు ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా కార్యదర్శిలు అబ్రబోయిన స్వామి, తాటిపల్లి శ్రీకాంత్, నల్లపు అంజలి శ్రీనివాస్, పల్లె రామస్వామి గౌడ్, కొండ శ్రీనివాస్, కాంగ్రెస్ దోమకొండ అధ్యక్షుడు సీతారాం మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పులబోయిన రమేష్, సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు పున్న లక్ష్మణ్, పురుషోత్తం, రాజేందర్ ,రాజు ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి..



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 18 :-ఇచ్చోడ మండలంలోని ముక్రా-కే గ్రామంలో గల పాడి పశువులు అలాగే ఎడ్లకు గాలికుంటు వ్యాధి సోకకుండా శుక్రవారం రోజు నా టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్,పశు వైద్య సిబ్బంది చంద్రశేఖర్,దేవరావు తో పాటు రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ చందా బేతాని చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



నిర్మల్ (ఆర్ సి ) ఏప్రిల్18 తెలంగాణ పత్రిక లక్ష్మణ మండలంలోని బేతని చర్చిలో పాస్టర్ యేసుదాసు గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు సిలువలో చేసిన త్యాగన్ని ధ్యానించి సంఘస్తులతో ఆరాధన చేయడం జరిగింది.

## లక్ష్మణ చందా సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



నిర్మల్ (ఆర్ సి ) ఏప్రిల్18 తెలంగాణ పత్రికలక్ష్మణ మండలంలోని సి ఎస్ ఐ చర్చిలో పాస్టర్ రాజ్ కిరణ్ గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు సిలువలో చేసిన త్యాగన్ని ధ్యానించి సంఘస్తులతో ప్రార్థనలు చేయడం జరిగింది,

## ఆమనగల్లులో చలివేంద్రం ప్రారంభించిన.... సత్యసాయి సేవా సంస్థ



ఆమనగల్లు ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక): రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణం బస్టాండ్ లో గురువారం శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సత్య సాయి సేవ సమితి కన్వీనర్ దొంతు శీనువాసులు ఆధ్వర్యంలో మాజీ కన్వీనర్ డాక్టర్ దొంతు పుల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ దొంతు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రజల దాహార్తి తీర్చేందుకు సత్య సాయి సేవ సమితి చలివేంద్రాన్ని బస్టాండ్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం రెండు నెలలు ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ఉన్నది నిత్యం పరిసర గ్రామాలనుంచి ఆమనగల్ పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని వారి దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ రాము, మాజీ కన్వీనర్ దాస శ్రీనివాసులు, లింగం, ప్రభాకర్, శ్రీధర్, సంజీవ్ కుమార్, రాజ వర్ధన్ రెడ్డి, శంకర్ అల్లాజి, యూత్ కోఆర్డినేటర్ ఉప్పు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తనూర్ నూతన విడిసి కమిటీ ఎన్నిక..

ఎల్లారెడ్డి, ఏప్రిల్18(తెలంగాణ పత్రిక):గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఉత్తనూర్ గ్రామ నూతన విడిసీ చైర్మన్ గుడ్ల శ్రీకాంత్ రావు అన్నారు.శుక్రవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.గ్రామ విడిసి అధ్యక్షులుగా శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా మానంజీ చిన్న వీరన్ రావు,కోశాధికారిగా వాగుమరి రమేష్ రావు,ప్రధాన కార్యదర్శిగా వడ్డే కిషన్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## వాహనదారులకు నరకం చూపుతున్న ముత్యంపేట రోడ్డు

కామారెడ్డి ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట దోమకొండ మధ్య మన బతుకులు జరుగుతున్న ముత్యంపేట రోడ్డు గుంతల మాయంగా ఏర్పడి రాకపోకలు సాగించే వాహనదారులకు నరకం చూపుతున్నాయి రహదారి పక్కనే మరో కుక్కలు గుంతలు పూడ్చేందుకు ఉండడంతో వాహనదారులు ప్రమాదాల గురయ్యే అవకాశం ఉందని పలువురు వాహనదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు రెండు సంవత్సరాలుగా ముత్యంపేట రోడ్డు మరమ్మత్తులు నత్తనడకన కొనసాగుతున్నాయని నిధులు మంజూరైనప్పటికీ పనులు పూర్తి చేయించడంలో పంచాయతీరాజ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అధికారాలు నిర్లక్ష్యంగా ఎందుకు కారణమని వాహనదారులు ప్రజలు ఆరోపిస్తున్నారు ముత్యంపేట నుండి కామారెడ్డి వరకు ఐదారు కిలోమీటర్ల రోడ్డు పూర్తి అయినప్పటికీ ముత్యంపేట నుండి దోమకొండ వరకు పనులు అసంపూర్తిగా ఉ ఒడడంతో రెండు మూడు సంవత్సరాలుగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గుంతలు ఉండడంతో వర్షాకాలంలో నీరు గుంతలలో నీరు నిలిచి బురదమయంగా రోడ్డు మారడం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు చెబుతున్నారు దోమకొండ మండలానికి చెందిన వివిధ గ్రామాల



ప్రజలు వాహనదారులు కామారెడ్డికి వెళ్లాలంటే వారికి ముత్యంపేట రహదారి ముఖ్యంగా వాడుకుంటారు కాగా రోడ్డు గుంతల మాయం ఉన్న కారణంగా రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందుల పాలవుతున్నారు వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయించాలని గుంతలను పూడ్చి బీటీ పూర్తి చేయించి వినియోగంలకు తేవాలని దోమకొండ మండలంలోని ముత్యంపేట తదితరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# సెర్ప్ ఉద్యోగులకు శుభవార్త...

### - రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్మాణాధికారి సేర్ప్ సీఈఓ దివ్య దేవరాజ.




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 18 :-తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లాలలో పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగులకు. వచ్చి మే నెలలో 100% ఉద్యోగులకు బదిలీ చేయడానికి గురువారం రోజు జీవో విడుదల చేశామని సేర్ప్ సీఈవో రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య దేవరాజన్ ఆన్నారు. గురువారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లాలోని ఏపీఎంలకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఏపీఎం లకు రివ్యూ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేర్ప్ సిబ్బంది ప్రస్తుతము ఉ న్నచోట పూర్తి పారదర్శకతతో విధులు నిర్వహించాలని ప్యాడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి మానిటరింగ్ చేస్తూ మహిళా సంఘాల చేత కనుగొను కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులను నాణ్యంగా కుట్టించవలసిన బాధ్యత సిబ్బందిపై ఉందని అన్నారు. సిబ్బంది ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయకుండా ఇష్టపడి కష్టపడి పని చేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని సీఈవో దివ్య దేవరాజన్ ఐకెపి ఏపీఎంలను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో కుట్టించిన బట్టలకు సంబంధించినటువంటి డబ్బులను రాష్ట్రప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేయించడం జరిగిందని ఆ వచ్చిన డబ్బుని కూడా జిల్లా సమైక్య నుంచి మండల సమైక్యకు డబ్బులు పంపిణీ చేయడం జరిగిందని డబ్బులు ఏ మహిళా సంఘం సభ్యులు బట్టలు కుట్టి మహిళలకి ఈ డబ్బులు వెళ్లాలని డబ్బులు ఇచ్చే క్రమంలో పూర్తి పారదర్శకంగా డబ్బులు కుట్టిన మహిళా సంఘ సభ్యులకు మాత్రమే డబ్బులు అందాలని అన్నారు. ప్రతి యూనిఫామ్ కు 75 రూపాయల చొప్పున డబ్బులు విడుదల చేయడం జరిగిందని మొదటి విడత 50 రూపాయలు రెండవ విడత 25 రూపాయలు జిల్లా సమైక్య విడుదల చేయడం జరిగిందని. విడుదల చేసిన డబ్బులు వెంటనే ఏకరూపు దుస్తులు కట్టిన మహిళా సంఘాలకు అకౌంట్ పే చెయ్యాలని చెప్పడం జరిగింది. బట్టలు కుట్టి ముందు ప్రతి పాఠశాలకు మహిళా సంఘం టైలర్లను తీసుకెళ్లి బట్టల కొలతలను సక్రమంగా తీసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రేపటి రోజు మహిళా సంఘాలు చాలా మంచి బట్టలు కొడుతున్నారని పేరు తీసుకురావాలని సిబ్బందిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల మీద ఉన్న నమ్మకంతో వరి ధాన్య కొను కేంద్రాలను 50% మహిళా సంఘాలకు కేటాయించాలని కేటాయించిన కేంద్రాలలో పారదర్శకంగా కనుగొను నిర్వహించి ఐకెపి ద్వారా కనులు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు కనుగొను కేంద్రాలను ఆదనంగా సేవా రుసుము అందించే అంశాన్ని పరిశీలిస్తున్నా మని రాజీవ్ యువ వికాసంలో భాగంగా మండలానికి ఒక సంఘం ఎంటర్ ప్లేన్యూర్ ని గుర్తించి వారికి ఆదనంగా సిబిడి రుణం ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలన ఉందని అన్నారు. సెర్ప్ సమస్త పేద నిరుపేదల మహిళా సంఘ సభ్యులకు అభివృద్ధి కోసం పనిచేస్తుందని ప్రతి ఒక్క సిబ్బంది పేదలను నిరుపేద మహిళలను దృష్టిలో పెట్టుకొని వారికి ఆదాయం వచ్చే విధంగా జీవనపాదులు కల్పించాలని కోరారు. స్వయం సహాయక సంఘంలో ఉన్న మహిళలకు వారి కుటుంబ సభ్యులకు పిల్లలకు రాజు యు వకిరణాల వికాసం కింద స్వయం ఉపాధి రుణ మంజూరు కోసం దరఖాస్తు చేయించాలని ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి జీవనపాది కల్పించవలసిన గురతర బాధ్యత ఏపీఎం సీసీలపై సిబ్బందిపై ఉందని అన్నారు. ఏకరూప దుస్తులు కుడుతున్న మహిళా సంఘాల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. సేర్ప్ ఉ ద్యోగులు పని చేస్తున్న చోట వారి యొక్క పనితీరును బట్టి వారికి కోరుకున్నచోట ఉద్యోగం కోసం పోస్టింగ్ కూడా ఇస్తామని. ఎవరు అవుతే సక్రమంగా పనిచేయని వారికి అవకతలకు పాల్పడితే వారికి పనిష్మెంట్ కింద అనుకున్న చోట పోస్టింగ్ ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క ఉద్యోగి వివోఏ నుంచి ఏ పిడి వరకు పారదర్శకంగా విధులు నిర్వహించాలని పేదరిక నిర్మూలన సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సీఈవో దివ్య దేవరాజన్ సేర్ప్ ఉ ద్యోగులను కోరారు. ఈ జూమ్ కాన్ఫరెన్సో సీఈఓ దివ్య దేవరాజన్ సేర్ప్ నాన్ ఫామ్ డైరెక్టర్ డేవిడ్ తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లాలలో విధులు నిర్వహిస్తున్న ఏపీఎంలో తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేడు జొన్న కొనుగోళ్లు ప్రారంభం

### - ప్రభుత్వం మద్దతు ధర ఒక క్వింటాలు కు రూపాయలు 3371

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 18 :- ఆదిలాబాద్ లో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుడిహత్నూర్ లో ఉ దయం జొన్న కొనుగోల్లను ప్రారంభించనున్నట్లు జిల్లా మార్క్ఫెడ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయ శంకర్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, శాసనసభమండల సభ్యులు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, శాసనసభ మండలి సభ్యులు మల్కా కొమురయ్య



లు హాజరుకానున్నట్లు తెలిపారు. అయితే రైతులు తమ జొన్న పంటను దళారులకు మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించుకుని నష్టపోకుండా గ్రామాల వారిగా వ్యవసాయ అధికారుల ద్వారా తెలుపబడిన షెడ్యూల్ ప్రకారమే తమకు సంబంధించిన మార్కెట్ యార్డుకు తమ జొన్న పంటను ఎండలో ఆరబెట్టి,తమ శాతం 14 కంటే తక్కువగా ఉండే విధంగా చూడాలని కోరారు.లేకుండా శుభ్రపరచి తమకుచెత్తా, చెదారం సంబంధించిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తీసుకువచ్చి విక్రయించుకున్నట్లయితే మద్దతు ధర 3371 రూపాయలు క్వింటాలకు పొందవచ్చని, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

## పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు: టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్...




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 18: రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ లైన్ దాటితే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై ఆయన సమీక్ష నిర్వహించారు. కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టం కోసం సమీక్ష సమావేశంలో షబ్బీర్ అలీ



కామారెడ్డి ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) హైదరాబాద్ గాంధీభవన్ లో జహీరాబాద్ పార్లమెంటు స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా పటిష్టం చేయడానికి స్థానిక ఎన్నికల్లో ముందుకి వెళ్లడం గురించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జై బాపూ జై భీమ్ జై సంవిధాన్.ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి అందరు పనిచేయాలన్నారు.

## దిలావార్ పూర్ మండలంలో సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



నిర్మల్ (ఆర్ సి ) ఏప్రిల్18 తెలంగాణ పత్రికదిలావర్పూర్ మండలంలోని సి ఎస్ ఐ చర్చిలో పాస్టర్ సామేలు గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు సిలువలో చేసిన త్యాగన్ని ధ్యానించి సంఘస్తులతో ప్రార్థనలు చేయడం జరిగింది ఇట్టి ప్రార్థనలో సంఘ పెద్దలు, సోన్ మండలం తెలంగాణ పత్రిక రిపోర్టర్ సోలోమోన్ రాజ్ కూడా ప్రార్థనలో పాల్గొని ప్రార్థనలు చేశారు.

## నీలాంబరి సిల్క్స్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక ) సాకేత్ మెయిన్ రోడ్ భవాని నగర్ డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో నీలాంబరి సిల్క్ ఆధ్వర్యంలో నీలాంబరి పట్టు బ్రహ్మాండం నీ సినీ తార సంయుక్త మీనన్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉ ప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎలిఫెంట్ చౌరస్తాలో ధర్నా, ఆకారపు అరుణ్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక) రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పిలుపు మేరకు మన ప్రియతమా నాయకులు సోనియా గాంధీ రాహుల్ గాంధీ మీద బీజేపీ ప్రభుత్వం ఈ డి ముసుగును అడపెట్టుకొని నేషనల్ హెరాల్డ్ కేసు లో వారి పై ఛార్జ్ షీట్ ఫైల్ చేసినందుకు. దానిని వెతిరేకస్తూ శుక్రవారం ఎలిఫెంట్ సర్కిల్ వోదా మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా వచ్చిన ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ సీనియర్ నాయకులు బాలరాజ్ గౌడ్, ఎస్ వి కిట్టు, జానీ భాయ్,పార్వతలు, శ్రీనివాస్ రెడ్డి, వర్మ, రూపేందర్ రెడ్డి, రాంపల్లి సాయి,బాల కృష్ణ, మనోహర్ శైలజ, సునీత, ఇజరోట్



బోసు, లక్ష్మి, ఇంతియాజ్ బేగం,యూత్ కాంగ్రెస్ నాయకులు వినేసి యాదవ్, మైథిలి, షాయిడ్,రేవంత్, జఫ్ఫార్ పర్వీజ్, నాగ, సాయి, అఖిల్,అస్లాం, గణేష్, రామ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఉప్పల్ బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





**- వేసవిలో ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చాలన్న బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ కరెంట్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి విచ్చేసి తన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది, అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీవ్ర ఎండల కారణంగా ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు నిర్వాహకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు ఉమారెడ్డి, కారిపే సంతోష్, మహేందర్ రెడ్డి, సాయి, జగన్, రంగ భాస్కర్, ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా రాహుల్ గాంధీ ల పై టిడిపి కేసులను తక్షణమే ఎత్తివేయాలి...





**- రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడిబోయిన గిరిబాబు**

**- ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18( నిజం చెపుతాం) రామంతపూర్ మెయిన్ రోడ్ లో రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్వి మురళి గౌడ్ ల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ కేసులను తక్షణమే ఎత్తి వేయాలి, మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు,ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి ఏఎస్ రావు నగర్ మాజీ కార్పొరేటర్ పజ్జురి పావని మణిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,గడ్డం రవికుమార్ బౌరంపేట కృష్ణ,బొజ్జ రాఘవ రెడ్డి ఐకాన్ మోహన్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మాజీ నేషనల్ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్,జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్,ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పి కోటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి,పబ్బు గణేష్, బెజ్జం యాదగిరి, కిషన్ నాయక్, బాల నరసింహ, కుందనపల్లి నరసింహ, ప్రకాష్,రాజేష్,వాసు,సతీష్,సింగం కిరణ్, మురళి, సాయి ముదిరాజ్, పూస మల్లికార్జున్, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ప్లేనరి సమావేశాన్ని విజయవంతం చేయండి

**- రాష్ట్ర కన్వీనర్,గరిక సుధాకర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక ) సీతాఫల్ మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ నందు ఏప్రిల్ 21 సోమవారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశము టి యు ఎఫ్ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగు సమావేశంలో 33 జిల్లాల ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు,



సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిపోయిందని గుర్తుచేస్తూ ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇళ్ల స్థలము, 25 వేల రూపాయల పింఛను, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు, ఉద్యమకారుల గుర్తింపు కార్డు ఇచ్చి మాటను నిలబెట్టుకోవాలని ఇట్టి విషయంపై ఈ హక్కులను సాధించుకోవడానికి ఏం చేయాలనే విషయంపై సమావేశం ఏర్పాటు చేస్తున్నాము అని గరిక సుధాకర్ అన్నారు , ఈ కార్యక్రమంలో దొమ్మటి కిరణ్ రాష్ట్ర మీడియా కన్వీనర్, ఎర్వ అశోక్ బండి వినేష్ తదితరులు పాల్గొన్నారు,

# ఉప్పల్ 108 అంబులెన్సులో మహిళా ప్రసవం

**- మహిళకి పురుడు పోసిన ఉప్పల్ 108 అంబులెన్సు సిబ్బంది,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక) మేడిపల్లిలో నివాస ఉంటున్న లక్ష్మి యాదవ్ భర్త మహేష్ యాదవ్ గర్భవతి అయిన ఆమె పురుటి నొప్పులు రావడంతో ఇబ్బంది పడుతూ 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు, సమాచారం అందుకున్న ఉప్పల్ 108 సిబ్బంది హుటాహుటిన మేడిపల్లికి వెళ్లి గాంధీ హాస్పిటల్ కి తీసుకొని వెళ్తుండగా, ఉప్పల్ దగ్గరలో ఆమెకి పురిటి నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ లోనే ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగింది, తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు, తల్లి బిడ్డను ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాయిన్ చేయడం



జరిగింది,108 సిబ్బంది అత్యవసర మెడికల్ టెక్నీషియన్ నాగరాజు,పైలట్ ఉపేందర్ హాస్పిటల్లో చేర్పించడం జరిగిందిసవం

# 2025 తెలంగాణ అంతర్ జిల్లాల పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ ప్రారంభం

**- కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,**

**- ఎక్స్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి**


మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక )ఛాంపియన్షిప్ సెక్రటరీ పవర్ లిఫ్టర్ ఏషియన్ గోల్డ్ మెడలిస్ట్ కందగట్ల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ 2025 అంతర్రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు 18, 19, తేదీలలో రామంతపూర్ మల్టీ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది, కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బండారు వెంకటరావు, ముత్తినేని జగదీష్, సీనియర్ లిఫ్టర్ బుర్ర రాజేశ్వర్, తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్ చైర్మన్ బుచ్చిదాస్



గౌడ్, స్టేట్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, జోసఫ్ జేమ్స్, తదితరులు పాల్గొనడం జరిగింది,

# ఎన్ కె ఎస్ లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక ) లీగల్ సర్విసెస్ అధినేత అడ్వకేట్ విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మర్నేని ఫణేంద్ర చిలుకనగర్ డివిజన్ ఇంచార్జి గోనె శ్రీకాంత్, హైకోర్టు అడ్వకేట్ నగేష్ బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా,జగన్మోహన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ఉపేందర్,శివ,తది తరులు పాల్గొన్నారు .



# గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్ధన లో పాలొన్న బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక ) చిలకనగర్ డివిజన్ ఆదర్శనగర్ లో గల బీర్ శబ్బా చర్చ్ లో పాస్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని ఏసుక్రీస్తు ఆశీర్వచనాలు పొందిన రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మనుషుల పాప వియోచన కొరకు ఏసుక్రీస్తు శిలువపై త్యాగం చేసిన పవిత్రమైన రోజు ఇది అని ఆయన తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీర్ శబ్బా చర్చ్ సభ్యులు కరిపే సంతోష్, పిల్లి నాగరాజు, పల్లె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 27న ప్రభంజనం సృష్టిస్తాం, రవీందర్ యాదవ్..ఛలో వరంగల్ కు తరలిరండి..

**- రజతోత్సవ సభకు రావాలని వాల్ రైటింగ్స్..**

**- శేరిలింగంపల్లిలోని పలు ప్రాంతాల్లో సభపై ప్రచారం..**

**- వాల్ రైటింగ్స్ కు రంగులు అద్దిన రవీందర్ యాదవ్..**

**- ఇంటికి ఒక్కరు తరలి రావాలని పిలుపు..**

**- కేసీఆర్ రాక కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు..**

**- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి..**





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 18,(తెలంగాణ పత్రిక)భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అత్యంత ఘనంగా జరగబోయే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఛలో వరంగల్.. జై కేసీఆర్ అంటూ రాసిన వాల్ రైటింగ్స్ లో స్వయంగా పాల్గొని రాశారు. రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ప్రతిఒక్కరిని కోరుతున్నానని వెల్లడించారు. తెలంగాణ కోసం నిరంతరం పోరాడే పార్టీగా భారాసకు ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావన్నారు. బంగారు తెలంగాణను నాశనం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసే నిరంకుశ పాలనపై భారాస పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 27న నిర్వహించబోయే సభతో ప్రభంజనం సృష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ జనంలోకి రాక కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. అధికారంలో భారాస లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. తెలంగాణ ప్రజల కోసం అనునిత్యం ఆలోచించే పార్టీ భారాస మాత్రమేనన్నారు. జాతీయ పార్టీలకు తెలంగాణ పట్ల చిత్తశుద్ధి ఉండదని వెల్లడించారు. తెలంగాణ కోసం ఏర్పడిన భారాస రజతోత్సవ సభను విజయవంతం చేసి.. కాంగ్రెస్ పై పోరుబాటకు సిద్ధం కావాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు..

# ప్రతి హిందువు సనాతన ధర్మాన్ని కాపాడండి, కుటుంబాలతో సహా దేవాలయాలను దర్శించుకోవాలి

**- బొట్టు వెంకట్ ముదిరాజ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ అమ్మవారి భక్తుడైన బొట్టు వెంకట్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి హిందువు ప్రతి శనివారం మంగళవారం ఆలయానికి చేరుకోవడం అలవాటు చేసుకోవలన్నారు . క్రైస్తవులు ఆదివారాల్లో చర్చికి వెళ్లినట్లు, ముస్లింలు శుక్రవారం రోజున మసీదుకు వెళ్ళినట్టు మనందరం శనివారం/మంగళవారం రోజు హనుమాన్ మందిరం, ఇతర దేవాలయాలకు వెళ్లాలన్నారు మంగళవారం కేవలం బలం, బుద్ధి, శక్తి రోజుయే కాదు ఇది ఆంజనేయుని రోజు కూడా హిందువు ఎప్పటికీ హిందువు కోసం నిలబడలేదని మీరందరూ ఫిర్యాదు చేస్తున్నారు. మీరు కనీసం వారానికి రెండుసార్లు ఒకరినొకరు కలుసుకున్నప్పుడు ఎడారిగా ఉన్న మన దేవాలయాల్లో శక్తి వస్తుంది సంస్థాగత ప్రదేశాలుగా అభివృద్ధి చెందదుతది.ప్రతి శనివారం/మంగళవారం సాయంత్రం 7:00 నుండి 7:30 మధ్య, మీరు ఎక్కడ ఉన్నా ఆలయానికి చేరుకోవాలి. ఇది హనుమాన్ చాలీసా హారతి సమయం. మీరు ఇంట్లో ఉంటే ఇంటి దగ్గర ఉన్న గుడిలో షాపులో ఉంటే షాప్ దగ్గర ఉన్న గుడిలో ఆఫీస్ దగ్గర ఉన్న గుడిలో ప్రతి శనివారం/మంగళవారం ఆలయానికి చేరుకోవాలి. 7:00 నుండి 7:30 వరకు.భారతదేశంలో లక్షలాది దేవాలయాలు ఉన్నాయని కేవలం 50 నుండి 100 మంది మాత్రమే ప్రతి ఆలయానికి చేరుకుని, శంఖం హారతి శబ్దాలు వారి గంటలతో ప్రతిధ్వనించినట్లయితే

# రాజీవ్ యువ వికాస్ స్కీంకు భారీగా దరఖాస్తులు

## అత్యధికంగా ఆ కేటగిరీకే దరఖాస్తులు - అకౌంట్ లోకి డబ్బులు ఎప్పుడంటే..?

తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 18: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలతో పాటు ఓబీసీ వర్గాలకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. మొత్తం ఐదు లక్షల మందిని ఎంపిక చేసి వారికి రాయితీపై యూనిట్లను అందజేయనున్నారు. ఇందుకోసం బడ్జెట్ లో ఆరువేల కోట్లను ప్రభుత్వం కేటాయించింది. రాజీవ్ యువ వికాసం పథకానికి మొత్తం16,23,764 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కేటగిరీ-4కు 12.41లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తులను నాలుగు కేటగిరీలుగా విభజించారు. యూనిట్ విలువ ఆధారంగా ఈ విభజన చేశారు. రూ.50వేల లోపు ఆర్థిక సాయంకోసం దరఖాస్తు చేసుకున్న వారిని కేటగిరీ -1లో చేర్చారు. రూ.50వేల నుంచి రూ.లక్ష మధ్య ఉన్న దరఖాస్తులను కేటగిరీ-2లో, రూ.లక్ష నుంచి రూ.2లక్షల మధ్య ఉన్న దరఖాస్తులు కేటగిరీ-3లో,రూ.2లక్షల నుంచి రూ.4లక్షల మధ్య ఉన్న దరఖాస్తులను కేటగిరీ-4లో చేర్చారు. కేటగిరీ-1 కింద వందశాతం రాయితీతో ప్రభుత్వం రూ.50వేల రుణం మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఈ కేటగిరీకి 39,401 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. కేటగిరీ-2లో 93,233 దరఖాస్తులు,కేటగిరీ-3లో 2,49,434 దరఖాస్తులు, కేటగిరీ-4లో ఏకంగా 12,41,696 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం దరఖాస్తుల్లో 75శాతం నాలుగో కేటగిరీ కిందనే దరఖాస్తు చేయడం గమనార్హం. ఎందుకంటే రూ.4లక్షల విలువైన యూనిట్ విలువలో 70శాతం రాయితీతో దాదాపు రూ.28లక్షల వరకు రాయితీ వచ్చే అవకాశం ఉంది.




దీంతో ఎక్కువ మంది కేటగిరీ-4నే ఎంచుకున్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు రాయితీపై ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కూడా ప్రభుత్వం ఇవ్వనుంది. ఈ పథకం కింద అర్హత పొందిన వారికి రెండు దఫాలుగా వారి అకౌంట్లలో నగదు జమ కానుంది. తొలుత సగ%శ్రీ%భాగం యూనిట్లు కొనుగోలు చేసే సమయంలో,మిగిలిన సగభాగం యూనిట్లు కొనుగోలు చేసిన తరువాత అందజేయనున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చిత్రాలు,విచిత్రాలు కామన్...

# కానీ ఈ స్టోరీ అంతకుమించి..!

మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 18:** తెలంగాణలో రాజకీయాలు మామూలుగా ఉండవు పదవుల కోసం,పనుల కోసం ఎక్కడికైనా వెళతారు. అందులోనూ ప్రభుత్వంలో ఉంది కాంగ్రెస్ పార్టీ. ఇక కాంగ్రెస్లో ఇంటర్నల్ రాజకీయాల గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఎవరెవరికి హై కమాండ్ నేతలతో ఎలాంటి పరిచయాలు ఉంటాయో చెప్పలేము. అప్పటివరకు పెద్దగా పరిచయం లేని వ్యక్తులు అకస్మాత్తుగా తెరపైకి వస్తారు. సడన్‌గా పెద్ద పెద్ద పదవులు వచ్చి పడతాయి. ఇలాంటి చిత్రాలు విచిత్రాలు ఇన్నేళ్ల కాంగ్రెస్ పార్టీలో చాలా చూశాం.

**కానీ ఈ స్టోరీ అంతకుమించి..!**

తెలంగాణ కేబినెట్‌లో ఆ ఎమ్మెల్యేకు స్థానం కల్పించండి అంటూ అమెరికా మాజీ వైస్ ప్రెసిడెంట్ కమలా హరిస్ లేఖ రాయడం సంచలనంగా మారింది. ఆలస్యంగా బయటకు వచ్చిన విషయం ఇది. అమెరికాలో ఎన్నికలకు ముందు భారత సంతతి కలిగిన కమల హారీష్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఇక తెలంగాణలో మా జిల్లాకు మంత్రి పదవి రాలేదు అంటూ తనకు కచ్చితంగా కేబినెట్లో చోటు దక్కాలని అడుగుతున్నారు ఒక నేత. ఈమధ్య అసెంబ్లీలో కూడా మాట్లాడుతూ,అవసరమైతే నేను రాజీనామా చేస్తానని హైకమాండ్‌కు వార్నింగ్ ఇచ్చినంత పనైంది. అంతేకాదు మంత్రి పదవి ఇవ్వడం ఇష్టం లేకపోతే, నా నియోజకవర్గంలో ఇంకొకరిని నిలబెట్టి గెలిపించి వారికైనా ఇవ్వండి అంటూ చెప్పిన ఆ ఎమ్మెల్యే తరపునని కమల హరిస్ లేఖ రాశారట. హైదరాబాద్ అనుకుని ఉన్న ఆ జిల్లాకు సంబంధించిన ఆ ఎమ్మెల్యే అసలు అమెరికా ఉపాధ్యక్షులు వరకు వెళ్లి



పైరవి ఎలా చేయించుకున్నారు అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సరే ఆమె లేఖ రాశారు పాపం అయినా ఎమ్మెల్యేకు ఇంకా మంత్రి పదవి మాత్రం దక్కడం లేదు. ఇందులో అసలు ట్విస్ట్ అంటే అసలు నిజంగానే కమల హరిస్ లేఖ రాశారా లేక అది ఫేక్ లెటర్ అని రాహుల్ గాంధీ కార్యాలయం పక్కన పెట్టిందా,ఆయన ప్రత్యర్థులు ఎవరైనా కావాలని ఇదంతా చేస్తున్నారా,ఇలాంటి అనేక అనుమానాలు కూడా ఉన్నాయి. సదరు ఎమ్మెల్యే మాత్రం నేను గత ఐదేళ్లుగా అసలు అమెరికాకే పోలేదు. నాకు హైకమాండ్‌తో మంచి పరిచయం ఉంది నేను అక్కడి నుంచి పైర్ అవి చేయించుకోవాల్సిన అవసరం లేదు అంటున్నారు. మరి లేక ఎవరు రాసినట్లు,ఎవరు ఆకతాయి చేసిన పనా? లేక ప్రత్యర్థులు చేసిన వ్యవహారమా? అదంతా పక్కన పెడితే అమెరికా నుంచి తెలంగాణ మంత్రి పదవి కోసం లేఖ అనేది పొలిటికల్ సర్కిల్‌లో మాంచి డిస్కషన్ నడుస్తుంది.

# ట్రంప్ దూకుడుకు కళ్లెం పడేనా..!



అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వానికి వ్యతిరేకంగా అమెరికా వ్యాప్తంగా నిరసనలు భగ్గుమన్నాయి. మొత్తం 50 రాష్ట్రాల్లోని అనేక ప్రధాన నగరాల్లో ప్రజలు భారీ సంఖ్యలో ఉద్యమించారు. 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో ర్యాలీలు నిర్వహించి, ట్రంప్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతిపక్షానికి ఇది అతిపెద్ద నిరసన ప్రదర్శనగా మారింది. టారిఫ్ పేరుతో ప్రపంచ దేశాలను ట్రంప్ భయపెడుతున్న విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ చర్యల వల్ల అమెరికాకి కూడా భారీ నష్టం వాటిల్లుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకునే ప్రమాదం కనిపిస్తోంది. ఇందుకు నిరసనగా పౌరహక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్జీబీటీక్యూ మద్దతుదారులు, అనుభవజ్ఞులు, ఎన్నికల సంస్కరణ కార్యకర్తలు సహా 150కి పైగా సంస్థల మద్దతుతో మొత్తం 50 రాష్ట్రా ల్లోని 1,200ప్రాంతాల్లో ఈ హ్యాండ్స్ ఆఫ్ ర్యాలీలు జరిగాయి. అనేక చోట్ల ఇసుకేస్తే రాలనంత జనం కనిపించారు. కాగా నిరసనకారులు శాంతియుత ఆందోళనలు చేపట్టడంతో ఎలాంటి అరెస్టు జరగలేదు. ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు, వలసలు, ఆర్థిక వ్యవస్థ, మానవ హక్కులు వంటి అంశాలపై డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్క్‌ను విమర్శించడానికి నేషనల్ మాల్ అండ్ మిడ్టౌన్ మానహట్టన్ నుంచి బోస్టన్ కామన్, వివిధ రాష్ట్ర క్యాపిటల్స్ వరకు వేలాది మంది నిరసనకారులు అమెరికా అంతటా గుమిగూడారు. సియాటెల్లో నగరంలోని ప్రఖ్యాత స్పేస్ నీడిల్ సమీపంలో నిరసనకారులు "నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడండి" అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ట్రంప్ సలహాదారు, టెస్లా, స్పేస్ఎక్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ కొత్తగా ఏర్పాటైన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డీఓజీ) చీఫ్గా ప్రభుత్వ ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నారు. తన పని పన్ను చెల్లింపుదారులకు కోట్లాది రూపాయలు ఆదా చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆయన చర్యలతో చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇది చర్చకు దారితీ సింది. నేషనల్ మాల్ ర్యాలీలో హ్యూమన్ రైట్స్ క్యాంపెయిన్ అధ్యక్షుడు కెల్లీ రాబిన్సన్ ఎల్జీబీటీక్యూ కమ్యూనిటీ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. కాంగ్రెస్కు చెందిన పలువురు డెమొక్రటిక్ సభ్యులు కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు."మనం చూస్తున్న దాడులు కేవలం రాజకీయమైనవి కావు - అవి వ్యక్తిగతమైనవి. వారు మా పుస్తకాలను నిషేధించడానికి, హెచ్ఐవి నివారణ నిధులను తగ్గించడానికి, మా వైద్యులు, మా ఉపాధ్యాయులు, మా కుటుంబాలు, మా జీవితాలను నేరపూరితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు," అని కెల్లీ రాబిన్సన్ అన్నారు.లో నిరసనకారులు "ప్రజాస్వామ్యాన్ని నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)", "సామాజిక భద్రత నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)," వంటి బోర్డులను ప్రదర్శించారు. కొలంబస్లోని స్టేట్ హౌస్లో గుమిగూడిన వందలాది మందిలో ఒహాయోలోని డెలావేర్ కౌంటీకి చెందిన 66 ఏళ్ల రిటైర్డ్ రోజర్ బ్రూమ్ కూడా ఉన్నాడు. తాను ఒకప్పుడు రీగన్ రిపబ్లికన్గా గుర్తింపు తెచ్చుకున్నానని, కానీ ఆ తర్వాత ట్రంప్ పట్ల విరక్తి చెందానని చెప్పారు."ఆయన ఈ దేశాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నారు. ఇది కేవలం ఫిర్యాదుల పరిపాలన మాత్రమే," అని బ్రూమ్ అన్నారు. న్యూయార్క్ పెయింటర్ ఫైనా కెస్నర్ (43) మాన్హాటన్ నడిబొడ్డున కవాతు చేస్తున్న ఒక గుంపులో చేరి నిరసన తెలిపారు. "నేను చాలా కోపంగా ఉన్నాను. తెల్లజాతి రేపిస్టుల గుంపు మన దేశాన్ని శాసిస్తోంది. అది సరైనది కాదు," అని అన్నారు. ఫ్లోరిడాలోని జూపిటర్లో జరుగుతున్న సీనియర్ క్లబ్ చాంపియన్షిప్లో డొనాల్డ్ ట్రంప్ పాల్గొనగా పామ్ బీచ్ గార్డెన్స్లో వందలాది మంది నిరసనకారులు గుమిగూడి నిరసనలు తెలిపారు. అధ్యక్షుడు ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉంది: అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత, మెడికేర్ను ఆయన ఎల్లప్పుడూ పరిరక్షిస్తారు. ఇంతలో, డెమొక్రాట్ల వైఖరి అక్రమ విదేశీయులకు సామాజిక భద్రత, మెడికేర్ ప్రయోజనాలను ఇస్తోంది.

## గంభీరావు పేటలో పేకాట స్థావరంపై దాడి



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై ప్రేమానందం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండల కేంద్రానికి చెందిన లింగారెడ్డి గారి సంతోష్ ఇంట్లో పేకాట ఆడుతున్నారని న మ్మకమైన సమాచారం మేరకు తన సిబ్బందితో వెళ్లి చూ డగా గంభీరావుపేట గ్రామానికి చెందిన లింగారెడ్డి సంతోష్, గుడ్ల స్వామి మరియు బోడన్నగారి సురేష్ ముగ్గురు పేకాట ఆడుతున్నారు. వీరి వద్దనుండి 2700 నగదుతో పాటు రెండు ఫోన్లు స్వాధీన పరుచుకొని వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ప్రేమానందం తెలిపారు

## అవంతిపురం మార్కెట్ ను సబ్ సందర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,సబ్ కలెక్టర్



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 17:** మిర్యాలగూడ మండలం అవంతిపురం మార్కెట్ యార్డు సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సబ్ కలెక్టర్,అమిత్ నారాయణ మార్కెట్ యార్డు లోని ఐకెపి సెంటర్,మార్కెట్ పరిసరాలు సందర్శించి రైతులతో కలిసి మాట్లాడి ధాన్యం పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్‌కి వచ్చిన రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతిఒక్కరికి సహకరించాలని సూచించారు. మార్కెట్‌లో నూతన గోదామ్ లు ఏర్పాటు పై చర్చించారు. శనివారం, మంగళవారం నిర్వహించే సంతకి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# లెబనాన్‌పై దాడులు

## మానవ హక్కుల ఉల్లంఘనే..!

ఐరాస: లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడమేనని ఐరాస శరణార్థుల హైకమిషనర్ ఫిలిప్పో గ్రాండి వ్యాఖ్యానించారు. సాధారణ పౌరులను చంపడంతో పాటు మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబు దాడులతో లెబనాన్‌పై విరుచుకుపడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన లెబనాన్ మీడియాతో మాట్లాడారు. ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడంతో పాటు మానవతా కార్యకలాపాలను ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ఇరాన్ మద్దతు గల హిజ్బుల్లా లక్ష్యంగా పేర్కొంటూ ఇజ్రాయిల్ చేపడుతున్న వైమానిక, భూతల దాడులతో లెబనాన్‌లో సుమారు 12 లక్షల మంది నిరాశ్రయులయ్యారని అన్నారు. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉన్న అన్ని దేశాలతో పాటు, సాయం అందిస్తున్నవారు ఈ రోజు గాజాలో, లెబనాన్‌లో జరుగుతున్న మారణహోమాన్ని అపాలని అన్నారు. లెబనాన్‌లో వివిధ ప్రదేశాలలో ప్రభావితమైన ఆరోగ్య సదుపాయాలతో పాటు మానవ హక్కుల తీవ్రమైన ఉల్లంఘనల గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తనకు వివరించిందని గ్రాండి తెలిపారు. పౌరుల నివాసాలపై దాడులు కూడా ఉల్లంఘనలేనని అన్నారు. దాడులతో 2,20,000 మంది సిరియా మీదుగా లెబనాన్ సరిహద్దు దాటారని, వీరిలో 70 శాతం మంది సిరియన్లు, 30 శాతం మంది లెబనాన్ వాసులు ఉన్నారని అన్నారు. అయితే ఇవి ప్రాథమిక అంచనా మాత్రమేనని చెప్పారు. గత సిరియా ప్రధాన సరిహద్దు మస్నాపై ఇజ్రాయిల్ దాడులతో విరుచుకుపడిందని, అయితే ప్రజల వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. తిరిగి తమ నివాసాలకు చేరుకుంటున్న సిరియన్లకు తగిన భద్రత, కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఇప్పుడు సిరియా ప్రభుత్వంపై ఉందని అన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ఇరాన్ మరింత ఆజ్యం పోస్తుందా? అందులో భాగంగానే తాజాగా అణు పరీక్షలు నిర్వహించిందా? రాత్రి ఇరాన్, ఇజ్రాయెల్ భూభాగాల్లో దాదాపు ఒకే సమయంలో భూకంపం సంభవించడం ఈ అనుమానాలకు మరింత తావిస్తోంది. స్థానిక కాలమాన ప్రకారం రాత్రి 10.45 నిమిషాలకు ఇరాన్ లోని అరదాన్ నగర సమీపంలో సంభవించిన భూకంపం తీవ్రత 4.5గా నమోదు అయ్యింది. అక్కడికి 110కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇరాన్ రాజధాని టెహ్రాన్ లో కూడా ఈ ప్రకంపనలు వచ్చాయని అమెరిక భౌతిక సర్వే విభాగం ధ్రువీ కరించింది. తర్వాత కొద్ది నిమిషాలకు ఇజ్రాయెల్ లోనూ భూ ప్రకంపనలు వచ్చాయి.

# పారిశుధ్య కార్మికుల బతుకులు మార్చలేరా..?



'దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎంత ప్రధానమో, ప్రజా శ్రేయస్సుకు శుభ్రతతో కూడిన పారిశుధ్యం అంతే ప్రాణ ప్రధానం' అని వందేళ్ల క్రితమే గాంధీ పిలుపునిచ్చారు. అంతేకాదు! ఇంట్లోని మరుగుదొడ్డి, వంటగది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నొక్కి చెప్పారు. పారిశుధ్య (సఫాయి) కార్మికులు కోడి కూతకు ముందే అపరిశుభ్ర పరిసరాలను, దుర్గంధమయమైన కాలనీలను శుభ్రపరిస్తేనే కదా! ఉదయానికల్లా అందమైన రోడ్లు, వాడలు, కూడళ్లు శుభ్రంగా కళకళలాడేది? వారి సేవలు అనన్య సామాన్యం. పాలకులు మారినా వారి జీవితాల్లో మార్పు లేదు. ఇళ్లూ వాకిళ్లతో పాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాల పరిశుభ్రత పైనే ప్రజారోగ్యం ఆధారపడి ఉంటుంది. స్వతంత్ర భారతంలో 1981 నాటికి ఒక్క శాతం గ్రామీణ కుటుంబాలకే పారిశుధ్య సదు పాయాలు అందుబాటులో ఉండేవి. 1986లో గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం ప్రారంభించారు. 1999లో సంపూర్ణ పారిశుధ్య ఉద్యమంగా మారింది. 2012 నాటికి పారిశుధ్య వసతులున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య 32.7 శాతానికి చేరింది. ఈ నత్తనడక ప్రగతిని వేగవంతం చేయడానికి 2014 అక్టోబర్ 2న, "స్వచ్ఛ భారత్" ప్రారంభిస్తున్నా మన్నారు నాటి, నేటి ప్రధాని మోడీ. పారిశుధ్య పనులు, మరుగుదొడ్ల నిర్మాణంలో, వాడకంలో కొంత మేరకు చైతన్యం వచ్చినప్పటికీ, దేశంలో ఇంకా అనేక ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన సమస్యలు తీరనే లేదు. ప్రచారార్భాటమే ఎక్కువగా కనిపించింది. "స్వచ్ఛ భారత్" కింద జరుగుతున్న నిర్మాణాల నాణ్యతపై పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈ మధ్యనే అసంతృప్తిని వ్యక్తపరిచింది. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్ల వాడకం తగ్గుతున్నదని ప్రపంచ బ్యాంక్ అధ్యయనం నిరుడు పేర్కొంది. అంటే స్వచ్ఛ భారత్ లక్ష్యాలు ఇంకా సంపూర్ణంగా సాధించలేదనేది వాస్తవం. కానీ మన ప్రధానమంత్రి మాత్రం ఈ ఉద్యమం విజయవంతం అయిందని చెప్పుకుంటున్నారు. స్వచ్ఛ భారత్‌కు పదేళ్లు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో పిల్లలతోపాటు చీపురు పట్టి ఊడుస్తూ ఇదే చెప్పుకొచ్చారు. ఈ 'విజయం'లో ప్రధాన భూమిక పోషించిన పారిశుధ్య కార్మికుల మురికి జీవితాల్లో వెలుగులు నింపలేదనేది వాస్తవం. నగరాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ సైట్లకు చేరుస్తున్నారు. ఇలా గుట్టలు గుట్టలుగా పోగయ్యే చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయాలన్న ఆశయాలు నెరవేరడం లేదు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా సుమారు 15 వేల ఎకరాల్లో విస్తరించిన 2411 డంపింగ్ సైట్లను శుభ్రం చేయాలి. దేశవ్యాప్తంగా పలు పట్టణాల్లో చెత్త సేకరణ, విభజన జరిగినప్పటికీ పునశ్శుద్ధి చేయడంలో పాలకుల చిత్తశుద్ధి లోపిస్తున్నది. మరోవైపు పారిశుధ్య కార్మికుల ఆర్థిక పరిస్థితి మారడం లేదు. తరతరాలుగా కొన్ని అట్టడుగు, అణగారిన సామాజిక వర్గాల వారే ఈ పనులను చేస్తున్నారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వానంగా ఉన్నాయి. 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని దేశ ప్రజలంతా ఆదమరిచి నిద్రపోతున్న వేళ వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాలలోని చెత్తలను, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య (సఫాయి) కార్మికుల మురికి బతుకల్లో వెలుగులు రాలేదు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో, మహా నగరాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారే 92 శాతానికి పైగా ఉన్నారు. మురుగు నీటి కాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే సఫాయి కార్మికుల్లో అధిక భాగం వారే ఉన్నారు. మన దేశంలోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వం సేకరించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యు.టి) నుంచి 3 వేలకు పైగా పట్టణ, నగరపాలక సంస్థల్లో ఉన్న కార్మికుల్లో 91.9 శాతం ఎస్.సి, ఎస్.టి, ఒ.బి.సి ల నుంచే ఉన్నారు. వీరిలో ఎస్.సి వర్గం నుంచి అధికంగా 68.9 శాతం ఉండగా, 14.7 శాతం ఒ.బి.సి లు, 8.3శాతం ఎస్.టి లు ఉన్నారు. 8 శాతం జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు. దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలను, పార్లమెంటులో ప్రభుత్వం వెల్లడించింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## బోరు బావిని వేయించిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 18, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ –ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సహకారంతో బాలికల విద్యాలయం హబ్ లో నీటి సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక నిధులతో రెండు బోర్లు వేయించారు. రెండు చోట్ల కూడా నీల్లు బాగా రావడంతో అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు సీనియర్ జర్నలిస్ట్ బాబు రావు



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 రాయికోడ్ మండల కేంద్రంలో శ్రీ వీరభద్రేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం నాయకులు బాబురావు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరభద్రేశ్వర స్వామి వారికి పత్రిక పూజలు నిర్వహించి అనంతరం కార్యక్రమంలోని అనంతరం బీరప్ప దేవస్థానం కథ వివిధ మండలాలలో రాష్ట్రాలు నుంచి ప్రజలు పాల్గొంటారని తెలిపారు

## కొల్చారంలో ఉద్రిక్త పరిస్థితులు



తెలంగాణ పత్రిక/ కొల్చారం/ మండల కేంద్రంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో వివాదం చోటుచేసుకుంది. అదే చోట ఈరోజు శివాజీ విగ్రహం పెట్టేందుకు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య వివాదం చోటుచేసుకుంది. వెంటనే స్పందించిన ఎస్సై మహమ్మద్ గౌస్ ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసు బలగాలను మోహరించారు. విషయం తెలుసుకున్న డి.ఎస్.పి ప్రసన్నకుమార్, సీఐ రాజశేఖర్ రెడ్డి గ్రామానికి చేరుకుని వివాదాస్పద అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఎక్కడైనా విగ్రహాలు ఏర్పాటు చేయాలనుకుంటే మొదట ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాలని సూచించారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే లా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18 న్యూస్ ప్రతినిధి. సోషల్ మీడియాలో విదేశాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియా పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ హెచ్చరించారు. సంగారెడ్డిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ఒకరి మనోభావాలను దెబ్బతీయకుండా మరొకరు గౌరవించాలని వారు తెలి పారు. మరొకరి మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెడితే హిస్టరీ సీట్ ఓపెన్ చేస్తామని పేర్కొన్నారు. ప్రజలందరూ కలిసిమెలిసి సుఖ సంతోషాల తో ఉండాలని తమ యొక్క ధ్యేయమని ఆయన సూచించారు. జిల్లాలో ఎక్కడైనా రెచ్చగొట్టే వార్తలు గాని రెచ్చగొట్టే మాటలు మాట్లాడిన వారి యొక్క ఈస్టర్ సీట్ ఓపెన్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరూ చిన్న పెద్ద అని తేడా లేకుండా మనోభావాలు దెబ్బతీయకుండా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన సూచించారు.

## నిర్మించారు వదిలేశారు

గుండాల తెలంగాణ పత్రిక: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని ఆయా గ్రామాల్లో నీటి తోట్లను వేల రూపాయలు వెచ్చించి2017-18లో మూగజీవాలకు దాహార్తిని తీర్చేందుకు నిర్మించారు. నిర్మించిన తొట్లను నిరుపయోగంగా వదిలేశారు. నిరుపయోగంగా ఉన్న తొట్లలో చెత్తాచెదారం తో నిండి ఉన్నాయి. వాటిలో నీటిని నింపి వాడకంలోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు

వెంకటాపురం( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 18 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టీబీఏఎస్ మండల కార్యాలయం నందు ఆదివాసి కుల పెద్ద వాసం లక్ష్మయ్య మరియు మహిళా నాయకులు కొబ్బరికాయలు కొట్టి నారు అనంతరం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పూనేం రామచంద్ర రావు టి బి ఏ ఎస్ సంఘం జెండాను ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ ఆదివాసి ఉద్యమ కార్యకర్తలకు నాయకులకు శ్రేయోభిలాషులకు టీబీఏఎస్ మొదటి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు నిరంతరం ఆదివాసి యువత ఆదివాసీల సమస్యలపై అలుపెరగని పోరాటం చేయాల నీ ఆయన యువతకు పిలుపునిచ్చారు అలాగే భవిష్యత్తులో భూమిపుత్ర ఆదివాసి సంఘం మరిన్ని విజయాలు చేకూర్చాలని ఆయన అన్నారు. అందుకు కార్యకర్తలు సంసిద్ధులై. సంఘ బాధ్యతలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో సిద్ధంగా ఉండాలని ఆయన తెలియజేశారు ఆదివాసి హక్కులు చట్టాల పరిరక్షణకు భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేయనున్నట్లు



ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూనెం మునేశ్వరరావు, ములుగు జిల్లా కన్వీనర్ తాటి లక్ష్మణ్, వెంకటాపురం మండల అధ్యక్షులు పొడెం రాజేష్,వాజేడు మండల అధ్యక్షులు ఇరుపలక్ష్మి,సోలం స్వరూప, పూనెం ఉషారాణి, తాటి సుశీల,పూనెం పవన్ కుమార్, పూనెం నాగరాజ్, కోరం ప్రసాద్ ఉండం రామచంద్ర ప్రసాద్,తాటి శ్రీనాథ్,చెరుకుల భాను ప్రసాద్, మడకం గణేష్,గుర్రం సాయి, కోరం సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలకు తూట్లు

## అధికారుల చేతి వటానికి ఏజెన్సీ చట్టాలు నిర్వీర్యం

### - జిపిస్పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18ఏజెన్సీ ప్రాంతచట్టాల, నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ దందాలు పెచ్చుమీరుతున్నా అధికారులు దిక్కులు చూస్తున్నారని,గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మండిపడ్డారు. గొండ్వానా సంక్షేమ పరిషత్ సంఘా ముఖ్య కార్యకర్తల సమావేశంలో చర్ల మండలం జిపిస్పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ అధ్యక్షతన ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో ఎల్.టి.ఆర్ 1/70, కళ్లుగప్పేందుకు గిరిజనేతరులు ప్రభుత్వ భూములను కోట్లాది రూపాయలతో కొనుగోలు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపార దందా సాగిస్తున్న తీరు చర్చనీయాంశమైంది అన్నారు.మండలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములు గిరిజనేతరులు రియల్ ఎస్టేట్ దందా యథేచ్ఛగా కొనసాగిస్తూ. భారీఎత్తున భవన సముదాయాలు నిర్మిస్తున్నా,అధికార యంత్రాంగం మాత్రం మొక్కుబడి చర్యలకే పరిమితమవుతున్నాయని, ఏజెన్సీ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు పూను కోవడంలేదని ఆయన ఆరోపించారు.అధికారులు చేతివాటానికి అలవాటు పడి ఏజెన్సీ చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి సైతం అనుమతులు లేని భవనాలకు నోటీసులకు ఇవ్వడం తప్ప చర్యలు తీసుకోవడం లేదని పూనెం ప్రతాప్ అన్నారు.రెవిన్యూ అధికారులు ఎన్టీఆర్



1/70 చట్టాలను ఆదివాసుల పైనే ప్రయోగిస్తూ గిరిజనేతరుకు వెసులుబాటు కల్పిస్తున్నారని మండిపడ్డారు.వెంకటాపురం మండల కేంద్రంలో ఎల్.టి.ఆర్,1/59,1/70 చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులు అనేక అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఇంతవరకు ఒక్క ఎన్టీఆర్ కేసులు కూడా నమోదు చేయకుండా అధికారులు యంత్రాంగం దిక్కులు చూస్తున్నార అని ప్రశ్నించారు.అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలపై ఎల్టిఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో త్వరలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం అవుతోంది అధికారులను హెచ్చరించారు ఈ సమావేశంలో ఇర్ప అరుణ్, కుమార్,కోరం బన్నీ,పూనెం రవి కిరణ్, ఇర్పా అశోక్,సాయి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం నుంచి ఆర్థిక తోడ్పాటు హర్షణీయం సిఎంఆర్ఎఫ్ మంజూరీపై ప్రభుత్వం పునసమీక్షించాలి

### - ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు-256 మందికి లబ్దిదారులకు రూ.1.56కోట్ల విలువేంచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం టౌన్ ఏపిల్ 17 ( తెలంగాణ పత్రిక) అత్యవసర పరిస్థితిలో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యంచేయించుకొని ఆర్థికంగా నష్టపోయిన పేదలకు అదేవిదంగా ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేసి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందించడం హర్షణీయమని, పేద కుటుంబాలకు ఈ పథకాలు భరోసా కల్పిస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 170 మంది లబ్దిదారులకు చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 69.50లక్షల విలువ చేసే చుక్కులను అదేవిదంగా 86 మంది కల్యాణ లక్ష్మి–షాదిముబారక్ పథకంలో మంజూరైన రూ.86.86లక్షల విలువైన చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం మంజూరు మరింత వేగవంతం చేయాలనీ, రూ.60వేల సీలింగ్ విధానాన్ని రద్దు చేసి పూర్తి ఖర్చులను లబ్దిదారులకు అందించాలన్నారు. ఆడబిడ్డలకు వివాహం చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదకుటుంబాలని కల్యాణ లక్ష్మి–షాదిముబారక్ పథకం ఆసరాగా నిలుస్తోందని, ఈ పథకం అమలులో సాంకేతిక లోపాలను సరిచేసి ధరఖాస్తుదారులందరికి అందించాలని, ఎన్నికల హామీని పూర్తి స్థాయిలో అమలు చేసి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ప్రభుత్వానికి



సూచించారు. ప్రభుత్వం నుంచి అర్థక సాయంపొందిన లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, కొత్తగూడెం డిప్యూటీ తహసీల్దార్ అంజద్, మున్సిపల్ కమిషనర్ సుజాత, పిఏ సురేష్, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, వంగ వెంకట్, జి.వీరస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, ఎస్ కె ఫహీమ్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మునిగడప పద్మ, రమణమూర్తి, లగడపాటి రమేష్, మిర్యాల రాము, రాంబాబు, ఖయూమ్, శ్రావణ్, అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి చుట్టుపక్కల గ్రామాలకు కుంటలను చిన్న చెరువులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా సిపిఎం

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.: సంగారెడ్డి జిల్లా కందిమండలం నిరసనూరు శివారులోని తూముకుంట మరియు కర్మణికుంటలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు. గ్రామంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుంటలను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వ్యతిరేకించిన గ్రామస్తులపై కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు కుంటలను కాపాడేందుకు గ్రామస్తులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి సర్కారు హైడ్రాను తెచ్చింది ఎందుకని కుంటలను కబ్జా చేయడానికి కుంటలను కాపాడడానికా అని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ శివారులోని హైడ్రా ఉంటుందా మరి ఈ పదే ప్రాంతాలు అయినటువంటి కుంటలను ఖజ్జలు చేస్తుంటే కుంటలలో రోడ్లు వేస్తుంటే ఆ రోడ్ల వెంబడి పెద్ద పెద్ద రాళ్లను బ్లాస్టింగ్ చేస్తూ విలేజ్లో ఉన్నటువంటి గ్రామస్తులకు కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ఆయన హెచ్చరించారు. అధికారులకు అందరికీ తెలిసిన తెలివినట్టుగా నటిస్తూ గ్రామంలో ఎన్ని బ్లాస్టింగ్లు జరుగుతున్నాయి ప్రభుత్వానికి తెలియదా అని ఆయన ఆరోపించారు. తూము కుంట కర్మోనికుంటను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ఆయన డిమాండ్ చేశారు జిల్లాలో ఉన్నటువంటి జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్లు రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కుంటలను కాపాడవలసిన బాధ్యత గ్రామానికి చెందినటువంటి పెద్దలకు లేదా అని ఆయన డిమాండ్ చేశారు. ఎవరు ఎదురు మాట్లాడిన చంపుతామని నాయకులు ఉన్నారంటే వారి వెనుక రాజకీయ నాయకులు ఉన్నారా? ఏ రాజకీయ నాయకులు




ఉన్నారు అనేది తేలాలని ఆయన ఆరోపించారు. ఆ యొక్క గ్రామంలో ఈ యొక్క బ్లాస్టింగ్ వల్ల ఇద్దరు ముగ్గురు ప్రాణాలు కూడా పోవాల్సిన బాధ్యత రైతంగా లేకుండా బ్లాస్టింగ్ చేయడం వలన వారి ప్రాణాలు పోయాయని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కారు ప్రజా పాలన అని పెట్టి ప్రజలకు మేలు చేస్తున్నారా ఏం చేస్తున్నారా అని ప్రయత్నం లేనటువంటి ఈ గ్రామస్తులపై కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. పెద్దనూరు శివారులోని ధూమ్ కుంట కర్మనుకుంటాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి తప్పకుండా ఉండాలని ఆయన సూచించారు. ఎవరు బ్రదర్ లకు భయపడకుండా మేము సిపిఎం తరపున మరియు సిపిఐ తరపున గ్రామస్తులకు కలిసి ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

## "సంగారెడ్డి మెథడిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు





సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ పదనిది. సంగారెడ్డి పట్టణంలోని సాయి కృపా నగర్ లోని మెథడిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు గురించి పాస్టర్ వివరించారు క్రీస్తుపై పాడిన పాటలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈనెల 20వ తేదీన ఈస్టర్ కార్యక్రమం నిర్వహిస్తామని చర్చి నిర్వాహకులు తెలిపారు. గుడ్ ఫ్రైడే కు ఆ పేరు ఎలా వచ్చిందంటే. చాలామంది పండగల భావిస్తారు వాస్తవానికి గుడ్ ఫ్రైడే అంటే క్రైస్తవుల ప్రకారం మానవళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలను జీసస్ శిలువపై పణంగా పెట్టినాడని చెబుతారు. జీసస్ను సిలువపై వేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారం లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. ఏసుప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడే గా పిలుస్తారు. ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవుని తలుచుకుంటూ ప్రార్థన మందిరంలో గడుపుతారు. క్రైస్తవులందరూ గుడ్ ఫ్రైడే ఆరాధనలు ఒక పండగలా చేసుకుంటారని వారు తెలిపారు.

## అకాల వర్షాలతో...అన్న దాతలకు నష్టం



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్18(తెలంగాణ పత్రిక):అకాల వర్షాలతో అన్నదాతలకు తప్పని తిప్పలు శుక్రవారం దుబ్బాక మండలం రాజక్కపేట, మధిర గ్రామం ఎల్లాపూర్ లో సాయంత్రం గాలితో కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం అకాల వర్షం కురవడంతో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం వానతో తడిసి ముద్దయింది. అయోమయంలో అన్నదాతలు.

## చలో వరంగల్ బహిరంగ సభ పోస్టర్ను ఆవిష్కరించిన కౌడిపల్లి బారసా పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్



నర్సాపూర్ ప్రతినిధి ఏప్రిల్:18( తెలంగాణ దినపత్రిక )ఏప్రిల్ 27 చలో వరంగల్ బహిరంగ సభ పోస్టర్ను ఆవిష్కరించిన కౌడిపల్లి బారసా పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ 25 సిల్వర్ జూబ్లీ సందర్భంగా కౌడిపల్లి మండలంలోని గ్రామాల నుండి బారాస నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తుగా పాల్గొనాలని కోరుకున్నారు తాజా మాజీ ఎంపీపీ రాజు నాయక్ తాజా మాజీ జడ్పీటీసీ అమర్ సింగ్ తాజా మాజీ సర్పంచ్లు ఎల్లమయ్య కాంతారావు శ్యాంసుందర్ తాజా మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్ సాయ గౌడ్ కొండల్ రెడ్డి పూల నవీన్ సుధాకర్ మల్లేశం ఆంజనేయులు రవి సాగర్ మరియు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుధ్యం

### - మురుగు పారదు.... కంపు వదలదు..

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18, (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎలకుర్తి శేరిపల్లి గ్రామాల్లో మురుగు అస్తవ్యస్తంగా త యారైంది. కాలువల్లో మురుగు నీరు పారకుండా చెత్తా చెదారం పేరుకుపోవడంతో దోమలకు ఆవాస కేంద్రాలుగా మారాయి.రోజుల తరబడి కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీనికి తోడు దోమల బెడద అధికంగా ఉన్నాయని, దోమకాటుకు ఎప్పుడు ఏ రోగం సోకుతుం దోనని గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సమస్యను పరిష్కరించాలని గ్రామ అధికారికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారి స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.



# అంబేద్కర్ విగ్రహానికి రక్షణ కల్పించాలి

**- ఇరువర్గాలను కూర్చోపెట్టి సమస్య సర్దుమణిగించాలి**

**- కేవీపీస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కడారి నాగరాజు**



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18, (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిరోజు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం తొలగించాలనే ఉదేశ్యంతో గ్రామంలో ఒకవర్గానికి చెందిన వారు అంబేద్కర్ విగ్రమం ముందు జెండా పాతడం జరిగిందని కేవీపీస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. ప్రపంచ మేధావులలో అంబేద్కర్ ఒకరని అతని విగ్రహాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్మిస్తుంటుంటే దేశంలో, రాష్టంలో అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు, రక్షణ శాఖ విఫలం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు అంబేద్కర్ జయంతులు వస్తే అందరూ నాయకులు వచ్చి ప్రగల్బాలు పలికిన అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చడంలో ఏ ఒక నాయకుడు ముందుకు రావట్లేదాను. మెదక్ జిల్లాలో అంబేద్కర్ విగ్రహంలు నిర్మించడం కంటే ఉన్న విగ్రహాలను ఎలా తొలగించాలనే అధికారులు చూస్తున్నారు తప్ప మరొకటి కనిపించడం లేదన్నారు. ఈ మధ్యకాలంలో జిల్లాలో అనేక సంఘటనలు జరుగుతున్న జిల్లా అధికారులు, రక్షణ శాఖలు అవగాహనా కల్పించడంలో విఫలం చెంధరణి గుర్తుచేశారు. అంబేద్కర్ జయంతి సందర్బంగా కొల్చారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే గ్రామంలో ఒకవర్గం ఉదేశ్యపూర్వకంగా అలార్లు సృష్టించాలని విగ్రహం ముందు కావాలనే అలార్లు సృష్టించాలని జెండాలు పాతరని మండిపడారు. ఒకవేళ అలార్లు సృష్టించే ఉదేశ్యం లేకుంటే విగ్రహం ఏర్పాటుకంటే ముందే జెండా పతేవరని గుర్తుచేశారు. రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల మహా నాయకుడు విగ్రహం ఏర్పాటు చేసేదాంట్లో అందరూ ఉత్సహంగా పాల్పంచుకోవాల్సింది పోయి ఉన్న విగ్రహం తొలగించే కుట్ర చేసే విధానం సరైనదికదాని గ్రామంలో ఇరు వర్గాల మధ్య అలార్లు సృష్టించే వ్యక్తులకు రక్షణ శాఖ అవగాహనా కల్పిస్తూ నిర్మించిన అంబేద్కర్ విగ్రహానికి రక్షణ కల్పించాలని కోరారు. ఇరు వర్గాల మధ్య సంఖ్యత కుదిరివరకు గ్రామంలో విగ్రహం వద్ద పోలీస్ పీకేటింగ్ ఏర్పాటు చేయాలనీ ఆయన కోరారు.

# బోర్లు బాగు చేయించండి.... సార్లు

**- ఉష్ణోగ్రతలు పెరుగుతున్న క్రమంలో... గృహ అవసరాల నీటి ఎద్దడి.- నిరూపయోగంగా రెండు మోటార్లు.-సుమారు 25 రోజులు గడుస్తున్న పట్టించుకోని పంచాయతీ అధికారి-బోర్లు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి :గ్రామ ప్రజలు**

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18, (తెలంగాణ పత్రిక) టేక్మాల్ మండలం ఎలకుర్తి పంచాయతీ శేరిపల్లి గ్రామం లోని హనుమాన్ మందిరం, మరియు ముదిరాజ్ గల్లీ కి సమీపంలో గల సింగల్ ఫేస్ మోటర్ లు చెడిపోయి త్రాగు, గృహ అవసరాల నీటికోసం నానా కష్టాలు పడుతున్నామని ఆయా గల్లీల్లోనీ ప్రజలు తెలిపారు. సుమారు 25 రోజులు గడుస్తున్నా సింగల్ ఫేస్ మోటర్ లను మారమ్మతులు చేయించకుండా నిర్లక్ష్యం గా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోటం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వేసవికాలం సందర్బంగా త్రాగు నీటి సమస్య రాకుండ చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా కలెక్టర్ఆదేశించిన...అవేమి పట్టనట్టు గా ఎలకుర్తి పంచయతి కార్యదర్శి వ్యవహారిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నా రు.నిరుపయోగంగా ఉన్న మోటర్ లను మరమ్మత్తులు పూర్తిచేసెల సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని నీటి సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు. భూగర్భ జలం పుష్కలంగా ఉండి ఎంతోమందికి నీటి సౌకర్యం కల్పిస్తున్న బోర్ మోటర్లను గ్రామ సెక్రటరీ పట్టించుకోకపోవడం పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యం అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ బోరు... స్వంత ట్యాంకుల్లోకి నీరుఎలకుర్తి పంచాయతీ లోని శేరిపల్లి గ్రామం లోని కొందరు పంచాయతీ బోర్ ను తమ స్వంత బోర్ అనే విదంగా దర్జాగా తమ ఇండ్ల పై ఏర్పాటు చేసుకున్న సింటేక్స్ ట్యాంకుల్లోకి నీళ్లను ఏదేచ్చగా ఎక్కించుకుంటు న్నారు. ఇదేంటని కొందరు ప్రశ్నిస్తే మీ బోరా.... మా ఇష్టం... మీరెంది మాకూ ప్రశ్నించడానికి...గ్రామ పంచాయతీ బోర్ నుండి ట్యాంకు ల్లోకి నీళ్లను ఎక్కించు కుంటు న్నాం... మీకేం అభ్యన్తరం... అంటూ అ గల్లీ ప్రజలపై కోపం తోఉగిపోతున్నారు. ట్యాం కుల్లోకి నీటిని ఎక్కించడంతో మోట ర్ పై అధిక భారం పడి స్టార్టర్పడవు తున్నాయనివిద్యుత్ ను అధికంగా వాడటమే కాకా గల్లీల్లోని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఈ తంతు సాగుతున్నా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడంపై పలు విమర్శలకు దారితిస్తున్నాయని గ్రామ ప్రజలు తెలిపారు.





## జహీరాబాద్ పార్లమెంట్ సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో కలిసి పాల్గొన్న సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 18( తెలంగాణ పత్రిక) గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి అధ్యక్షతన గురువారం రోజున జరిగిన జహీరాబాద్ పార్లమెంట్ సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ గారితో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు ఈ సమావేశంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో వేగం పెంచాలని "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొనాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్ గారు విశ్వనాథన్ గారు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారు మాజీ మంత్రి డా గీతా రెడ్డి గారు ఎమ్మెల్యేలు కంటెస్టింగ్ అభ్యర్థులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ తనను తాను తగ్గించుకొని దైవచింతన కలిగి ఉండాలి: రెవరెండ్ కాంతారావు



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18:(తెలంగాణ పత్రిక)సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల, దౌల్తాబాద్, కొన్యాల, ముచ్చర్ల, రెడ్డిపాలెం, తదితర గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా రెవరెండ్ బీ కాంతారావు, మాట్లాడుతూ 40 రోజులపాటు పవిత్రతతో ఉపవాస దీక్షలు చేపట్టి శుక్రవారం ఆలయంలో ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలపై వాక్యఉపదేశం చేయడం జరిగిందన్నారు. 1 తండ్రి విరేమి చేయుచున్నారో విరు ఎరుగరు గనుక వీరిని క్షమించ 2 నీవు నాతో కూడా పరదేశిలో ఉందువు 3 అమ్మ ఇదిగో నీ కుమారుడు 4 ఏలి ఏలిలామా సమక్త దేవా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి అని అర్థం 5 దప్పికొనుచున్నాననేను లేఖన భాగం నెరవేరినట్లు 6 సమాప్తమైనది చిరకను పుచ్చుకొని తలను వంచి ఆత్మను అప్పగించను 7 తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకుంటున్నాను ఏసుక్రీస్తు ఈ లోకానికి మానవ రూపంలో వచ్చి 33 సంవత్సరాలు అనేక అద్భుత కార్యములు చేసి లోక పాపపర్యార్థం సిలువ వేయబడి తన్ను తాను తగ్గించుకొనినట్లు ప్రతి మానవుడు ఇతరుల పట్ల ప్రేమ అభిమానం కలిగి ఒకరినొకరు గౌరవించుకుని ప్రేమ త్యాగం కరుణ చూపాలని వాక్య సందేశం చేశారు ఈ కార్యక్రమంలో పాస్తొరేట్ కమిటీ మెంబర్స్ పాముల భాస్కర్, ప్రభాకర్, లక్ష్మణ్ గూడెపు భాస్కర్, శంకర్ ప్రభాకర్, యాదగిరి, సాగర్, ఆశయ్య, వీరయ్య, మాధవ పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది



చిన్నకోదూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్.. చిన్నకోదూర్, ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక ): చిన్నకోదూరు మండల పరిధిలోని అల్లీపూర్ తన సొంత గ్రామంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరి కృష్ణ సహకారం తో చిన్నకోదూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ సిసి రోడ్ల నిర్మాణానికి గ్రామస్తుల తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు నాడు గాంధీ గారు కళలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాధించడమే కాంగ్రెస్ లక్ష్మనీ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో గ్రామాల అభివృద్దే లక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నరన్నారు. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంధబోయిన పరశురాం, అల్లిపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసం రాజు, ఉపాధ్యక్షులు మహంకాళి యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఇరుమల్ల ముత్యం, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లింగంపల్లి మహేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ధ్యగల భూమయ్య, నాయకులు పిల్లి బాబు, కోడేల నాగరాజ్, శానకొండ రాజు, మంకాళి మల్లేశం, కప్పర బాపురెడ్డి, గ్రామ పెద్ద మనషులు రాజిరెడ్డి, కొండయ్య, కరుణాకర్ రెడ్డి, గోవిందరం బాలయ్య, బాల్ రెడ్డి, రాజిరెడ్డి, మీసం రాములు, అడప రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో-వరంగల్ గోడ పత్రిక ఆవిష్కరణ



వనపర్తి జిల్లా పెబ్బేరు18 ఏప్రిల్ (తెలంగాణ పత్రిక)పెబ్బేరు మండల కేంద్రంలో మాజీ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం మండల అధ్యక్షులు వనం రాములు ఆధ్వర్యంలో ఛలో-వరంగల్ గోడ పత్రిక ఆవిష్కరణ అట్టహాసంగా జరిగింది. ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే రజతోత్సవ సన్నాహక సమావేశానికి రావాలని పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ పుట్టి 25సంవత్సరాలు అయిన సందర్భంగా వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. అలాగే 25 ఏళ్లలో 14 ఏళ్లు ఉద్యమ పార్టీగా 10 ఏళ్ళు అధికార పార్టీగా సంవత్సర కాలం ప్రతిపక్ష పార్టీ లో ఉన్నాం అని, 16 నెలల్లో రేవంత్ రెడ్డి పాలన ఇంత ఘోరంగా ఫెయిల్ అవుతుంది అని ఎద్దేవా చేసారు. బి ఆర్ ఎస్ అధినేత చెప్పిన హామీలకు తోకలు తగిలించి నువ్వు సీఎం అయ్యావని, ఎలాగంటే కల్యాణ లక్ష్మి లక్ష అంటే తులం బంగారం ఎక్కువ ఇస్తానని,రైతు బంధు 10,000 అంటే 15,000 అని దళిత బంధు 10 లక్షలు అంటే 12 లక్షలు అని చెప్పడం వల్ల జనాలు నీ మాయ మాటలు నమ్మి మోసపోయి, ఘోస పడుతున్నారని, తెలంగాణ రాక ముందు ముంబై కి వలసలు వెళ్లేవారని, బడుగు బలహీన వర్గాల ఇంట్లో పెళ్లిళ్లు చేయాలంటే దేశం గుంపులు ఎక్కేవారని, కాన్పులు చేయాలంటే ఎన్నో రకాల ఇబ్బందులు పడేవారని, తెలంగాణా వచ్చాక ముంబై కి బస్సు బందు అయ్యిందని, కల్యాణ లక్ష్మి ద్వారా గుంపులు బంధు అయ్యాయని, ఆర్ కె సి కిట్ ద్వారా ప్రతి ఆడపిల్ల తల్లిదండ్రులకు మెట్టినింటి బాధలు తప్పాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సత్య రెడ్డి పెద్దింటి వెంకటేష్ రాజశేఖర్ మాధవ రెడ్డి గుడిసె మొగులన్న కిషోర్ రెడ్డి సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ గిరి వీరస్వామి కొండల్ మన్యం పర్ష రామ్ నాగరాజు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బిసి పొలిటికల్

# జేపీసీ చైర్మన్ సుడిగాలి పర్యటన

**- శ్రీరంగాపూర్ మండలాన్ని అభివృద్ధి చేయండి - డిగ్రీ కళాశాల మరియు 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి- రంగనాయక స్వామి ఆలయానికి పర్యాటక శోభ కల్పించండి - రాష్ట్ర ప్రభుత్వానికి రాచాల విజ్ఞప్తి - మార్నింగ్ వాక్ లో ఉప్పెనలా తరలివచ్చిన జనం**



తెలంగాణ పత్రిక ప్రతినిధి శ్రీరంగాపూర్ మండల్ ఏప్రిల్ 18:అభివృద్ధికి నోచుకోని శ్రీరంగాపూర్ మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజలు ఉప్పెనలా తరలివచ్చారు. ఉదయం మండల కేంద్రానికి చేరుకున్న రాచాలకు నాయకులు డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, భగీరథ, వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, స్థానిక ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ గ్రామంలోని అన్ని వార్డులలో నడక సాగించి రంగనాయక స్వామి ఆలయంలో ముగించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ మండల కార్యాలయాలు లేక ప్రజలు, ఉద్యో గులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వాటిని నిర్మించాలన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు. రంగ సముద్రం కట్ట కింద నివాసం ఉంటున్న ప్రజలు వర్షాకాలం భయంతో జీవిస్తున్నారని, ఊట నీరు ఇండ్లలోకి రావటంతో ఇండ్లు మెత్తబడి కూలిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి మరోచోట పునరావాసం కల్పించి ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని లేనిపక్షంలో కనీసం బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. వందల ఏళ్ల చరిత్ర.. సంస్థానాదీశుల కాలంనాటి ఆలయాలకు పర్యాటక శోభ ప్రతిపాదనలకే పరిమితమవుతోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం అభివృద్ధి, టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించి, ఈప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాయకులు పాండురంగ యాదవ్, వివి గౌడ్, రాఘవేందర్, మహీందర్ నాయుడు, దేవర శివ, గుంటి రవి, రాజేష్, రవి నాయుడు, బీసన్న, సుమన్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి భవిష్యత్తు సున్నా

## -మోసపు మాటలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్

**- 27న,వరంగల్ సభ విజయవంతం చేయాలి- గ్రామ గ్రామాన పార్టీ జెండా ఎగరవేయాలి- స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ దే గెలుపు- రాజపేట సమావేశంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18 ఈనెల 27వ తేదీన వరంగల్ సమీపంలో జరిగే టిఆర్ఎస్ 25వ, పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు ఆలేరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో టిఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. శుక్రవారం రాజాపేట చెలిమిడి ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గొంగిడి సునీత హాజరై మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి రాష్ట్రంలో సున్నా సీట్లు దక్కనున్నాయని, అబద్ధాల మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రేవంత్ సర్కార్ అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల ప్రజల చిత్కారాలను ఎదుర్కొంటున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ పార్టీ తిరుగులేని స్థానాలు దక్కించుకుంటాయని అన్నారు, తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడంపై గొంగిడి సునీత ఆగ్రహానికి లోనై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కన్నతల్లిని మారుస్తాడా అని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిని పక్కకు పెట్టి ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. నీళ్లు నిధులు నియామకాలు గూర్చి టిఆర్ఎస్ పోరాటం చేస్తూ తెలంగాణ సాధించుకోగా, నిర్లక్ష్యం నిరసనలు నిర్బంధాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించారు. పరిస్థితులను అర్థం చేసుకొని వరంగల్ సభకు మహిళలు వచ్చేందుకు ప్రోత్సహించకూడదని, స్వచ్ఛందంగా వస్తే ఆహ్వానించాలని సునీత కోరారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్, యువజన విభాగము అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్ మర్ల నాగరాజు, కొమ్ము పాండు, పంబ కర్ణాకర్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మోలుగు సోమలింగం, కరీం, లక్ష్మణ్ నాయక్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు వీరేశం, బిల్లకుదురు రాజు, పంబ కర్ణాకర్ గుంటి కృష్ణ రాములు నాయక్, భగత్ సింగ్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బోగ హరినాథ్, కురారం భాస్కర్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు. 27 సభ అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని అక్టోబర్ నెలలోగా ముగించాలని గొంగిడి సునీత వివరించారు. ఉద్యోగ విరమణ చేసిన మాజీ ప్రధానోపాధ్యాయులు ఇప్ప వెంకటయ్య టిఆర్ఎస్ పార్టీలో చేరారు.



# అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి...ఏసీపి రమేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18 నేరాల నియంత్రణకు అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏసీపి రమేష్ సూచించారు. మండలంలోని బేగంపేట గ్రామంలో గ్రామస్తులకు నేరాల నియంత్రణ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సైబర్ నేరాలు, డ్రగ్స్, ఆస్తి నేరాలు, ఇతర నేరాలను గుర్తించడంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించా రు. ఆయన వెంట ఎస్సై అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ కరుణాకర్, మాజీ జెడ్పిటిసి బిక్షపతి గౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## గంగ్వార్ గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యం



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 18( తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్ మండల్ గంగ్వార్ శివారులో మధ్యాహ్నం 03:00 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి తన హీరో హెూండా స్ప్లెండర్ మోటార్ సైకిల్ నెంబర్ ఎపి 11 ఎం 1716 గలదానిపై వెళుతుండగా మార్గమధ్యలో గంగ్వార్ గ్రామ శివారులోకి రాగానే అట్టి మోటార్ సైకిల్ పై అదుపు తప్పి పడిపోవడం వల్ల ఆ గుర్తు తెలియని వ్యక్తి మోటార్ సైకిల్ పై నుండి క్రింద పడి రక్త గాయాలతో అక్కడికక్కడే మరణిం చినాడు మరణించిన వ్యక్తి అందాజా 45 నుంచి 50 సంవత్సరాలు వయసు కలిగి ఉండి తెల్లని షర్టు నల్లని ప్యాంటు తలకు ఎర్రని దస్తి ధరించి ఉన్నాడు.ఎవరైనా ఇట్టి వ్యక్తిని గుర్తించినట్లైతే హద్నూర్ పోలీస్ వారికి తెలుపగలరు

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టిఎస్ఎస్ సిసిడిసి మాజీ చేర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 18( తెలంగాణ పత్రిక )జహీరాబాద్ పట్టణంలోని పి వి ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈ రోజు జరిగిన ఝరాసంఘం మండలం కొల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ ఈశ్వర్ కుమారుని వివాహా వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై నరోత్తం పాల్గోని నూతన వదువరు లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ వివాహా వేడుకల్లో మాజీ జడ్పీటీసీ పండరీనాథ్ మాజీ సర్పంచ్ లు బస్వరాజ్ పాటిల్ చంద్రశేఖర్ రెడ్డి రాజేందర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ బాల్ రాజ్ చెంగల్ జైపాల్ ఉమాకాంత్ పాటిల్ శ్రీకాంత్ పాటిల్ ఆనందీశ్వర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలి

### - దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక):వన్యప్రాణులను సంరక్షించుకోవడం అందరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు సహకరించాలని దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్ కోరారు. శుక్రవారం దుబ్బాక మండలం రాజక్క పేట గ్రామం గ్రామ వ్యవసాయ పొలాల వద్ద అస్వస్థతకు గురై ఉన్న నెమలిని స్థానిక రైతులు గుర్తించి ఉపక్షేత్ర అధికారి రమేష్ కు సమాచారం అందించారు. వెంటనే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీకాంత్ కలిసి వచ్చి వెటర్నరీ వైద్యుల చేత చికిత్స అందించారు. అనంతరం చింతమడక లోగల పార్కులో వదిలివేయడం జరిగిందని, సమాచారం అందించి బాధ్యతగా సహకరించిన స్థానికులను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్ అభినందించారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18,తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లానర్సాపూర్ పట్టణానికి చెందిన క్రీ!!శే!! దుర్గప్పగారి కమలమ్మ..వెంకట స్వామి గౌడ్ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు మాజీ వార్డు సభ్యులు నాగరాజ్ గౌడ్ నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ,శుక్రవారం నాడు ముఖ్య అతిథిగా హాజరై అంబలి కేంద్రాన్ని ఎమ్మెల్యే సునితారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు సత్యం గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, చిరివేల్ల ప్రసాద్ ,జ్ఞానేశ్వర్ గుప్త,విఠల్ గుప్త, శ్రవణ్ ,రమేష్,సలీం అలీ,తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి అయిత పరంజ్యోతి పరామర్శ 100 కిలోల బియ్యం అందజేత

మెదక్ జిల్లా చేగుంట మండల్ ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) చేగుంట పట్టణంలో ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన గోరంట్ల వెంకటేశం కుటుంబాన్ని ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు.అయిత పరంజ్యోతి. పరామర్శించారు బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా 100 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో. జూకంటి రాజ గౌడ్. మేకల రవి. సతీష్.అశోక్. చార్ల సంతోష్. శ్రీను. యాదగిరి. తిరుపతి.తదితరులు పాల్గొన్నారు



## విచ్చలవిడి అక్రమ ఇసుక దందాపై చర్యలు తీసుకోవాలని బీర్లకు ఫిర్యాదు

### - పైరవీలు పక్కకు పెట్టి ట్రాక్టర్లను సీజ్ చేయాలని పోలీసులను ఆదేశించిన ప్రభుత్వ విప్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18 రాజపేట మండలంలోని రేణిగుంట, బేగంపేట, ధర్మారెడ్డి గూడెం వాగు నుండి అక్రమ ఇసుక రవాణా చోరుగా సాగుతోందని చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మండల ప్రజలు నాయకులు రైతులు వివిధ పార్టీల బాధ్యులు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లను వెంటనే సీజ్ చేయాలని పోలీసులను ఆదేశించారు. ట్రాక్టర్ల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి ఏసీపీ తో హెచ్చరికలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకొని ఉన్నట్లు హామీ ఇచ్చారు.కాగా రాత్రి వేళలో అనుమతు లేకుండానే ఇసుక జోరుగా సాగడంతో రేణిగుంట, బేగంపేట,ధర్మ రెడ్డిగూడెం ఇతర ప్రాంతాల్లో మాఫియా గా తయారై అటు పోలీసులను, జర్నలిస్టులను, పలు పార్టీల నాయకులను రైతులను బెదిరిస్తూ దాడికి ప్రయత్నిస్తున్నారని బీర్ల ఐలయ్యకు చెప్పారు. 24 గంటలు పూర్తిగా నిఘా వేసి అక్రమంగా ఇసుక తరలించే వారెవరైనా ఉపేక్షించవద్దని, పైరవీలను పక్కకు పెట్టాలని వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేయాలన్నారు. ఎస్సై అనిల్ కుమార్ కు చెప్పారు.అక్రమ ఇసుక రవాణాతో భూగర్భజాలాలు అడుగంటి పోవడం భవిష్యత్తులో ఇసుక సమస్య తలెత్తే పరిస్థితులు రానున్నట్లు ఇప్పటికే ప్రజలు రైతులు నీటి సమస్యకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు చెప్పారు.రేణిగుంట పిఏసిఎస్ చైర్మన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలి

### - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18 :రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర చెల్లిస్తుందని దళారులను నమ్మి మోసపోకుండా వడ్లను కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి లబ్ధి పొందాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.రాజాపేట మండలంరేణికుంట పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు సెంటర్ ను శుక్రవారం రాజపేట సబ్ మార్కెట్ యాడ్ ఆవరణలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పి ఎ సి ఎస్ ఛైర్మెన్ చింతలపురి భాస్కర్ రెడ్డి,ఆలేరు ఎ ఎం సి ఛైర్మెన్ ఐనాల చైతన్యరెడ్డి, డైరెక్టర్స్ సిలివేరు బాలరాజు గౌడ్, విట్టల్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు.ఏడిఏ శాంతినిర్మల,ఏవో పద్మజ, ఏఈఓ లు ప్రిణీత, అంజయ్య,వినీత,భవ్యత, వెంకటరెడ్డి, నర్సింహులు,పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్,డైరెక్టర్స్ కత్తుల అంజిరెడ్డి,ర్యాకం నర్సింహులు,మాడోతు నర్సింగ్, జెల్ల బిక్షపతి,గుంటి కృష్ణ, ధర్మ గోపాల్ రెడ్డి, జన్నెపల్లి ప్రభాకర్ రెడ్డి, మర్ల నాగరాజు, వెంకటాపురం నర్సమ్మ, గొల్లపల్లి భాగ్యమ్మ, దాచేపల్లి శ్రీనివాసులు,ప్రజా ప్రతి నిధులు,మండల నాయకులు,రైతు సంఘల నాయకులు, రైతులు పి ఎ సి ఎస్ సంఘ సిబ్బంది సీఈఓ సిలివేరు శేఖర్, మార్క బిక్షపతి, వల్లూరి శివరాములు, పల్లె శివకుమార్,రేణికుంట ఉప్పలయ్య,గోల్లూరి రఘుపాల్,పచ్చిమడ్ల యాదగిరి,నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు ఇంజ నరేష్,నమిల కేదారి,రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్,రామ్ జీ నాయక్, కాలే సుమలత,మేడిశెట్టి సురేందర్,ఆర్కాల గాల్ రెడ్డి, రేగు సిద్ధులు ఆడెపు శ్రీశైలం లున్నారు. మండలంలో వరి ధాన్యము కొనుగోలు సెంటర్లు రాజాపేట,పాము కుంట,సింగారం, జాల, కుర్రారం,పారుపల్లి, బొందుగుల, సోమారం, లక్ష్మక్కపల్లి,దూది వెంకటాపురం,రఘునాథపురం, చల్లూరు,బేగం పేట, రేణికుంట,నర్సాపురం గ్రామాల్లో కూడా ప్రారంభం అయ్యాయి.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఇలయను పిఏసిఎస్ తరఫున శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి యాప్‌ను సిపిఐ స్వాగతిస్తోంది



## పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి

గరిడేపల్లి:ఏప్రిల్18(తెలంగాణ పత్రిక) తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేసే చట్టాలను అధికారులు నిజాయితీ తో అమలు చేస్తేనే భూ భారతి తో సహా ఏ చట్టం అయినా విజయవంతం గా అమలు అవుతుందని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం అని ధరణి యాప్ ను తీసుకొచ్చి రెవెన్యూ అధికారులకు విశేష అధికారాలను ఇస్తే వారికి ఇష్టం వచ్చిన విధంగా ధరణి యాప్ లో పట్టేదారుల పేర్లను మార్పులు చేర్పులు చేసి రైతులతో ఆటలు ఆడుకున్నారని, ధరణి యాప్ కారణంగా అనేక మంది రైతులు భూములు కోల్పోయి ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని, రెవిన్యూ అధికారులు,మరియు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు తమ అక్రమ సంపాదన కోసం సర్వే నెంబర్లలో వున్న విస్తీర్ణం కూడా, పెంచి పట్టాలు ఇచ్చినారని, సర్వే నెంబర్లలో భూమి తక్కువ, పట్టేదారులు ఎక్కువగా వున్నారని, వాటన్నిటిని సరి చేయాలని, పైసలు ఇచ్చిన వారికి,తమకిష్టం వచ్చిన విదంగా దొంగ పట్టాలు చేయటం వలన, పొజిషన్ పై వున్నా పట్టా లేకుండా చాలా మంది రైతులు నష్ట పోయినారని వాటన్నిటిని సరి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ భూభారతి యాప్, గత ప్రభుత్వ ధరణి యాప్ మాదిరిగా కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి చరిత్ర లో నిలిచి పోయే విదంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, షైక్ నబిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులుసద్వినియోగం చేసుకో వాలి

### - ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18,(తెలంగాణ పత్రిక)మెదక్ మండలం రాజిపల్లి కొనుగోలు కేంద్రంప్రారంభోత్సవంలో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావుకొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారుమెదక్ మండలం రాజిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగాకొనుగోలు కేంద్రాల వసతుల పై ఆరా తీశారు. వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కాంటాలు, తేమ యంత్రాలు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ప్యాడీ



క్లీనర్లు, టార్పాలిన్లు ఉన్నాయా లేవా అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆరా తీశారు. అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.

## రాజ్యాంగ పరిరక్షణ యే కాంగ్రెస్ లక్ష్యం..




మెదక్ జిల్లా చేగుంట మండల్ ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) రాజ్యాంగ పరిరక్షణ యే కాంగ్రెస్ లక్ష్యమని నార్సంగి మండల ఇంచార్చి జూకంటి రాజా గౌడ్ జై బాబు జై భీమ్ జై సమ్విదాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా నార్సింగ్ మండల్ భీమ్రా వుపల్లిలో నార్సంగి మండల ఇంచార్చి జూకంటి రాజా గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వాడవాడ ఇంటింటికి తిరుగుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణకై అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వినోద్ గ్రామ అధ్యక్షులు కుమార్, రాములు ఉపాధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి, మాజీ టెలికాంబోర్డు మెంబర్ రాజేష్, జిల్లా జిల్లా ఎస్సీ అధ్యక్షులు గోవర్ధన్ మైనారిటీ నాయకులునదీమ్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుర్మ లక్ష్మి మరియు గ్రామ యువత గ్రామస్తులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి!




సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక): కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లు ముస్లింలకు నష్టం కలిగించేలా ఉందని సిద్ధిపేట పట్టణంలోని నసీర్ నగర్ వాసులు, మస్జిద్– ఉన్ – నసీర్ సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ చట్టాన్ని తాము ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మస్ జిద్ – ఉన్ – నసీర్ సోసైటీ సభ్యులతో కలిసి వారు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ముస్లింల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉన్న వక్ఫ్ సవరణ చట్టం బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ వక్ఫ్ సవరణ చట్టం రద్దయ్యేవరకు తమ పోరాటం కొనసాగిస్తామని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా ఈ చట్టాలను తీసుకొచ్చి దేశంలో 25 శాతం ఉన్న మైనార్టీలను ఇబ్బంది పెట్టడం సరి కాదని పేర్కొన్నారు. సిద్ధిపేటలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరు కలిసి మెలిసి ఉంటారని తెలిపారు. గంగా– జమున– తహజీబ్ సిద్ధిపేటలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని చెప్పారు. దీనికి భంగం కలిగించే విధంగా పరిస్థితులను ఉసిగొల్పడం మనుషుల మధ్యదూరం పెంచడమే అవుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అర్షద్, సొసైటి అధ్యక్షుడు మొహమ్మద్ నసీరోద్దిన్, మసీద్ ఇమామ్ ఫజులుర్ రెహమాన్, మగ్దుం, తస్లీం, సాజిద్, డాక్టర్ అజార్, షాబుద్దీన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.


## ఆర్థిక చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవ వధువు వివాహానికి ఆర్థిక సహాయం



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 18, (తెలంగాణ పత్రిక):నిరుపేదలకు సహాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆర్థిచేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నిరుపేద యువతి "మైస రజిత" వివాహానికి పది వేలు రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ ఫౌండేషన్ నిర్వహకులు మాట్లాడుతూ ప్రతినెలా నిరుపేదలకు నిత్యవసర సరుకులు, పేద విద్యార్థులకు ఫీజులు, బుక్స్, బట్టలు, ఆర్థిక సహాయం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎవరైనా నిరుపేదలు ఉంటే మా సంస్థ ప్రతినిధులకు తెలియజేస్తే ఎసిఎఫ్ నిర్వహకులు నేరుగా వారి వద్దకే వెళ్లి సహాయ సహకారాలు అందజేస్తామని మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మధుబాబు, దుబ్బాసి రమేశ్, పొన్నాల కుమార్ , ఎల్లం రాజు పాల్గొన్నారు.

## రథోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 రాయికోడ్ .మండల కేంద్రంలో శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలోసాయంత్రం 6:30గంటల నుండి రథోత్సవం ఘనంగా ప్రారంభం కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ ఏవో రుద్రాయ స్వామి సిబ్బంది జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య కేదార్నాథ్ పటేల్ దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ బీమ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, జిల్లా నాయకులు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు మాజీ ఎంపిటిసిలు సర్పంచులు గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీలో మండలానికి అగ్రస్థానం



మఠంపల్లి, ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నామినేటెడ్ పదవులలో మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఒక వ్యాపారవేత్తకు డైరక్టర్లు గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అవకాశం కల్పించారు. పి ఏ సి ఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ నాగుల మీరా, ప్రముఖ వ్యాపారవేత్త మట్టపల్లివెంకటనారాయణలను ప్రభుత్వం డైరెక్టర్ లు గా నియమించగ మండల కేంద్రమైన మఠంపల్లి కి చెందిన మాజీ సర్పంచ్ ఆధురి స్రవంతి ని వైస్ చైర్మన్ గా, మంచ్యతండా కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా రాయాసల్ డైరక్టర్ గా నియమించడం జరిగింది. ఈ ఎన్నిక పట్ల మండల పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీనాయక్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మఠంపల్లి, ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మండల కేంద్రంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏ ఇ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 8గంటలనుండి 11 వరకు 11కె వి మఠంపల్లి ఫీడర్ లో చెట్లుకొట్టిస్తుందున్న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల




గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండల పరిధిలోని బండ కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు గంగాపురం రామకృష్ణ ట్రాక్టర్ పై నుండి పడి ప్రమాదవశత్తు అక్కడికక్కడే మృతి చెందగా జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అతని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ద్వాప కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌరసేవల్లో డేటా రక్షణ ముఖ్యం

### సమాచార దుర్వినయోగంపైనా దృష్టి అవసరం

ఎపిలో 150 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించడం జరుగుతోంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. మంత్రి లోకేశ్ తీసుకున్న చొరవ కారణంగా, కుల, ఆదాయ ధృవీకరణ వంటి అనేక పత్రాలను నేరుగా పొందే అవకాశం ఏర్పడింది. అయితే డేటా రక్షణ చట్టం లేకుండా కేవలం వాట్సాప్ ద్వారా అందిస్తే పౌరుల ప్రాథమిక హక్కులకు భంగకరమన్న వాదనలు వస్తున్నాయి. ఆందోళన కూడా వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో వాట్సాప్ ద్వారా ఈ గవర్నెన్స్ సేవలు అందించేందుకు కంపెనీలతో ఒప్పందం చేసుకున్నట్లు దాన్ని 18వ తేదీన ప్రారంభించబోతున్నట్లు సిఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఏదైనా ఒక సర్టిఫికెట్ కావాల్సి వస్తే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలని, వాట్సాప్‌లో అవి భద్రంగా ఉంటాయన్న గ్యారంటీ లేదన్న వాదన వస్తోంది. వాటిని దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ లేదు. 2018 నుండి డేటా ప్రైవసీ చట్టం పెండింగ్‌లోనే ఉందని, అది చట్టం కాకుండా ఇలాంటి ఒప్పందాలు పౌరుల వ్యక్తిగత భద్రతకు ముప్పని అంటున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివా సరావు ఊడా ఇదేరకమైన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఆధార్ సహా అనేక రకాల డాక్యుమెంట్లు దుర్వినియోగమైన విషయం విదితమేనని పేర్కొన్నారు. పౌర సేవలు వేగంగా అందుతాయో లేదో గ్యారంటీ లేదని, కానీ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలకు డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే మీ సేవ, సచివాలయ వ్యవస్థలున్నాయని, వాట్సాప్‌తో ఒప్పందం చేసుకుని సచివాలయ సిబ్బందిని తగ్గించాలన్న యోచనలో ప్రభుత్వం ఉందని, దీనివల్ల మీ సేవ సిబ్బంది నిరుద్యోగులవుతారని అన్నారు. గోప్యంగా ఉండాల్సిన పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని అంబానీ, మెటా వంటి కార్పొరేట్ కంపెనీలపరం చేయడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. డేటా ప్రైవసీ రక్షణ చట్టం వచ్చేంత వరకు ఈ ఒప్పందాన్ని అమలు చేయొద్దని, సచివాలయ సిబ్బందిని కుదించొద్దని, మీసేవా కేంద్రాలకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అందించడంతో పాటు, చట్టబద్దత కూడా ముఖ్యమని గుర్తించి, డేటా రక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## రైతులు పండించిన ప్రతీ గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### -వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలంలోని మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు ఏ గ్రేడ్కు రూ. 2320,కామన్ రకానికి రూ. 2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లులకు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి , తాహసిల్దార్ రవిచంద్ర రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మాధవి ,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గుడిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి

### ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఇంటి స్థాలాలు డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లు జర్నలిస్టులకు కేటాయించాలిని. ఐ జే యూ. టి యు డబ్ల్యూ జే. యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో భూ భారతి కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేయడంతో. ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ. జిల్లా ఉపఅధ్యక్షులు బేతి సతీష్. గంపల శివ కుమార్. సాయిని శ్రీనివాసు. మధరి సురేష్. పిట్టల మదుసుదన్. సృజన్. అఫ్జల్ పాషా. తదితరులు ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క. దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ. ఎంపీ బలరాం నాయక్. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ. గార్లకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలిని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రులు ఈ నెల చివరి వారంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు. ఇండ్లు మంజూరు చేయడం కోసం కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సేవలు అందించడంలో ముందు ఉండి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తునారు అంటూ జర్నలిస్టుల సేవలను అభినందించారు. నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా ప్రజల సమస్యలు పరిష్కర%శీ% కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు ఈ కార్య క్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు

## భూ భారతి పోర్టల్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. వెంకటాపూర్ మండలానికి చెందిన రైతు మొగిలి మాట్లాడుతూ గతంలోని పాలకులు ఏర్పాటు చేసిన ధరిణి తో అనేక ఇబ్బందులకు గురయ్యామని, తమభూమి తమ పేరు మీదికి మార్చుకోవడానికి చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో తమ ఇబ్బందులు తొలిగిపోయే అవకాశం ఉందని ఆశా భావం వ్యక్తం చేశారు. తమ పేరు మీదికి తమ భూమిని మార్చాలని కోరుతూ గత పది సంవత్సరాలుగా అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ తన సమస్య పరిష్కారం కాలేదని మరో మహిళ రైతు తైనేని సరోజినీ ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో సాదా బైనమా ద్వారా పత్రాలు ఇచ్చినప్పటికీ ధరణి పోర్టల్ లో పేరు నమోదు కాకపోవడంతో రైతుబంధు అందలేదని, బ్యాంకులవారు రుణాలు ఇవ్వలేదని అన్నారు. తన ఇబ్బందులను గుర్తించి



నూతన భూ భారతి లో పట్టా అందజేయాలని కోరారు. తాను సాగు చేసుకుంటున్న భూమిలో పలు రకాల పంటలు పండిస్తున్నప్పటికీ నేటి వరకు తన పేరుపై పట్టా కాలేదని మరో రైతు పర్వతాలు తెలిపారు. తాను మోకాపై ఉన్నప్పటికీ ఇతరుల పేరుపై భూమి ఉందని, ఇప్పటికైనా తన పేరుపై పట్టా చేయాలని కోరారు.

## బిఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్



నర్సంపేట ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం. .దేశాయిపల్లి గ్రామంలో... నర్సంపేట బీఆర్ఎస్ సీనియర్ నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు.......ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల బీ ఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా...సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగినది... .. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దుగ్గొండి మండల పార్టీ నాయకులు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు.... వరంగల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్, ఆకుల శ్రీనివాస్ రెడ్డి జెడ్పిటిసి ...హాజరు కావడం జరిగింది.. కార్యక్రమంలో దుగ్గొండి మాజీ ఎంపీటీసీ మోర్తల రాజు , దేశాయిపల్లి మాజీ సర్పంచ్ పాశం పోషాలు..పార్టీ పెద్దలు మోర్తాల రాజేశ్వరరావు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ మోర్తల రఘుతో, మాజీ ఉప సర్పంచులు, సర్పంచులు, పార్టీ ముఖ్యులు , వార్డ్ మెంబర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొని పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### రైతులకు హార్వెస్టర్ ద్వారా వరి కోత విధానం పై అధికారులు అవగాహన కల్పించాలి.. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా ఏప్రిల్ 18, (తెలంగాణపత్రిక) నెక్కొండ మండలం, గోట్లకొండ గ్రామంలో మహిళ సంఘాలచే నిర్వహించే గాయత్రి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి లు పాల్గొని ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణా ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరిత గతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలి. గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేసవికాలం కాబట్టి వీలైనంతగా నీడలో ఉండాలని రైతులకు సూచించారు.ప్రజల సంక్షేమం,రైతు అభివృద్ధి మా ప్రభుత్వ



ధ్యేయం అని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించి ప్యాడి క్లీనర్ లను పూర్తిస్థాయిలో ఉపయోగించి ధాన్యంలో తాలు లేకుండా , 17% మాయిశ్చర్ తగ్గకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## అనాలసిస్ డాగ్ స్క్వాడ్ సహకారంతో బస్ స్టేషన్ ఆవరణలో తనిఖీలు



నర్సంపేట ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) వరంగల్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ నర్సంపేట ఎసిపి కార్యాలయం సందర్శించి డివిజన్ పోలీసు అధికారులకు శాంతి భద్రతల దృష్ట్యా తగు సూచనలు చేయడం జరిగింది. తదనంతరం నర్సంపేట బస్ డిపో ఆవరణలో స్పెషల్ ట్రెయిన్డ్ నార్కో అనాలసిస్ డాగ్ స్క్వాడ్ సహకారంతో తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీసీపీ ఈస్ట్ జోన్ మాట్లాడుతూ గంజాయి తదితర మత్తు పదార్థాల రవాణా అరికట్టేందుకు , చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నివారించేందుకు ప్రజలకు భరోసా కల్పించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎసిపి నర్సంపేట కిరణ్ కుమార్ , నర్సంపేట ఇన్స్పెక్టర్ రమణమూర్తి ఎస్ఐ లు రవి కుమార్ , అరుణ్ , డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కరుణాపురంలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



ధర్మసాగర్ ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక): ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు విచారణ గురువులు ఫాదర్ సుధాకర్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో సాగాయి. వేడుకలలో భాగంగా గ్రామ వీధులలో సిలువ మార్గ ప్రదర్శనను భక్తిపూర్వకంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో గాదె తరుణ్ యేసు ప్రభువు పాత్ర పోషించి ప్రభువు గోల్గతా మార్గంలో ఎదుర్కొన్న త్యాగాన్ని నటనతో ప్రతిబింబింప చేయడంతో ప్రేక్షకులందరి మనసులను కదిలించారు. అనంతరం హోలీ ల్యాండ్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ సుధాకర్ ప్రసంగిస్తూ ప్రభువు త్యాగాన్ని స్మరించుకునే ఈ రోజు ప్రతి ఒక్కరిలో ప్రేమ క్షమ సేవా భావాలను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాపురం విచారణకు చెందిన క్రైస్తవులు ఫాదర్స్ సిస్టర్స్ సంఘస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే పాయం



పినపాక,, ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక) పేద ఇంటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆలస్యం లేకుండా దళారులకు తావివ్వకుండా వెంటనే అందజేస్తున్నామని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన పినపాక మండలానికి చెందిన వికలాంగురాలు కొప్పుల స్వరూప కి కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్ , ఎంపీడీవో సునీల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కళ్యాణి, మాజీ ప్రజా ప్రతినిధులు,పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సుజాతనగర్ లో జలగం పుట్టినరోజు వేడుకలు

సుజాతనగర్ మండలం ఏప్రిల్ 18 తెలంగాణ( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్, కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలను సుజాతనగర్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జలగం అభిమానులు సుజాతనగర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్స్ %ు%మజ్జిగ స్థానికులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజవర్గంలో ముఖ్యంగా సుజాతనగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత జలగం వెంకట్రావు దేనని ఆయన కృషి వల్లే అభివృద్ధి చెందిందని అన్నారు ఈ కార్యక్రమంలో మండలం జలగంయువసేన%ు%అభిమానులు చింతలపూడి జగన్ సయ్యద్ యాకూబ్ అలీ గూని వీరభద్రరావు దొంచరపు శ్రీనివాస్ సంగు రాజేష్ సుధాకర్ బానోతు వీరన్న భీమా సర్వేస్ చిరంజీవి ప్రదీప్ సతీష్ తో పాటు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ –బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములకు ఉ న్యాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రెటరీ సి సి ఎల్ ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులకు ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు. గతంలో 2020– ధరణి చట్టాన్ని తీసుకువచ్చే వేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025– భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఎ కార్యాలయంను అనుసంధానించే టోల్ ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు. గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. 2020 ధరణి చట్టంలో సాదా బైనమ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదా బైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తు లో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు.

గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందనీ, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం చూపాలన్నారు. రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహలకు లోను కావద్ధని అన్నారు. రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు. తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ... తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం. రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు.

గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. కాస్తూలో ఉన్న నిజమైన రైతులకు భూమి హక్కు పత్రాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నదని, భూమి రైతుకు ఆదాయం బలమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా పండించిన సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం రూపంలో తిరిగి ప్రజలకే ఉచితంగా అందిస్తున్నదని అన్నారు. ధరణి పేరుతో గత పాలకులు రైతులను దగా చేశారని, అధికారులను బెదిరించి గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా వందల ఎకరాల భూములు వారి పేరు మీద నమోదు చేసుకొని కోట్లాది రూపాయల రైతుబంధు దిగమింగారిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడేందుకే ప్రభుత్వం నూతన చట్టాన్ని తెచ్చిందని, నూతన చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని అన్నారు. ఈ చట్టంపై అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్ లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా , ఏ భూమి పై కాస్తు లో ఉన్నారో , వారి ఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు. మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూరాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానంలో అన్నింటిని అమలు చేస్తున్నామని, ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఎన్ ఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని, గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు గురి చేశారు అని, దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పాపం తగిలే గత ప్రభుత్వం ఓటమి పాలైందని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులురైతులను ఎవరికి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. 2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో 14 రకాల వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా స్థానిక తహసిల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధ గా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరూ కూడా మధ్యవర్తులతో దళారులతో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమములో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్ డి ఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సాంస్కృతిక కళాకారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను ప్రతికటిద్దాం

## (ఏ ఐ యు కె ఎస్) జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకరన్న పిలుపు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఏప్రిల్ 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం, రైతులపై కొనసాగిస్తున్న నిదాన పద్ధతులను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పూనం ప్రభాకరన్న ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల ప్రథమ మహాసభ ను నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభాకరన్న మాట్లాడుతూ.. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు చట్టాలను తీసుకువచ్చి, కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు కట్టబెట్ట చూస్తున్నారని ఆరోపించారు. దేశంలోని రైతులు లక్షలాది మంది ఢిల్లీ పట్టణాన్ని ముట్టడించి, సుమారు సంవత్సరం పాటు ఢిల్లీ చుట్టూ నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అనేకమంది రైతులను మోడీ ప్రభుత్వం చంపడం కూడా జరిగిందని, అయినా రైతులు పట్టు వదలకుండా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, మోడీ ప్రభుత్వం మెడలు వంచిందని తెలిపారు. దీంతో మోడీ ఆ మూడు చట్టాలను వెనక్కు తీసుకున్నట్టుగా ప్రకటించి మళ్లీ మూడోసారి గద్దెనెక్కిన మోడీ, అదే చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, దీంతో రైతులు అనేక తీర్ల నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ప్రకటించాలని, అదేవిధంగా వారికి అవసరమైన ఎరువులు, పురుగుమందులను, పనిముట్లను తక్కువ ధరకు అందించి వారిని ఆదుకోవాలని కోరారు. కవులు రైతుదారులకు నిర్దిష్టమైన చట్టాన్ని తీసుకువచ్చి వారికి ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. తడిసిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని కోరారు. లేనియెడల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రైతు ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభాకరన్న హెచ్చరించారు. కొత్తగూడ మండల అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షులుగా కంగాల పాపన్న కొత్తగూడ, ఉపాధ్యక్షులుగా ఆకుతోట రామ్మూర్తి గుండం, ప్రధాన కార్యదర్శిగా ముద్రబోయిన కొమ్మన్న తిమ్మాపూర్, సహాయ కార్యదర్శిగా చిద్రబోయిన పాపన్న గుంజేడు, కోశాధికారిగా గుగులోత్ సోమ్లా పోలారం, కార్యవర్గ సభ్యులుగా గట్టి సారయ్య, రామచంద్రు ముష్మి, ఈసం వెంకటయ్య గుంజేడు, వాసం కుమ్మాలు గుండం, నంద తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు, సీనియర్ నాయకులు గొంది సమ్మన్న, నాగేశ్వరరావు, రాజబోయిన రాజు యాకన్న తదితరులు పాల్గొన్నారు.



# మునగ చెట్టులో ప్రతి భాగం ఉపయోగకరమైనదే

### - రైతులు మునగ సాగుపై దృష్టి సారించాలి

### - మునగ సాగు రైతులకు వరం లాంటిది - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



పినపాక,, ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక) మునగ చెట్టులో ప్రతీ భాగం ఉ పయోగకరమైనదని, వీటి ఆకులు, కాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో సాగు చేస్తున్న మునుగతోటను ఆయన మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో మునగకు భారీ డిమాండ్ ఉంటుందన్నారు. ఆరోగ్యపరంగానే కాకుండా, వ్యాపారపరంగానూ మునగను సాగు చేసేవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నదని, ఇటీవలి పరిశోధనలతో ఏకవార్షిక రకాలు అంటే ఆరు నెలల్లోనే కాతకు వచ్చే రకాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సాగులో మెలకువలు పాటిస్తే, మేలైన దిగుబడులు సాధించవచ్చని సూచించారు.మునగ సాగు రైతులకు ఒక వరం లాంటిదని ప్రతి రైతు కనీసం ఒక్క ఎకరంలోనైనా మునగ సాగు చేసేలా ఎంపీడీవోలు అవగాహన కల్పించాలన్నారు. పోడు భూముల్లో మునగ సాగు చేసే రైతులకు బోర్ల పర్మిషన్ల కోసం ఫారెస్ట్ ఆఫీసర్లతో మాట్లాడుతానన్నారు.జిల్లాలోని ఆదర్శ రైతులంతా మునగ సాగుపై దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు చేపట్టేలా రైతులు ముందుకు రావాలన్నారు.మునగ సాగు రైతులకు అండగా ఉంటామన్నారు. మునగ పంట సాగు చేస్తున్న రైతు వర్మను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్ర స్వామి, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ సిబ్బంది, ఈ బయ్యారం సెక్రటరీ జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ చట్టం 2025 ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దు : యంఏ. రజాక్


## అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు పోస్టు కార్డు ద్వారా విన్నపము..

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక) అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం అధ్యక్షతన పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. కొత్తగూడెం జామియ మసీద్ లో జరిగిన పోస్ట్ కార్డ్ ఉద్యమ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఛైర్మన్ యం.ఏ.రజాక్ కార్యక్రమన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025 భారత రాజ్యాంగానికి విరుద్ధంగా సవరించిందని, ఈ రాజ్యాంగ వ్యతిరేకమైన చట్టం ను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయవద్దు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు పోస్టు కార్డులు రాసి తమా అవేదనను వ్యక్తం చేశారు. జమ్మూ నమాజ్ అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ఏ.యస్.జే. చైర్మన్ యం.ఏ.రజాక్, జిల్లా అధ్యక్షుడు, షేక్ అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ పాషా, మహమ్మద్ హుస్సేన్ ఖాన్, జామియ మసీద్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్, అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా, మహబూబ్ ఖాద్రీ, మహమ్మద్ ఇస్మాయిల్ రైల్వే, మ. మహమ్మద్ నీసార్, మహమ్మద్ షఫీ, షేక్ నయీమ్, మహమ్మద్ ఉస్మాన్, మహమ్మద్ అక్తర్ పాషా, మోయిన్, యం.ఏ. రహమాన్, తదితరులు పాల్గొన్నారు.



# సుజాతనగర్ మండలం మంగపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది

సుజాతనగర్ మండలం ఏప్రిల్ 18( తెలంగాణ పత్రిక)సుజాతనగర్ మండలం మంగపేట గ్రామ సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంగపేట గ్రామపంచాయతీ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సుజాతనగర్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలు ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇందిరమ్మ ఇండ్లు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎదురుచూస్తూ ఉన్నారు. అలాగే మహిళలకు 2500 ఇచ్చేటటువంటి మహాలక్ష్మి పథకం ఊసే ఎత్తడం లేదు. దేశంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే సన్న బియ్యం ఉచితంగా ఇస్తుందని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేయడం లేదు. కూలి బందుగా భావిస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇప్పటివరకు అమలు చేయడం లేదని, ఆరు గ్యారెంటీ ల విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సిగ్గు సిగ్గు. ... మంగపేట గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు, స్మశాన వాటిక వరకు రోడ్డు నిర్మాణం చేయాలి ,అలాగే కాలనీలో తీవ్రంగా ఉన్నటువంటి మంచినీటి సమస్యను పరిష్కరించాలని, మంగపేట నుంచి లక్ష్మీదేవి పల్లికి పోయే రహదారి గుంతలుగా ఉన్న వాటిని మరమ్మతులు చేయించాలి వంటి పలు సమస్యల పరిష్కారం కొరకు గ్రామపంచాయతీ కార్యదర్శి గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి వర్గ సభ్యులుకాట్రాల తిరుపతిరావు, మండల కమిటీ సభ్యుడు గుగులోత్ జగన్, సిపిఎం సీనియర్ నాయకులు కొమరా రెడ్డి, శాఖ కార్యదర్శి భూక్య హత్తి రామ్ మరియు గ్రామస్తులు బోడ శ్రీనివాస్, చందు, మంగ్య, సోనీ, మంగి, రవి తదితరులు పాల్గొన్నారు.




# మూగ జీవాలకు ఆహారం అందించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు..

పెనుబల్లి, ఏప్రిల్ 18, (తెలంగాణ పత్రిక)పెనుబల్లి మండలం, నీలాద్రి గుడి ప్రాంగణంలో, నీలాద్రి గుడి దగ్గర అడవి ప్రాంతం లో మూగ జివాలకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూగ జివాలకు ఆహారం అందించినప్పుడల్లా మాకు ఎంతో సంతోషం గా ఉంటుందని తెలిపారు. ఈ రోజు కాస్త విరామ సమయం లో మూగ జివాలకు ఆహారం అందజేయడంపట్ల ఆనందం వ్యక్తం చేశారు. మీ ఫంక్షన్స్ లో ఒక వేళ ఉ ఒడిన ఆహారం మిగిలిపోతే వాటిని మీ దగ్గర లోగల మూగ జీవాలు ఉన్న ప్రాంతాలలో ఆహారం అందజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు సేవాగుణం, దాన గుణం అలవర్చుకోవాలని, మూగ జీవాల పట్ల జాలి చూపాలని, వేసవి కాలం దృష్ట్యా అక్కడక్కడ నీటి తొట్టెలు ఏర్పాటు చేసి



మూగ జీవాలకు, పక్షులకు, ఇతర జంతువుల దాహార్తి తీర్చాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ దంపతులు పేర్కొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే





కల్లూరు ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక)మండల పరిధిలోని పెద్ద కోరుకొండి ఆర్ సి ఎం చర్చి పరిధిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు పెద్ద కోరుకొండి ఆర్.సి.యం చర్చి నుండి వెన్నవల్లి గుట్ట వరకు సుమారుగా నాలుగు కిలోమీటర్ల మేర క్రీస్తు ప్రభువు మరణ తీర్పు విధానాన్ని మరణాన్ని ప్రదర్శిస్తూ పాదయాత్ర చేశారు. క్రీస్తు ప్రభువు మరణించిన సమయంలో 14 సార్లు పాడిన శ్రమలను వాక్యాలను స్మరించుకుంటూ పాటలు పాడుతూ ప్రభు మరణాన్ని ప్రత్యక్షంగా కండ్లకు కట్టినట్లుగా ప్రదర్శిస్తూ పాదయాత్ర చేశారు. వెన్నవల్లి గుట్ట వద్ద ఉదయం 10 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అచ్చుటనే ఉపవాస ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు జోజి బాబు బోధిస్తూ పాపుల రక్షణార్థమై ఆయన కల్వరి కొండ లో అందరి కోసం మరణించినాడని క్రీస్తు ప్రభువు మానవాళి పాప పరిహారం సిలువపై ప్రాణం త్యాగం చేశారని ప్రేమ కరుణ సేవలతో కూడిన త్రీ గుణ సిద్ధాంతాన్ని ఆయన సేవలపైనుంచి చాటి చెప్పారని బోధించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు వెంకటాపురం, చిన్న కోరుకొండి ,పోచవరం, పెద్ద కోరుకొండి ,చెన్నూరు, ఎర్రబోయినపల్లి, వెన్నవల్లి, గ్రామాల క్రైస్తవులు సుమారుగా 1000 మంది పైగా పాల్గొన్నారు గత 40 రోజుల నుంచి చేస్తున్న ఉపవాస ప్రార్థనలు నేటితో ముగిశాయి ఈ కార్యక్రమంలో కన్యాస్త్రీలు ఉపదేశకులు సంఘ పెద్దలు సంఘస్తులు యువతీ యువకులు 10 గ్రామాల క్రైస్తవులు పాల్గొన్నారు.

# భూ భారతితో సమస్యల పరిష్కారం

**- రైతులకు భూభారతి న్యాయం జరుగుతుంది - ఏళ్ల తరబడి ఉన్న భూ సమస్యలకు పరిష్కారం - గత ధరణితో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు - రైతులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**



పినపాక,, ఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక) ప్రజల కోసం, ప్రత్యేకంగా రైతుల భూములపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. పినపాక మండల కేంద్రంలోని జివిఆర్ కల్యాణ మండపంలో భూ భారతి చట్టం అవగాహన సదస్సును పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో కలిసి శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకుంటే నిర్దేశించిన సమయంలో స్థానిక తాసిల్దారులు పరిష్కరిస్తారన్నారు. ఈ చట్టం ద్వారా భూములకు సంబంధించి అవినీతిని అరికట్టి రెవెన్యూ శాఖను బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలట్ స్టడీ కోసం ప్రత్యేకించి కొన్ని మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం భూ వివాదాలకు పరిష్కారం చూపుతుందని పేర్కొన్నారు. వివాదాలకు తావు లేకుండా రైతుల భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ కొత్త చట్టాన్ని తెచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డుల్లో తప్పుల సవరణలకు ఆస్కారం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయనున్నట్లు చెప్పారు. వారసత్వంగా వచ్చిన భూములకు ముందు సమగ్ర విచారణ చేస్తామన్నారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. భూభారతి కొత్త చట్టం ద్వారా హక్కులు, భూ సమస్యలు వెంటనే పరిష్కారమవుతాయని, నిజమైన భూ యజమానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో అప్పీల్ వ్యవస్థ ఉందని తహసీల్దార్ జారీ చేసిన ఆర్డర్ పై ఆర్డీవోకు, ఆర్డీవో జారీ చేసిన ఆర్డర్ పై కలెక్టర్ కు అప్పీలు చేసుకునే వెసులు బాటు తీసుకువచ్చిందని వివరించారు. కొనుగోలు, దానం, తనఖా, పాలు పంపకాల ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డుల్లో మార్పు చేసి హక్కుల రికార్డుల్లో మార్పు చేసి పట్టాదారు పాసు పుస్తకాన్ని జారీ చేస్తారని ఈ ప్రక్రియ ఒకేరోజులో పూర్తయ్యే విధంగా చట్టంలో పొందుపరిచారని తెలిపారు. భవిష్యత్తులో ప్రజల భూ సమస్యలు తలెత్తకుండా భూభారతితో చెక్ పెట్టవచ్చన్నారు. భూమి రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్ లో భూ మ్యాపింగ్ నమోదవుతుందని తెలిపారు. భూకమతాలకు భూధార్ కార్డులు జారీ చేయనున్నట్టు చెప్పారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చట్టంలోని ముఖ్యాంశాలను కలెక్టర్ స్వయంగా సమావేశంలో వివరించారు. మండలానికి చెందిన రైతుల నుంచి భూసంబంధిత ఫిర్యాదులు స్వీకరించి వాటిపై సమీక్షించి పరిష్కార విధానాలను తెలిపారు. రైతులు అడిగిన ప్రతి సమస్యకు కలెక్టర్ సవివరంగా వివరణ ఇచ్చారు. భూభారతి చట్టంపై తహసీల్దార్లు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానంగా జీవించటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా చట్టాన్ని అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన భూభారతి పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని, భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం మరో 14అంశాలను పొందుపరిచిందని తెలిపారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా ఏడాదిలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. భూమి విలువ రూ.5లక్షల లోపు ఉంటే ఆర్డీఓ స్థాయి, రూ.5లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం ఉందని తెలిపారు. ఇక నుంచి పరిశీలించిన తర్వాతనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగిస్తారని తెలిపారు. మే 1 నుంచి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2నుంచి పట్టాలు ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ ప్రభుత్వం'భూ భారతి' చట్టాన్ని తెచ్చిందని దీని ద్వారా రైతులకు సరైన న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణిలో చాలా పొరపాట్లు జరిగాయని, అర్హులైన రైతులు నష్టపోగా పాలకులు



వేల ఎకరాల భూమిని కబ్జా చేశారని అన్నారు. ధరణి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. అధికారులు గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంతోపాటు ఈ చట్టంతో కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, ఏడిఏ తాతారావు, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఏపీఓ వీరభద్రస్వామి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మండలానికి చెందిన వందలాదిమంది రైతులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి

**- మంజూరైన ప్రతి పైసాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నాం- నూతన భవనాల నిర్వహణను అధికారులు పర్యవేక్షించాలి- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని- రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే**

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 18( తెలంగాణ పత్రిక) నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు, వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతిపైసా దుర్వినియోగం కాకుండా నిత్యం పర్యవేక్షింస్తూ ప్రజలకోసం వెచ్చిస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16లక్షల నిధులతో నిర్మించిన షబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలో రూ.20లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను శుక్రవారం కూనంనేని ప్రారంభించి ప్రజా సేవకు అంకితం చేశారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు వ్వావనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తుసుకున్నామన్నారు. ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గంలో 14 సంఘాల భవనాలు, 7 బస్సు సెల్టర్లు, విద్యుత్ స్తంబాలు, ప్రభుత్వ భవనాలు, విద్యాలయాల అభివృద్ధి, రహదార్లు, డ్రైన్లు నిర్మించనున్నామని, వీటికోసం రూ.10కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వీటికి మంజూరు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టాన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి



ఇబ్బంది వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని నిర్మించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, తహశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్, కృష్ణ, ఎంపిడిఓలు హేంకుబాబు, శుభాషిణి, ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్, మధుకర్, శాఖల అధికారులు శివాలాల్, శివకృష్ణ, వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్, పొలమూరి శ్రీనివాస్, నూనావత్ గోవిందు, లింగయ్య, అజయ్, యాంద్ర మహేష్, నగేష్, పూనెం శ్రీను, గౌస్, నాని, వెంకటేష్, హరీష్, రమణ, జక్రయ్య, వీరయ్య, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, పూర్ణ, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండు కదలాలి

**- పాతికేళ్ల పండుగను జయప్రదం చేయాలి- కొత్తగూడెం కదం తొక్కాలే.. వరంగల్ దద్దరిల్లాలే- కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ.**



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. రామవరంలో స్వయంగా వాల్ రైటింగ్ రాసి సభను విజయవంతం చేయాలని దంపతుల పిలుపు బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున గులాబీ దండు కదలాలని, పాతికేళ్ల పండుగకు కదం తొక్కాలని.. గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్దరిల్లాలని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ అన్నారు. వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు సన్నాహకంగా శుక్రవారం సాయంత్రం కొత్తగూడెం పట్టణంలో రామవరంలోని ప్రధాన రహదారి ప్రక్కన కాపు సీతాలక్ష్మి, కాపు కృష్ణ సభను విజయవంతం చేయాలని స్వయంగా వారు వాల్ రైటింగ్ రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బండెన బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండిలో వస్తావో కొడకో నైజ సర్కరోడా అంటూ పాడుకున్న ఈ తెలంగాణ పల్లెలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం స్వేఛ్చా వాయువులు పీల్చారని, నేడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నిజాం కాలం నాటి రాచరికపు పాలన సాగిస్తోందని, ప్రశ్నిస్తే కేసులు.. ఇదేంటని అడిగితే దాడులు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన కేవలం ఏడాది లోనే ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తాము ఏం కోల్పోయామో ప్రజలంతా గ్రహించారని అన్నారు. రజతోత్సవ సభను సక్సెస్ చేయడంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. వీరి వెంట కాజా బాక్ష, మజీద్, పూర్ణ, పెంట్రాజ్, జనిత్,తిరుపతి తదితరులు ఉన్నారు.



# కొత్తగూడెం లో ఘనంగా సజీవసిలువమార్గం..

**- కొత్తగూడెం పట్టణ వీధులలో యేసు యొక్క 14 స్థలాల సజీవ యాత్ర ప్రదర్శన.- యాత్రలో పాల్గొన్న, ఫాదర్. జయానంద్. మరియు సహాయక గురువులు.**





కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలో.. విద్యానగర్ గ్రామపంచాయతీ నుండి. ఆర్.సి.యం చర్చి వరకు. బహిరంగ సిలువ మార్గం లో పాల్గొన్న. ప్రభువు నేర్పిన ప్రేమ త్యాగం మరువలేనివి - కొత్తగూడెం పట్టణంలో అడుగడుగున పులకించిన నేల పవిత్ర శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా కొత్తగూడెం. పట్టణంలోని పురవీధులలో ఘనంగా సజీవ సిలువ మార్గం యాత్రను కొత్తగూడెం ఆర్ సి ఎం. చర్చి ఆధ్వర్యంలో కళ్ళకు కట్టినట్లుగా సజీవ సిలువ యాత్రను పట్టణ పురవీధులలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆనాడు యేసుక్రీస్తు 14 స్థలాలను ఆయన పడిన పాట్లు శ్రమలు అనుభవించిన కష్టాలు ధారలై కారిన రక్తము కన్నీటి పర్వతమైన భక్తులు వేలాది సంఖ్యలో కొత్తగూడెం,మండలంలోని నలుమూలల నుండి భారీ స్థాయిలో సజీవ శిలువ యాత్రలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు ఏసుప్రభు అనుభవించిన శ్రమలతో పాటు, ఆయన శిష్యులు యొక్క పాత్ర ఈ లోకానికి రక్షకుడుగా వచ్చి ప్రేమను పంచి దాన్ని సిలువపై మరణించిన సన్నివేశాలను, కొత్తగూడెం, జాతీయ రహదారిపై అంబేద్కర్ సెంటర్ వద్ద పండేవ స్థలం లో యేసు క్రీస్తును సజీవంగా సిల్వను వేసిన సన్నివేశాన్ని పలువురు సూపర్ లకు కంట కన్నీరు మున్నీరయ్యింది క్రైస్తవ భక్తులు 40 రోజులపాటు అత్యంత ప్రీతికర భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో బాధ రక్షకములు దూరం చేసుకుని ఈ సజీవ శిల్వయాత్రలో పాల్గొని నలభై రోజులపాటు ఉపవాస దీక్షలు ఒక పూట భోజనంతో నిరంతరము భక్తితో ప్రజలు నమ్మకము ఆయన చూపిన ప్రేమ ఆయన ఇచ్చిన అద్భుత కార్యములు అన్నిటికి నిదర్శనంగా తమ కుటుంబాలలోని శాంతిని నింపి అశాంతిని తొలగించాలని అనేక విధాలుగా భక్తులు తమ యొక్క విశ్వాసంతో ఈ తపస్ కాలంలో పాల్గొని గుడ్ ఫ్రైడేలో అత్యంత ప్రతి కరంగా ఏసుక్రీస్తు యొక్క గొప్పతనాన్ని చాటుతూ ఎర్రటి ఎండలో జాతీయ రహదారిపై బహిరంగ సిలువ యాత్ర సాగింది ఈ సన్నివేశాలను చూసిన ప్రతి ఒక్కరు హృదయాలు తల్లడిల్లాయని ఆయన చూపిన ప్రేమ అనురాగము అనంతరం ఆర్.సి.యం. చర్చిలో సిలువ సన్నివేశాలతో పాటు సిలువ ఆరాధన మరియు పూజ బలి సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ఏసుప్రభు యొక్క తిరుద్దేహమును భారీ సంఖ్యలో క్రైస్తవుల పాల్గొని వీధులలో యేసు యొక్క పాటలను గానం చేస్తూ జపాలతోనూ పాటలతో ఊరేగించారు సుమారు 500. మంది ఈ యొక్క సజీవ శిలవయాత్రలో పాల్గొని ఇంత చక్కని ఆదరణ ఇచ్చిన క్రైస్తవ భక్తులందరికీ పాల్గొన్న ప్రతి ఒక్కరికి మరియు కొత్తగూడెం జాతీయ రహదారిపై పోలీసులు ఒక ఆదరణ ప్రజాప్రతినిధుల యొక్క అభిమానము జాతీయ రహదారిపై ఉన్న వివిధ షాపుల వారు క్రైస్తవులకు చల్లని మజ్జిగ అందించడమే కాక వారి యొక్క భక్తి విశ్వాసాన్ని చాటుకున్నారని ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు విచారణ గురువులు జయనంద్. తెలిపారు ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్లు. జయరాజ్. జోసెఫ్. మరియు బాలస్వామి. జయానంద్ , కొత్తగూడెం విచారణ సిస్టర్లు, ప్యారిస్ కమిటీ, యూత్ సభ్యులు దొడ్డ రత్నం. మరియాదళం, కొత్తగూడెం. విచారణ పరిధిలోని ఐదు గ్రామాలు ప్రజలు భక్తులు ఉపదేశకులు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

**హైదరాబాద్,:** :సాధారణంగా చలికాలంలో విద్యుత్ వినియోగం తగ్గుతుంటుంది. కానీ ఇందుకు భిన్నంగా ఈసారి గ్రేటర్‌లో చలి ఎక్కువగానే ఉన్నా విద్యుత్ వినియోగం మాత్రం పెరుగుతూ ఉన్నది. 2023లో గ్రేటర్ వ్యాప్తంగా 50 నుంచి 55 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ డిమాండ్ నమోదవగా.. గత రెండు నెలలుగా ప్రతిరోజూ 60-65 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ డిమాండ్ నమోదవుతున్నది. 2023లో గ్రేటర్ పరిధిలో విద్యుత్ వినియోగం వార్షిక సగటు డిమాండ్ 2917 మెగావాట్ల నుంచి 2024లో 3218 మెగావాట్లకు పెరిగింది. వృద్ధి కూడా 10.18 శాతంగా నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా గత డిసెంబర్ 19నుంచి రోజూ గరిష్ఠ స్థాయిలో 257 మిలియన్ యూనిట్ల వినియోగమవుతోంది. 2023లో ఇదే సమయానికి 217 మి.యూ.లే ఉన్నది. రోజూ ఏకంగా 40 మిలియన్ యూనిట్ల డిమాండ్ పెరగడంతో డిస్కంలు అప్రమత్తమయినట్లు అధికారులు చెబుతున్నారు. ఒక్క గ్రేటర్‌లోనే గతం కంటే అదనంగా 200 మెగావాట్ల డిమాండ్ పెరిగింది. నగరంలో పారిశ్రామిక, గృహ వినియోగం వల్ల ఈ డిమాండ్ అధికమైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. నగర పరిధిలో 2024 డిసెంబర్ నాటికి 62.92 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. 2023లో 60.26 లక్షలు ఉన్నాయి. సంవత్సర కాలంలో రెండు లక్షల కొత్త కనెక్షన్లు వచ్చాయి.

ఆ నాలుగు నెలలు కీలకం..: సాధారణంగా విద్యుత్ వినియోగం మార్చి నుంచి గణనీయంగా పెరుగుతున్నది. ప్రతి సంవత్సరం మార్చి, ఏప్రిల్, మే నెలల్లో గరిష్ఠ స్థాయిలో వాడకం నమోదవుతున్నది. అయితే 2024 మార్చిలో వినియోగం 24.52 శాతం పెరుగుదల కనిపించగా, ఏప్రిల్‌లో 19.66 శాతం, మేలో 13.46 శాతం, జూలైలో 12.91 శాతం పెరుగుదల నమోదైంది. జూన్‌లో మాత్రం వినియోగం తగ్గింది. గత అనుభవాల దృష్ట్యా ఈ ఏడాది వేసవికి డిస్కం కార్యాచరణ చేపట్టింది. గత రెండేళ్లలో 80 నుంచి 90 మిలియన్ యూనిట్ల వి నియోగం నమోదు కాగా.. ఈ సారి సెంచరీ దాటుతుందని అంచనా వేస్తున్నారు. గరిష్ఠ డిమాండ్ 5 వేల మెగావాట్లకు తగ్గట్లుగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. జనవరి చివరి వరకు అందుకు తగినట్లుగా పనులు పూర్తి చేయాలని సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ అధికారులను ఆదేశించినా ఇంకా పనుల్లో వేగం పుంజుకోలేదు. సాంకేతిక కారణాల వల్ల ఫిబ్రవరి మొదటి వారం వరకు పనులు పూర్తిచేస్తామని అధికారులు చెప్పారు. మరోవైపు గ్రేటర్లో విద్యుత్ వినియోగం పెరగడానికి గృహజ్యోతి పథకం కూడా కారణంగా అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ పరిధిలోని 10 సర్కిళ్లలో 10.5 లక్షల మంది గృహజ్యోతి లబ్ధిదారులున్నారు. వారిలో గతంలో ప్రతినెలా 100 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే లక్షల మంది కనెక్షన్ దారులు గృహజ్యోతి అమలుతో ప్రతినెలా 140-160 యూనిట్ల వరకు విద్యుత్ వినియో గిస్తున్నారు.

# బ్రహ్మోత్సవాలలో పోలీస్ శాఖ సేవలు చిరస్మరణీయం.

### -పోలీస్ అధికారులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు...

హుజురాబాద్ ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక)అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి రూరల్ సీఐ కోరే కిషోర్ ఇల్లంతకుంట ఎస్ఐ రాజకుమార్ వీణవంక ఎస్ఐ తోట తిరుపతి లను మర్యాద పూర్వకంగా కలిసి వారికి స్వామి వారి ప్రసాదం మెమొంటో కళ్యాణం అక్షింతలు అందించి వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపినట్లు రామారావు పేర్కొన్నారు. అనంతరం రామారావు మాట్లాడుతూ, 13



రోజులపాటు సాగిన బ్రహ్మోత్సవాలలో పోలీస్ శాఖ అందించిన సేవలు అభినందనీయమని వారిని ఈ సందర్భంగా కలుసుకొని చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోధర్మకర్తలు.పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,కిషన్ రెడ్డి,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు, లావణ్య శ్రీనివాస్ ,నారాయణ రెడ్డి,రాజేందర్, మల్లేష్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# మొగిలిపేటలో బడిబాట కరపత్ర ఆవిష్కరణ



మల్లాపూర్ ఏప్రిల్ 18 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ మహబూబ్ ఖాన్ మరియు సభ్యులు, ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం లు,ఆశా వర్కర్లు , పిల్లల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు .వీరంతా కలిసి గ్రామంలో కరపత్రాలు పంచుతూ బడిబాట ర్యాలీ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. . ఇదే పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు బబ్బూరి రాజేంధర్ వారి ఇద్దరు పిల్లలను పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామం నుండి 5 అడ్మిషన్లు రావడం జరిగింది.సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా కరపత్ర%హా% ఆవిష్కరణ...

మల్లాపూర్ ఏప్రిల్ 18 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల సాతారం లో ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పిన్నంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సినబాధ్యత మనందరిపైన ఉన్నదన్నారు. మన ఊరి విద్యార్థులను మన ఊరి పాఠశాలలోనే చదివించాలన్నారు. ఆహ్లాదకరమైనా విద్యను ప్రభుత్వ పాఠశాలల ద్వారానే అందుతుంది అన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన పాఠశాలలలో నిర్వహిస్తున్న కో కరికులం కార్యక్రమాలను తల్లిదండ్రులకు, గ్రామస్తులకు వివరించాల్సిన అవసరం ఉన్నదన్నారు. కార్యక్రమంలో ఏ. ఏ. పి. సి. చైర్పర్సన్ నిగ శ్యామల,మాజీ ఎం పి టి సి గున్నాల శ్రీనివాస్, విడిసి చైర్మన్ లక్ష్మి



శ్రీనివాస్, వైస్ చైర్మన్ బడే రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, భూమేశ్వర్, ఉపాధ్యాయులు అపర్ణ, దీపక్, రాజ్యలక్ష్మి, చంద్రప్రకాష్, శ్రీనివాస్ రవళి, రేవతి అంగన్వాడి కార్యకర్తలు అనిత, అన్నపూర్ణ, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సురక్ష బీమ యోజన ద్వారా చెక్కు అందజేత

మల్లాపూర్ ఏప్రిల్ 18 2025 (తెలంగాణ పత్రిక) ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన కింద ప్రమాదవశాత్తు మరణించిన గొర్రె రాజం కుటుంబానికి రెండు లక్షల రూపాయల చెక్కును లీడ్ బ్యాంకు మేనేజర్ రాంకుమార్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ అందించారు. బీమా అంటే మనిషికి మాత్రం కాదని కుటుంబం మొత్తాన్ని కాపాడుతుందని తెలియజేశారు.. అందుకే ప్రతి ఒక్కరూ సురక్ష బీమా యోజన పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు



# అరుదైన గౌరవం దక్కించుకున్న దళిత నేత బత్తుల పాండు

హుజురాబాద్ ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని పలు సామాజిక ఉద్యమాలలో, దళిత బహుజన ఉద్యమంలో పాల్గొని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమాలు నడిపించినందుకు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అంబేద్కర్ జయంతి రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో బత్తుల పాండు కి దళిత రత్న అవార్డు ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. దానిని పురస్కరించుకొని జమ్మికుంట మండలంలోని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల పాండు కి సన్మానం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ టిఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య, టిఏవైఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ కుమార్, టిఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి వేణు, టిఏవైఎస్ నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్, టిఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పూలల నరేష్, సీనియర్ నాయకులు పాతకాల సంపత్,



పంబాల కులవృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల కమలాకర్, సీనియర్ నాయకులు సుద్దాల వెంకన్న,బత్తుల రామకృష్ణ, గుంటి రాజు, గడ్డం భార్గవ్ బత్తుల రాజేందర్, రౌతు ప్రసన్న కుమార్, రఘు అంబేద్కర్ సంఘం నాయకులు,కోలుగురి రవీందర్, మోలుగురి రాజేందర్,శనిగరపు మధు, జుకంటి అజేందర్,ఆదర్చంటి శశి తదితరులు పాల్గొన్నారు

# ఎల్లమ్మ గుడికి ఎంపీ నిధులతో 24 గంటల విద్యుత్ సౌకర్యం

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 ఇల్లంతకుంట రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద నిరంతర విద్యుత్ సౌకర్యం కోసం గాను కేంద్రం మంత్రి బండి సంజయ్ కుమార్ 3 లక్షల 80 వేల రూపాయలు మంజూరు చేయగా శుక్రవారం రోజున విద్యుత్తు పనులు పూర్తిస్థాయిలో పూర్తిచేసి ఎల్లమ్మ గుడికి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఇల్లంతకుంట అర్బన్ ఫీడర్ నుండి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి 24 గంటల విద్యుత్ కోసం గాను 25 కెవి సింగిల్ ఫేస్ డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట సెస్ ఏఈ నగేష్ కుమార్, లైన్ మెన్ అక్కెం ఎల్లయ్య ,ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య ఉపాధ్యక్షుడు అంతటి రమేష్ , ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్ కోశాధికారి ముంజ భాస్కర్ , మాజీ ఎంపిటిసి కొయ్యడ భాస్కర్. సభ్యులు బండారి రాజు అంతటి



శ్రీనివాస్ ముంజ భూపతి పంజాల సతీష్ శ్రీకాంత్ బండారి సత్తయ్య అంతటి బాలయ్య రాజయ్య కొయ్యడ లింగయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### - కాంగ్రెస్ మండల ఆధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కేంద్రం లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గుండెల్లి దేవేందర్ ,మద్దెల బాలనర్సవ్వ ,పోచవ్వ, ఇరవేణి రాజవ్వలకు 1,50,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మాట ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు అండదండగా ఉంటూ నిరుపేదలైన వారికి అనారోగ్యరీత్యా ప్రైవేటు హాస్పిటల్లో చేసుకున్న కుటుంబాలకు ఆసరాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సియం సహాయ నిదుల నుండి నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు



అందించడం జరిగిందన్నారు.ఇట్టి కార్యక్రమంలో హమీద్ తొ పాటు మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య ఏఎంసి డైరెక్టర్ కోట లింగం సోషల్ మీడియా శంకర్, ప్రసాద్ రావు, జంగం రాజులు,బంగ్ల రాజు గౌడ్, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి, పెద్దవేణి మల్లయ్య, బంటు ప్రసాద్, తోపాటు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు,

# ఇల్లందకుంట ఆలయ చైర్మన్ ను సన్మానించిన "టిడబ్ల్యూజేఎఫ్"సభ్యులు.

హుజురాబాద్ ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నూతన కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నూతన ఆలయ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ఇంగిలే రామారావు, ఆలయ పాలకవర్గాన్ని టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల. యోహాన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్ గా నియమించినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి కి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాన్ని భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి ఆలయ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ద్వారా ప్రత్యేక నిధులు




తీసుకొచ్చి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూపతి సంతోష్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎండి ఖాజా ఖాన్, కందుకూరి రాజు, రచ్చ రవి కృష్ణ, పెద్ది సంతోష్, కండెం వంశీ కృష్ణ, నాగపురి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధి వినాయక స్వామి వారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





వేములవాడ, ఏప్రిల్, 18, తెలంగాణ పత్రిక. మహారాష్ట్ర ముంబై పర్యటనలో ఉన్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి తెలుగు వారు ఘన స్వాగతం పలికారు.అనంతరం విప్ ముంబై లోని ప్రభాదేవి ప్రాంతంలో గల శ్రీ సిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నిమ్మపల్లిలో ఘనంగా బీరప్ప ఉత్సవాలు...



### - హాజరై ప్రత్యేక పూజలు చేసిన చల్మెడ లక్ష్మీనరసింహారావు...

కోనరావుపేట ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప ఆలయాన్ని నూతనంగా నిర్మించారు.కురుమ సంఘం నాయకులు ఇట్టి ఆలయంలో గత పది రోజులుగా బీరప్ప కామరాతిల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇట్టి జాతర మహోత్సవానికి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. ఆయనకు కురుమ సంఘం,బీఆర్ఎస్ నాయకులు,గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా



ఆయన బీరప్ప దేవుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఆ దేవుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,సింగిల్ విండో ఛైర్మన్ బండ నర్సయ్య,మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య,మ్యాకల ఎల్లయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు వెంగలి తిరుపతి గౌడ్,రుద్రంగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్,మాజీ సర్పంచ్ కదిరే శ్రీనివాస్,సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,దొంతరవేణి శ్రీనివాస్,గొప్పు పర్శారాములు,మల్లేష్,గంగాధర్,మందాల శ్రీనివాస్,శివతేజ.కురుమ సంఘం యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# నూతన ఎస్సై ప్రేమానందంకు సన్మానం

### - ఆదర్శ ఆటో యూనియన్ గంభీరావుపేట ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు నూతనంగా వచ్చిన ఎస్సై ప్రేమానందంను ఆదర్శ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సన్మానించారు అనంతరం ఎస్సై వారితో ఆప్యాయంగా మాట్లాడారు ఈ



కార్యక్రమంలో ఆదర్శ ఆటో యూనియన్ సభ్యులు ఇబాదుల్ల ఖాన్. గుడికాడి మహేష్ యాదవ్. ముజ్జు. కిషన్. శ్రీను. రమేష్ నాయక్. రాజు నాయక్. బాబా. బాల బూదయ్య. గుడ్ల స్వామి. రాహుల్ రాజు. ఎర్ర భాస్కర్ తదితరులు ఎస్సైని కలిసి సన్మానం చేసిన వారిలో ఉన్నారు

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్...

**- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18:రైతుల సంక్షేమానికి కట్టుబడటమే కాకుండా వారికి మరింత మేలు చేయాలన్న కృతనిశ్చయంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట, కొత్తపల్లి, నుస్తులాపూర్, నల్లగొండ, మక్తపల్లి,బాలయ్యపల్లి,పర్లపల్లి, మొగిలిపాలెం, నర్సింగాపూర్, పోలంపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల, గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడినల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతాంగానికి మేలు చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రైతు రుణమాఫీ అమలు చేసిందన్నారు. ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా రెండు లక్షల వరకు గల రైతుల రుణాలను మాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కు దక్కిందన్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,300 చెల్లించి కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని, దొడ్డు వడ్లకు రూపాయలు 2320 ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని వ్యాపారులకు కాకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,కుంట రాజేందర్ రెడ్డి,శ్రీగిరి రంగారావు,బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, రెడ్డిగాని రాజు, నోముల అనిల్,ఎలుక రాజు, గోదారి తిరుపతి, పొన్నాల చిరంజీవి, మార్క నర్సయ్య, పెంట వినోద్ కుమార్, చిట్టి బాబు, కె.సంపత్, జొన్నవగడ్డ లింగయ్య, చిరుతల శ్రీధర్, గట్టు మల్లేశం, దుబ్బాల నర్సయ్య, తూముల శ్రీనివాస్, ఎస్,తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి



కొడిమ్యాల ఏప్రిల్ 18.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలం తిప్పాయపల్లి గ్రామంలో మరియు అప్పారావుపేట గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి లబ్ధి పొందాలన్నారు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. సెంటర్లలో అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెనువెంటనే రైస్ మిల్లులకు తరలించి రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలువేరినారాయణ గౌడ్. గోగురిమహీపాల్ రెడ్డి. బండ రవీందర్ రెడ్డి. సామనపల్లి రమేష్. బండ నరసింహ రెడ్డి. నాగభూషణ్ రెడ్డి. గట్ల మల్లారెడ్డి. నేరెళ్ల బాలయ్య. ఇన్చార్జి ఏపిఎం అంకం పద్మ. వివోఏలు సుజాత .మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

# లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ గా తణుకు మహేష్



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ తణుకు మహేష్ న్యాయవాది ని డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అసిస్టెంట్ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ గా కొండ్ర మౌనిక నియమితులయ్యారు. జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ఆర్థిక స్థోమత లేని నిందితులకు వీరు ఉచితంగా న్యాయ సహాయము అందిస్తారు, తణుకు మహేష్ న్యాయవాది రెండవసారి డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ గా నియమితులయ్యారు. కాగా ఇట్టి లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్ ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు అభినందించారు

# భారీ ఈదురు గాలులతో కూడిన వర్ష బీభత్సం



కథనాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది ఆకాశం మేఘావృతమై మండలంలోని పలు గ్రామాల్లో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది భారీ ఈదురు గాలులకు కథలాపూర్ లోని రేకుల నిర్మాణం లాంటి తేల కొట్టుకపోయింది పంట పొలాలు నేలకొరిగాయి కొన్ని చోట్ల మామిడి కాయలు నేలరాలాయి మరియు కొన్నిచోట్ల భారీ వర్షం వలన వడ్ల కల్లా లోని వడ్లు కొట్టుకపోయి రైతులకు చాలావరకు నష్టాన్ని మిగిల్చాయి

# భక్తులతో కిటకిటలాడిన వేములవాడ రాజన్న క్షేత్రం



వేములవాడ, ఏప్రిల్,18, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం భక్తులతో కిటకిటలాడిన రాజన్న ఆలయం. ధర్మ దర్శనంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ముందుగా భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు.

# రెండేళ్ల బి ఆర్ ఎస్ పార్టీకి రజతోత్సవం ఎట్లా అయితది !?

**- అన్నం ప్రవీణ్ తెలంగాణ ఉద్యమకారులు.**



హుజురాబాద్ ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక)తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులకు అధికారం కోల్పోయాక మతిస్థిమితం లేకుండా వ్యవహరిస్తూ ఒకపక్క ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిష్టాత్మక నిర్ణయాలకు అడ్డుపడుతూ తెలంగాణ వ్యతిరేకులుగా వ్యవహరిస్తున్నారు. మరో ప్రక్క రెండేళ్ల టిఆర్ఎస్ పార్టీకి రజతోత్సవ సభ పేర్లతో హంగామా సృష్టిస్తున్నారు. ఇదంతా రాజకీయ లబ్ధి కోసం ఉనికి కాపాడుకోవడం కోసం వ్యక్తిగత స్వప్రయోజనాల కోసం మాత్రమే ఈ రజోత్సవాలు తప్ప ప్రజలకు కానీ తెలంగాణ రాష్ట్రానికి కానీ ఎటువంటి లాభం చేకూరదని ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ నిప్పులు చేరిగారు. తెలంగాణ ప్రజలు నిర్మించిన ఉద్యమంలో ఎన్నో పోరాటాల ఫలితం ఎందరో త్యాగదనుల కృషి విద్యార్థి అమరవీరుల త్యాగఫలం తెలంగాణ అమరవీరుల త్యాగఫలం విద్యార్థులు యువకులు మేధావులు సకల జనులు ఉద్యమించి తెచ్చిన తెలంగాణలో కెసిఆర్ కి పదేళ్లు ప్రజలు అధికారం ఇస్తే తెలంగాణ అమరవీరులను విస్మరించి, తెలంగాణ ఉద్యమాన్ని అపహాస్యం చేసి, తెలంగాణ ఉద్యమకారుల నిర్లక్ష్యం చేసి, యావత్తు తెలంగాణ ప్రజలను గాలికి వదిలేసి తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి, తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు. తెలంగాణ వాదం మీద తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి అధికారమిస్తే ఆ అధికారాన్ని తెలంగాణ రాష్ట్రపతి పేరుతో కుటుంబం ఇంటిల్లిపాది అధికారాన్ని అనుభవించి ఆ పార్టీ రద్దుకు పూనుకున్నాడు, తెలంగాణ ప్రజలు తెలంగాణ ఆత్మగౌరవంగా భావించిన టిఆర్ఎస్ పార్టీని రద్దుచేసి స్వప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీని సృష్టించారు. తెలంగాణ రాష్ట్ర సమితిని అనే పేరును మార్పు చేసుకున్నప్పుడే తెలంగాణ ప్రజలకి కేసీఆర్ కి పేగుబంధం తెగిపోయింది. ఇప్పుడు మళ్లీ దేశ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని పెట్టి దేశంలో ఎక్కడా పోటీ చేయకుండా కనీసం తెలంగాణ రాష్ట్రంలో సున్నా స్థానాలకు పరిమితమై రెండేళ్లు గడవక ముందే రెండేళ్ల పార్టీకే 25 సంవత్సరాల గల రజతోత్సవ సభతో ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నాడు ప్రజల విలువైన సమయాన్ని వృధా చేస్తున్నట్టుగా మేము భావిస్తున్నాము ఈ అసందర్భ కార్యక్రమానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత పార్టీ అధినేత కేసీఆర్ కి మరియు ఆ పార్టీ నాయకుల మీద ఉంది తెలంగాణ ప్రజలకి వెంటనే సమాధానం చెప్పాల్సిందిగా పేర్కొంటున్నాం అని తెలియజేస్తున్నాం.

# మహిళా సంఘ భవనానికి భూమి పూజ



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోతారం గ్రామంలో మహిళ కమ్యూనిటీ భవన భూమి పూజ చేయడం జరిగింది వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులు మరియు సిఏలు, టిపిసిసి కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సయ్య, శంకర్, రాజమల్లు, దేవయ్య, తుకారం, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



హుజురాబాద్ ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక) పెద్దపాపయ్యపల్లి గ్రామ పద్మశాలి సంఘం నూతన కమిటీ శుక్రవారం రోజు ఉదయం అధ్యక్షులు సుంకెనపల్లి శ్రీనివాస్ తో ,పాటు పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం కమీటిలోకి అధ్యక్షులుగా సంగెం ఐలయ్య, సలహాదారుగా సంగెం వెంకటస్వామి,కొక్కుల రవిందర్ ,బొల్లు లింగమూర్తి మరియు పది మంది కమిటీ సభ్యులుగా సంగెం భాస్కర్,తలకొక్కుల సమ్మయ్య,కొక్కుల సుధాకర్,కుసుమ సమ్మయ్య, సుంకేనపల్లి రాజేష్,చిదురాల చంద్రమౌళి, గుండేటి వైకుంఠం, చెన్నూరి సాంబయ్య, వేముల వెంకటేష్ ,జడల రాజమౌళి నీ తీసుకున్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వేముల యాదగిరి,పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బని రాజేందర్,నాయకులు మాణిక్యం మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అకాల వర్షం - అన్న దాతలకు అఫారనష్టం...



భీమారం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18 భీమారం మండల కేంద్రం లో శుక్రవారం కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో అరబోసిన వడ్ల ధాన్యం తడిసింది. ఆరుగాల కష్టాన్ని కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడ్డారు. కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. కళ్లెదుటే ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. నోటి వద్దకు వచ్చిన పంట పోయిందని ప్రభుత్వం రైతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు...

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు జరుపుకున్న క్రైస్తవులు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి,వీణవంక, ఏప్రిల్ 18.వీణవంక మండల కేంద్రంలో ని స్థానిక సి.ఎస్.ఐ, హెబ్రోన్ వంటి సంఘాలలో బైబిల్లో పలికిన ఏడు మాటలు గురించి అధ్యయనం చేస్తూ తండ్రీ[illegible]రేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించు నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువు అమ్మా,యిదిగో నీ కుమారుడు యిదిగో నీ తల్లి యోహాను , నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చెయ్యి విడిచితివి. నేను దప్పిగొనుచున్నాను యోహాను, సమాప్తమైనది . తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను అని , ప్రభువైన యేసుక్రీస్తు సిలువలో పలకడం జరుగుతుంది. ద్రాక్ష రసం పైన రాసిన ఉపాధ్యాయులను బట్టి సంబంధిత పాస్టర్ వీటిపై అధ్యయనం చేయడం జరుగుతుంది. ఈ గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని క్రైస్తవులు సంతోషంగా ఈ కార్యక్రమాలను జరుపుకోవడం[illegible]జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘాల పాస్టర్లు రెవ యేసు రత్నం, జోనాథన్, జయరాజ్ స్థానిక సంఘస్తులు ఫాస్ట్ రేట్[illegible]కమిటీ సభ్యులు మాదాసి సునీల్, సంగస్తులు[illegible]మిండ్ల ప్రకాష్ , కొండ్ర ప్రమోద్ రావు, మాదాసి ప్రకాష్, ప్రవీణ్, సుమన్, సంఘస్తులు పాల్గొన్నారు.

# బీసీలకు ప్రత్యేకమైన అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి..

**- బీసీ రాజ్యాధికారం సమితి చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ అతికం రాజశేఖర్ గౌడ్...**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 18)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బీసీలకు ప్రత్యేకమైన అసెంబ్లీ ,పార్లమెంట్ నియోజకవర్గంలను చట్టసభలలో బిల్లు తీసుకువచ్చి అమలు చేయాలని బీసీ రాజ్యాధికార సమితి చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జ్ అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో బీసీలకు ప్రత్యేకమైన అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు లేకపోవడం వల్ల రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బీసీలు రాజకీయంగా భవిష్యత్తులో ముందుకు వెళ్లాలంటే పెద్ద ఎత్తున చట్టసభలలో బిల్లు తీసుకువచ్చి బీసీలకు ప్రత్యేకమైన రాజకీయ అవకాశాలు కల్పించే విధంగా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలలో రాష్ట్రస్థాయి ,జిల్లా స్థాయి, మండల స్థాయి నామినేటెడ్ పోస్టులలో బీసీలకు సముచితమైన స్థానం ఇవ్వాలని పేర్కొన్నారు. గత కొన్ని ఏళ్లుగా బీసీలు రాజకీయంగా వెనుకబడి పోతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బీసీలకు న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గడప కొటేష్ కుమార్, జిల్లా నాయకులు వెంకటేష్, మల్లేశం, వేణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేత కార్మికుడు దుబాయ్‌లో ఆత్మహత్య



గంగాధర మండలం (తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18)గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో దూస వెంకటేష్ నేత కార్మికుడు తన కుటుంబాన్ని పోషించడం కొరకు సొంత ఊరిలో ఉపాధి కరువై అప్పుల భాధతో భార్య పిల్లలు తల్లిదండ్రులను వదిలి కొద్ది రోజుల క్రితం కొడుకు ఆరోగ్యం బాగాలేక 10 లక్షలు అప్పు చేశాడు అప్పు తీర్చేందుకు మరో అప్పు మహిళ సంఘాల గ్రూప్ లో డబ్బులు మూడు లక్షలు అప్పుచేసి దుబాయ్ వెళ్లాడు. అక్కడ కూడా సరైన ఉపాధి లేక అప్పుల బాధ తాల లేక మనస్థాపం తో దిగులు చెంది మొన్న 10 వ తేదిన ఆత్మహత్య చేసుకున్నాడు పోస్టుమార్టం చేసి నిన్న 17 తారీకున శవాన్ని గర్శకుర్తికి పంపించారు చనిపోయిన వెంకటేశం భార్య కావ్య, ఇద్దరు చిన్నపిల్లలు కొడుకు రితిష్ ,సంజన కూతురు వీరి దగ్గర డబ్బులు లేక చందాలు వేసి దాన సంస్కరణలు చేసినారు చిన్నపిల్లలు కోసం రాజకీయ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మమ్మల్ని ఆదుకోవాలని ప్రాధేయ పడుతున్నారు

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 18)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఈ రోజు పేదల పెన్నిది,బడుగు బలహీన వర్గాల కోసం జీవితాంతం కృషి చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని విలాసాగర్ గ్రామంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ పాలకవర్గం, యూత్ కాంగ్రెస్ నాయకులు, కుల సంఘాల నాయకులు,ప్రజలు,మాజీ,తాజా ప్రజా ప్రతినిధులు,అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## స్మార్ట్ మీటర్లతో ప్రజలకు భారం

రాష్ట్రంలో విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించాలంటే వినియోగదారుని అనుమతి కావాలి. అయితే అందుకు భిన్నంగా కరెంటు వాళ్లమని చెప్పుకుని షాపుల వద్దకు వెళ్తున్నారు. మీటరు మారుస్తున్నామని చెప్పి ప్రస్తుతం ఉన్న మీటరును తొలగించి దాని స్థానంలో స్మార్ట్ మీటరు బిగించి వెళ్ళిపోతున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించినవారు అదానీ మనుషులని, ఆ స్మార్ట్ మీటర్లు అదానీ కంపెనీకి చెందినవన్న విషయాలు వారికి తెలియదు. ఇది విద్యుత్ వినియోగదారులను మోసగించటమే.స్మార్ట్ మీటర్లు ఎవరివి?స్మార్ట్ మీటర్లు విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందివనేనని భ్రమింపచేయటం కోసం మీటరు పైన రక్షణగా బిగించే ప్లాస్టిక్ షీల్డ్ మీద తమ పంపిణీ సంస్థ పేరు ముద్రించుకుంటున్నారు. ఉదాహరణకు ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ పరిధిలో బిగించే స్మార్ట్ మీటర్ల షీల్డ్ పైన ప్రాపర్టీ ఆఫ్ ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ అని, ఎస్.పి.డి.సి.ఎల్ పరిధిలో బిగించే స్మార్ట్ మీటర్ల షీల్డ్ పైన ప్రాపర్టీ ఆఫ్ ఎస్.పి.డి.సి.ఎల్ అని ముద్రిస్తున్నారు. నిజానికి ఈ స్మార్ట్ మీటర్లు విద్యుత్ పంపిణీ సంస్థకు చెందినవి కావు. అవి అదానీ కంపెనీవి. ఈ మీటర్లను విద్యుత్ పంపిణీ సంస్థలు కొనలేదు. డి.బి.ఎఫ్.ఒ.ఒ.టి పద్ధతి కింద అదానీకి అప్పజెప్పారు. ఈ పద్ధతి కింద వారే ఈ స్మార్ట్ మీటర్లకు డిజైన్ చేస్తారు. వారే తయారు చేస్తారు. వారే పెట్టుబడి పెడతారు. మీటర్లు వారి యాజమాన్యంలోనే ఉంటాయి. వారే వాటిని పని చేయిస్తారు. చివరలో వారు పంపిణీ సంస్థలకు బదిలీ చేస్తారు. దీనిని బట్టి ఈ మీటర్ల డిజైన్ మొదలు నిర్వహణ వరకు మొత్తం అదానీ కంపెనీయే చేస్తుందని స్పష్టం అవుతుంది. స్మార్ట్ మీటర్లను గురించి సమాచార హక్కు చట్టం కింద అడిగినపుడు విద్యుత్ పంపిణీ సంస్థలు కూడా తాము స్మార్ట్ మీటర్లను కొనలేదని ధృవీకరించాయి. అందువలన స్మార్ట్ మీటర్లు అనేవి విద్యుత్ పంపిణీ సంస్థల ఆస్తి కాదు. ఎవరు పెట్టుబడి పెట్టి తయారు చేసి నిర్వహిస్తారో వారి ఆస్తి. ఇప్పుడు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లు అదానీ ఆస్తి. కనుక షీల్డ్ మీద తమ ఆస్తి అని ముద్రించటం వినియోగదారులను మభ్యపెట్టటం కోసమే.పని చేస్తున్న మీటర్లు తొలగించడం ఎందుకు?పని చేస్తున్న మీటర్లు తొలగించి స్మార్ట్ మీటర్లు ఎందుకు బిగిస్తున్నారు? ఇది ప్రతి వినియోగదారుడు వేసుకోవలసిన ప్రశ్న. భారత దేశంలో విద్యుత్ రంగంలో సంస్కరణల అనంతరం విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రైవేటు సంస్థలను అనుమతించారు. కాని విద్యుత్ పంపిణీలోకి ప్రైవేటు సంస్థలను అనుమతించలేదు. మోడీ సర్కారు వచ్చిన తర్వాత విద్యుత్ పంపిణీ సంస్థలను కూడా ప్రైవేటీకరించటానికి నిర్ణయించింది. దీనికి అనుగుణంగా "విద్యుత్ సవరణ చట్టం 2022" పేరుతో ఒక బిల్లును 2022 ఆగస్టు 8న పార్లమెంటులో ప్రవేశ పెట్టి అదే రోజున స్టాండింగ్ కమిటీకి పంపించారు. అప్పటి నుండి ఆ బిల్లు స్టాండింగ్ కమిటీ వద్దనే ఉన్నది.ప్రధానమైన మూడు సవరణలుమొదటి సవరణ ప్రకారం ఒకే ప్రదేశంలో అనేకమంది పంపిణీదారులకు లైసెన్సులు ఇస్తారు. ఇప్పటివరకు మనకు విద్యుత్ పంపిణీ చేస్తున్న ఎ.పి.సి.పి.డి.సి.యల్, ఎ.పి.ఎస్.పి.డి.సి.యల్, ఎ.పి.ఇ.పి.డి.సియల్ పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థలు. ప్రైవేటు సంస్థలు లేవు. ఈ చట్ట సవరణ జరిగితే ఈ ప్రాంతాలలో ప్రభుత్వ సంస్థలతోబాటుగా ప్రైవేటు సంస్థలు కూడా లైసెన్సులు పొంది విద్యుత్ పంపిణీ చేస్తాయి. మరో సవరణ ప్రకారం లైసెన్సు పొందిన వారందరూ లైన్లు వేయకుండా, ముందుగా ఎవరిలైన్లు ఉంటాయో వారు, తర్వాత లైసెన్సులు పొందిన వారిని కూడా ఆ లైన్లను వాడుకోనివ్వాలి. ఇక్కడ ముందుగా లైన్లు వేసుకున్నది ప్రభుత్వ రంగంలోని పంపిణీ సంస్థలు. ఇవి ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసినవి, ఇప్పుడు వీటిని లైసెన్సు పొందిన ప్రైవేటు సంస్థలకు కూడా పంచి ఇవ్వాలి. దీనివలన ప్రైవేటు సంస్థలకు వేరే లైన్ల కోసం పెట్టుబడి పెట్టనవసరంలేదు. ముందుగా ఏ పంపిణీ సంస్థ అయితే విద్యుత్ ఉత్పత్తి సంస్థలతో ఒప్పందం చేసుకుని ఉంటుందో ఆ ఒప్పందాలను తరువాత లైసెన్సులను పొందిన వారికి కూడా భాగం పంచి ఇవ్వాలన్నది ఇంకొక సవరణ. సహజంగానే ప్రభుత్వ రంగంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు ముందుగా ఒప్పందం చేసుకుని ఉంటాయి. వాటిని తరువాత లైసెన్సు పొందిన ప్రైవేటు సంస్థలకు కూడా ఇవ్వాలి. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించటం కోసమే "విద్యుత్ సవరణ చట్టం 2022" తీసుకొస్తున్నారని స్పష్టం అవుతున్నది. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించటానికి ప్రాథమిక చర్యగా ఈ స్మార్ట్ మీటర్లను ప్రవేశపెట్టారు.వినియోగదారులకు నష్టంపీక్ సమయం పేరుతో అధిక చార్జీలు వసూలు చేయాలని విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. ఏ సమయానికి ఎంత విద్యుత్ వాడుకున్నారన్నది రికార్డు చేసే సదుపాయం ఈ స్మార్ట్ మీటర్లలో ఉన్నది. ఇది ప్రజలకు భారం అవుతుంది. %-% పోస్ట్ పెయిడ్ విధానంలో బిల్లు చెల్లించటానికి 15 రోజులు గడువు ఉంటుంది. బిల్లు చెల్లించడానికి, చెల్లించకపోతే పెనాల్టీతో చెల్లించటానికి, అప్పటికీ చెల్లించకపోతే, కనెక్షన్ కట్ చేయటానికి నిర్దిష్టమైన గడువు ఉంటుంది. బిల్లు చెల్లించటానికి వినియోగదారునికి వెసులుబాటు ఉంటుంది. ఈ గడువు వరకు వినియోగదారునికి విద్యుత్ సరఫరా గ్యారెంటీ ఉంటుంది. ఇవి ప్రీ పెయిడ్ మీటర్లు. ప్రీ పెయిడ్ విధానంలో అది ఉండదు. ఎప్పుడు డబ్బులు అయిపోతే అప్పుడు కనెక్షన్ కట్ అవుతుంది.

# కొండగట్టులో మరుగుదొడ్లకు మోక్షం ఎప్పుడో...?

**-వేలాది భక్తుల అవసరాలను విస్మరిస్తున్న పాలకులు.!**

**-జాతీయ మానవ హక్కుల కమిటీ, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్..**

కొడిమ్యాల ఏప్రిల్ 18.తెలంగాణ పత్రిక. .పవిత్రతకు ప్రతీకగా నిలిచిన కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనార్థం రోజూ వేలాది భక్తులు వస్తున్నారు.దిగువ కొండగట్టులో భక్తుల కోసం నిర్మించబడిన మరుగుదొడ్లు మాత్రం నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. ప్రభుత్వ ఖర్చుతో 15 ఏళ్ల క్రితం దిగువ కొండగట్టు లొ నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ ఇప్పుడు శ్మశాన నిశ్శబ్దంలో మూతపడి ఉంది.శుభ్రత లేదంటే వాడకంలో ఉండటం ఎలా?ఇది భక్తుల పుణ్యక్షేత్రమా? లేక పాలకుల నిర్లక్ష్యానికి ముద్దుబిడ్డలా? అనే ప్రశ్న ప్రతి భక్తుని మనసులో ఊసులేస్తోంది.ప్రభుత్వం నిర్మించింది... కానీ పాలన ఎవరెవరి చేతుల్లో? ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ సౌకర్యాన్ని భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చూడాల్సిన వారు ఎవరూ పట్టించుకోలేదు.నిర్వహణ బాధ్యత ఎవరిది? ప్రజాధనాన్ని వృథా చేయడమే పాలకుల పని అయిందా?మూత్ర విసర్జనకూ చోటు లేదు...దేవాలయం పూర్ణంగా సందర్శకులతో కిటకిటలాడుతోంది,కానీ శౌచాలయం మాత్రం మూతపడ్డ గుడిలా ఉంది!"అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు భక్తులు.భగవంతుడిని దర్శించడం పుణ్యం,కానీ మూత్ర విసర్జన కోసం మడులి తిరగడం అవమానం అంటున్నారు.జాతీయ మానవ హక్కుల కమిటీ,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ ఆవేదనతో...!ఇకనైనా అధికారులు మేల్కొనాలి. మూతపడిన మరుగుదొడ్లని వెంటనే మరమ్మతు చేసి భక్తుల వినియోగానికి అందుబాటులోకి తేవాలి.భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడం కూడా భక్తిసేవే అన్న విషయాన్ని పాలకులు మరవకూడదు.ప్రజా ధనంతో నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణ ఎవరి బాధ్యత?15 ఏళ్లుగా



పట్టించుకోకుండా వదిలేయడమే పాలనా?భక్తుల అవసరాలను విస్మరించడం ప్రజాసేవ ఎలా అవుతుంది కొండగట్టు కీర్తికి మచ్చ వేస్తున్న ఈ నిర్లక్ష్యం పట్ల ఎవరైనా బాధ్యత వహిస్తారా? లేక ఈ ప్రశ్నలూ గాలిలో కలిసిపోయే లెక్కలా?....


# భారతీయ రైతును రక్షించేదెవరు?

భారత వ్యవసాయ రంగ ప్రగతిలో జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, ప్రాంతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాల పాత్ర కీలకం. వాటిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒకటి. దానిని రైతు ఉద్యమ నాయకుడు, అఖిల భారత కిసాన్ సభ మొదటి కార్యదర్శి అయిన ఆచార్య ఎన్.జి.రంగా పేరు మీద మార్పు చేసుకొన్నాం. అటువంటి అనేక మంది రైతు నాయకుల స్ఫూర్తితో, రైతు వ్యవసాయాన్ని రక్షించుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం. దేశం సాధించిన హరిత, క్షీర, నీలి విప్లవాలకు దోహద పడిన మానవ వనరు-విద్య విస్తరణ పరిశోధనకు తగినట్లుగా-రపొందించుకొంటున్నాం. దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపుగా అనేక పురస్కారాలు లభించాయి. స్వపరిపాలన మొదటి దశలో కేవలం 50 మిలియన్ టన్నులున్న తిండి గింజల ఉత్పత్తిని మూడు నాలుగు దశాబ్దాల కాలంలో ఐదారు రెట్లు పెంచుకోవటానికి దోహదపడ్డాం. అదే విధంగా పాలు, చేపలు, గుడ్లు, మాంసం, పండ్లు, కూరగాయల ఉత్పత్తులు పెరిగే సాంకేతికాల్ని అభివృద్ధి చేశాం. దేశం ఆహార భద్రతకు చేరగలిగింది.అయితే, 1990 నుండి మన వ్యవసాయం మరో మలుపు తిరిగింది. కేవలం ఉత్పత్తులపై కేంద్రీకరించిన ఫలితంగా, వ్యవసాయ వనరులు దిగజారాయి. ముఖ్యంగా మన కుటుంబ వ్యవసాయానికి కీలకమైన సన్న-చిన్న కారు రైతులు ప్రతికూల స్థితికి నెట్టబడ్డారు. పర్యావరణ పరంగా, ప్రజారోగ్య రక్షణ పరంగా నష్టపోతూ వస్తున్నాం. ప్రపంచ స్థాయి సంస్థలు క్రోడీకరించిన అంశాల్ని గుర్తించి, వ్యవసాయ పరంగా మార్పులు చేసుకోవాలనే స్థితికి వచ్చాము. లేకుంటే జరుగుతున్న పరిణా మాలు మనల్ని మళ్లీ ఆహార భద్రత లేని దేశంగా మార్చే దశలోకి వస్తామని గుర్తించాము. 2013లో మనం చేసుకొన్న 'ఆహార హక్కు చట్టం' నీరు కార్చే స్థితిలోకి వచ్చిందా? అని గందరగోళం వైపు నెట్టబడ్డామా? దీనికి ప్రపంచ వాణిజ్య సంస్థ (గాట్) తెచ్చిన, మేధోపర హక్కు నియమాలు (ఐ.పి.ఆర్) వ్యవసాయాన్ని కూడా ప్రభావితం చేశాయి. భారత దేశానికి అనువైన కుటుంబ వ్యవసాయం బదులుగా ఐరోపా, అమెరికా, జపాన్, ఇజ్రాయిల్ కార్పొరేషన్ల వ్యవసాయాన్ని మనం కూడా అమలు చెయ్యాల్సిన స్థితికి నెట్టబడ్డాం. వ్యవసాయం ముఖ్య మానవ వనరైన సన్న చిన్నకారు రైతులు, దిన కూలీలు నిరుద్యోగులుగా మారుతున్న దశ మొదలయ్యింది. పంటల విత్తనాలు కంపెనీల గుత్త సొమ్ముగా మారాయి. అలాగే వ్యవసాయ రసాయనాలు, ఇతర ఉపకరణాలు అత్యంత 'ఖరీదుగా' మారాయి. పంటల ఉత్పత్తి పెట్టుబడులు అనూహ్యంగా పెరిగాయి.పరిణామాల్ని గుర్తించిన కొందరు వ్యవసాయ రంగ అనుభవ నేపథ్యమున్న వారు 'మన కోసం మనం' అనే డా.వర్గీస్ కురియన్ తాత్వికతను ముందుకు తెచ్చే ప్రయత్నం 2012లో గుంటూరు జిల్లాలో మొదలెట్టారు. ముఖ్యంగా పంట విత్తనాలపై హక్కు రైతుకు వుండాలని రైతులు తక్కువ పెట్టుబడితో సాగు వైపు మరలే విధంగా పరిశోధనా రంగం, విస్తరణ శాఖలు పని చేయాలని ఉద్యమాన్ని మొదలెట్టారు. ప్రాంతీయంగా గుంటూరు ప్రకాశం, కృష్ణా, ఖమ్మం జిల్లాల పత్తి రైతుల్ని పరస్పర సహకార సహాయ సంఘాల ద్వారా ప్రభావితం చేసే ప్రయత్నాలు మొదలెట్టారు. వారికి సహకారంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం 'లాం', శాస్త్రవేత్తలు, గుంటూరు వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు రైతు శిక్షణలు జరిపారు. దాన్ని 'రైతు రక్షణ వేదిక'గా నడిపారు. అయినా ఆ ప్రయత్నం ఇంకా ప్రారంభ స్థాయిని దాటలేదు. దానికి ముఖ్య కారణం స్థానిక విత్తన వ్యవసాయ రసాయన కంపెనీల ప్రచార హోరు, తాత్కాలిక ఫలితాలిచ్చే ఉపకరణాల జోరు. రైతు రక్షణ వేదిక సభ్యులు కొందరు ప్రభుత్వ సహకారంతో, దాతృత్వ పెట్టుబడిదారుల దన్నుతో నడపబడే ప్రకృతి వ్యవసాయం, వరవడిలో పడ్డారు. అయినా ఆంధ్రప్రదేశ్ నిరంతరం వ్యవసాయ సంక్షోభ రాష్ట్రంగానే గుర్తించబడుతున్నది. రైతుల ఆత్మహత్యలు ఆగలేదు. వ్యవసాయ రసాయనాల వాడుక పరంగా రాష్ట్రం మొదటి వరసలోనే ఉంది. ప్రభుత్వం నియమించిన వ్యవసాయ సంక్షోభ కమిటీల సిఫార్సులు అమలుకు నోచుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రొ.స్వామినాథన్ నేతృత్వాన అధ్యయన కమిటీని వేసింది. ఆ కమిటీ సూచించిన అంశాన్ని గత యు.పి.ఎ ప్రభుత్వంగాని, ఇప్పటి ఎన్.డి.ఎ ప్రభుత్వం గాని పట్టించుకోలేదు. దానికి స్పందించిన ప్రొ.స్వామినాథన్ తన అభిప్రాయాన్ని ఈ విధంగా వ్యక్తపరిచారు."భారతదేశం ఇరవయ్యవ శతాబ్దం చివరి దశలో ఆహార కొరత నుండి బయటపడ్డదని చెప్పుకొచ్చాం. కాని 21వ శతాబ్దంలో మళ్లీ మనల్ని ఆహార భద్రతలో ఉంచగలిగేదెవరు? అనే అనుమానం వస్తున్నది. గత రెండున్నర దశాబ్దాలుగా, ఆత్మహత్యల వార్తల్లో రైతులే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. దాదాపు 3.5 లక్షల మంది ఆహార ఉత్పత్తిలో అత్యంత కీలకమైన రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనేక మంది రైతు, రైతు కూలీలు వ్యవసాయం వదిలేసే దశకు చేరారు. ఈ ప్రభావం వల్ల భారత ప్రభుత్వం తన ఆర్థిక సంస్కరణల వలయం నుండి బయటపడి మానవతతో కూడిన అభివృద్ధి పథకాల్ని చేపడతామని, 2004లో స్పష్టంగా ప్రకటించి పాలన మొదలెట్టింది. ఆ క్రమంలో జాతీయ వ్యవసాయ కమిషన్ వేసి నన్ను దానికి చైర్మన్ చేసి, వెంటనే తగిన పరిష్కార సిఫార్సులు చెయ్యమన్నారు. అయితే మిత్రులు సాయినాథ్, దేవేంద్ర శర్మ, సునీతా నారాయణ్, సుమన్ సహారు, సతీష్, రామాంజనేయులు వంటి అనేక మందితో చర్చించి అది వ్యవసాయ కమిషన్ కాదు రైతు కమిషన్" అని నిర్ధారించి ప్రభుత్వానికి సమగ్రంగా (6) నివేదికల ద్వారా 2007 నాటికి ముందుంచాము. ప్రభుత్వం దాన్ని పార్లమెంటులో చర్చించి సహేతుకమైన సిఫార్సుల్ని అమలు చేస్తారని ఆశించాను. తద్వారా వ్యవసాయ రంగాన్నే నమ్ముకొని బతుకుతున్న చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు రక్షించబడతానని ఎదురు చూస్తూ వచ్చాం. కాని ఇప్పటి వరకు వాటి అమలు విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కారణం అర్థమౌతూనే ఉంది. ప్రభుత్వం దృష్టిలో, ఆహార-వ్యాపార వర్గం అత్యంత కీలకం. ఈ సమస్యను దేశ ఉన్నత న్యాయస్థానం కూడా చర్చించి ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం (ఎన్.డి.ఎ) వచ్చింది. ఇది ఎన్నికల ముందుగా చెప్పినట్లు 'జాతీయ రైతు కమిషన్' ముఖ్య సిఫార్సుల్ని అమలు చేయగలదేమో చూద్దాం! ప్రముఖ ఆర్థికవేత్తలైన వి.కె.రామచంద్రన్, మధురా స్వామినాధన్, వెంకటేష్ ఆత్రేయ, కిసాన్ సంఘ నాయకుడు హన్నన్ మొల్లా తోపాటు అనేక మంది ఆలోచనాపరులు, సామాజిక ఉద్యమకారులు (ప్రొ.ఎం.ఎస్.స్వామినాధన్ పరిశోధనా కేంద్రం-చెన్నై, 24.6.2015) పాల్గొన్న సమావేశంలో, స్వామినాధన్ ముఖ్య వక్తగా చేసిన ప్రసంగ సారాంశమిది (నేను ఆ సమావేశంలో పాల్గొన్నాను). గత దశాబ్ద కాలంలో జరిగిదేంటో చూశాం. చెప్పేదానికి ప్రభుత్వం కట్టుబడకపోగా, ఇంకా వ్యాపార వర్గాల ప్రయోజన లక్ష్యంతో, రైతుల్ని దిగజార్చే చట్టాల్ని చేసింది. దేశ ఉన్నత న్యాయ స్థానం ఇచ్చిన సూచనలను, తీర్పును గౌరవించలేదు. పైగా రైతు సంఘాల ఉద్యమాల్ని అణచటానికి భయంకర నియంతృత్వ ధోరణిలో రైతులపై కాల్పులు జరుపుతున్నది. ఉత్తర భారతదేశ వ్యవసాయ కూలీలు నిరంతర వలసల్లో మునిగిపోయినా ప్రేక్షక పాత్ర వహించింది ప్రభుత్వం. పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర రైతుల పాదయాత్రల్ని, నిరాహార దీక్షల్ని లెక్క చెయ్యకుండా, పరోక్ష సంస్కరణల ద్వారా ఆహార వ్యాపారులకు అనుకూలమైన చట్టాల్ని అమలు చేస్తున్నది. ప్రొ.స్వామినాథన్, తన జీవిత చివరి దశల్లో ప్రభుత్వాల నిరంకుశ వైఖరి గుర్తించి, తాము సాధించిన వ్యవసాయ ప్రగతి నిష్ప్రయోజనమైనదని, 'హరిత విప్లవం' తెచ్చిన మార్పులు వ్యాపారులకు రైతుల కంటే ఎక్కువ లాభం తెచ్చిందని బయటకు చెప్పుకున్నారు. స్వామినాథన్, ప్రొ.రతన్ లాల్ వంటి శాస్త్రవేత్తల వంటి వారితో చర్చించి ప్రపంచ వ్యాపిత వ్యవసాయ మార్పుల్ని క్రోడీకరించారు. వారు ప్రతిపాదించిన భూమి కేంద్ర వ్యవసాయం, ఉత్పత్తి దారుడి రక్షణనిచ్చే పంటల సాగు విధానాల విలువను గుర్తించారు. తన చివరి ఉపన్యాసంగా ప్రొ.రతన్ లాల్ (ప్రపంచ ఆహార పురస్కారం-2020 పొందిన సందర్భంగా) సూచించిన ముఖ్య అంశం, విత్తనం చుట్టూ పరిభ్రమించిన హరిత విప్లవం, భూమికి, రైతుకు, ప్రజారోగ్యానికి ఎంత నష్టం కలిగిందో వివరించారు. ఆ ప్రభావంతో తన పరిశోధనా కేంద్ర లక్ష్యాల్ని కూడా మార్పు చేయించారు.ఈ నేపథ్యంలో, రైతు రక్షణ వేదిక ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానం ఎందుకు? ఎలా? అనే చర్చా గోష్టిని నిర్వహిస్తూ వచ్చింది. గత చర్చల్లో (2016, 2018, 2019 సంవత్సరాల్లో) ప్రత్యామ్నాయ వ్యవసాయం కోసం కృషి చేసే ప్రముఖులు, ప్రభుత్వ వ్యవసాయ కమిటీ నిపుణులైన ప్రొ.ఆర్.రాధాకృష్ణ, గుజరాత్ బంగాళదుంప విత్తన కంపెనీలపై ఉద్యమించిన ఆనందకుమార్ యాగ్నిక్, డా.కవిత కురగంటి, వివిధ వ్యవసాయ అధ్యయన కమిటీల్లో ముఖ్య సభ్యుడిగా ఉన్న ప్రొ.నరసింహారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ పరంగా దాతృత్వ పెట్టుబడిదారుల ఆర్థిక దన్నులో రైతు సాధికారత కోసం ప్రకృతి వ్యవసాయ ఉద్యమాన్ని నడిపే విజయకుమార్, అదే విధంగా ప్రభుత్వ శాఖల్లో ఆవు కేంద్ర ప్రకృతి వ్యవసాయంపై ప్రచారం చేసే ఉద్యోగులు, అధికారులు రైతు అవగాహన చర్చల్లో పాల్గొనేందుకు ఇష్టపడలేదు.మళ్లీ 2025 ఏప్రిల్ 8వ తేదీన ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రత్యామ్నాయ వ్యవసాయం ఎందుకు? ఎలా? అనే గోష్టిని రైతు రక్షణ వేదిక నిర్వహించింది. దీన్ని డా.శారదా జయలక్ష్మి దేవి, వైస్ ఛాన్సలర్ ప్రారంభించి సందేశం ఇచ్చారు. ముఖ్యంగా రైతులు, ఖర్చు తక్కువ వ్యవసాయం వైపు మరలాలని సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం కూడా పరిశోధనాపరంగా ఈ అంశానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతు రక్షణ వేదిక రూపొందించిన సమాచార పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త ప్రొ.డి.నరసింహారెడ్డి చాలా వివరంగా వ్యవసాయ మార్పు ఎలా జరగాలో తెలియజేశారు. ముఖ్యంగా దేశంలో, కేరళ (ప్రభుత్వ సహకారం) సిక్కిం (సేంద్రియ వ్యవసాయం), ప్రపంచంలో క్యూబా (శాస్త్రీయ సేంద్రియ వ్యవసాయం) ద్వారా ఏ విధమైన దిశలో వ్యవసాయాన్ని మార్చగలిగారో వివరించారు. డా.బి.శరత్ బాబు (ఐ.సి.ఎ.ఆర్ విత్తన

# ప్రతి హిందువు సనాతన ధర్మాన్ని కాపాడండి, కుటుంబాలతో సహా దేవాలయాలను దర్శించుకోవాలి

**- బొట్టు వెంకట్ ముదిరాజ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ అమ్మవారి భక్తుడైన బొట్టు వెంకట్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి హిందువు ప్రతి శనివారం మంగళవారం ఆలయానికి చేరుకోవడం అలవాటు చేసుకోవలన్నారు . క్రైస్తవులు ఆదివారాల్లో చర్చికి వెళ్లినట్లు, ముస్లింలు శుక్రవారం రోజున మసీదుకు వెళ్ళినట్టు మనందరం శనివారం/మంగళవారం రోజు హనుమాన్ మందిరం, ఇతర దేవాలయాలకు వెళ్లాలన్నారు మంగళవారం కేవలం బలం, బుద్ధి, శక్తి రోజుయే కాదు ఇది ఆంజనేయుని రోజు కూడా హిందువు ఎప్పటికీ హిందువు కోసం నిలబడలేడని మీరందరూ ఫిర్యాదు చేస్తున్నారు. మీరు కనీసం వారానికి రెండుసార్లు ఒకరినొకరు కలుసుకున్నప్పుడు ఎడారిగా ఉన్న మన దేవాలయాల్లో శక్తి వస్తుంది సంస్థాగత ప్రదేశాలుగా అభివృద్ధి చెందదుతది.ప్రతి శనివారం/మంగళవారం సాయంత్రం 7:00 నుండి 7:30 మధ్య, మీరు ఎక్కడ ఉన్నా ఆలయానికి చేరుకోవాలి. ఇది హనుమాన్ చాలీసా హారతి సమయం. మీరు ఇంట్లో ఉంటే ఇంటి దగ్గర ఉన్న గుడిలో షాపులో ఉంటే షాప్ దగ్గర ఉన్న గుడిలో ఆఫీస్ దగ్గర ఉన్న గుడిలో ప్రతి శనివారం/మంగళవారం ఆలయానికి చేరుకోవాలి. 7:00 నుండి 7:30 వరకు.భారతదేశంలో లక్షలాది దేవాలయాలు ఉన్నాయని కేవలం 50 నుండి 100 మంది మాత్రమే ప్రతి ఆలయానికి చేరుకుని, శంఖం హారతి శబ్దాలు వారి గంటలతో ప్రతిధ్వనించినట్లయితే, భారతదేశం మొత్తంలో ప్రతి శనివారం/మంగళవారం సరిగ్గా 7:00 గంటలకు మిశ్రమ సంగీతం. 7 వరకు: ఇది 30 మధ్యలో ప్రతిధ్వనిస్తే, ఈ స్వరం ప్రపంచం మొత్తానికి వెళుతుంది, దాని ప్రభావం చాలా విస్తృతంగా ఉంటుంది. సమస్యలన్నీ కర్పూరంలా ఎగిరిపోతాయి, హిందువులు ఇంత పెద్ద సంఖ్యలో తమ దేవాలయాలకు చేరుకున్నప్పుడు, అది కూడా ప్రతి శనివారం/మంగళ వారం, హిందువులను ఆటపట్టించే ధైర్యం ఎవరికి ఉండదు. వీలైతే భార్యాబిడ్డలను తీసుకుని గుడికి వెళ్లండి, ప్రతి శనివారం/మంగళవారం ఈ విధంగా క్రమం తప్పకుండా గుడికి చేరుకుంటే మీ ఇరుగుపొరుగు వారు కూడా మీతో కలుస్తారని మీకే తెలుస్తుంది, మీ బాంధవ్యం పెరుగుతుంది. ఆపై మీరు కూడా ఒకరికొకరు సుఖ దుఃఖాలలో పాలుపంచుకుంటారు, అదే విధంగా మనమందరం ఐక్యత అనే దారంలో కట్టుబడి ఉంటాము. ఈరోజే ప్రతిజ్ఞ చేయండి, మనం ఏమి చేస్తున్నా, ప్రతి శనివారం/మంగళవారం 7:00 నుండి 7:30 వరకు, మేము ఖచ్చితంగా ఆలయానికి చేరుకుంటాము, మన కోసం కాదు, మన ధర్మం కోసం, మన సమాజం మన కుటుంబాల కోసం. ఇప్పుడు ఇది అవసరం అయిందని గుర్తుంచుకోండి. మీరు దీన్ని ఎంత త్వరగా ప్రారంభిస్తే, అంత త్వరగా మీరు ఐక్యత యొక్క దారంలో ఒకరికొకరు ముడిపడి ఉంటారు. అలాగే మన హిందూ సంప్రదాయం ఆదివారం అంటే సూర్యుని రోజు ఆ రోజు,



మాంసం, మందు , మగువా, తో ఎంత దూరం ఉంటే అంత మంచిది ... ఆదివారం అంటే పరమా పవిత్రమైన రోజు ముక్కోటి దేవతలు ఆ సూర్యభగవానుని ఆగమనం కోసం ఎదురుచూస్తూ ముక్కోటి దేవతలే పూజలు చేస్తారు. మనం కూడా ఆ సూర్య భగవానుని ఆశీస్సులు ఉండాలని ఆశిస్తూ .ఆదివారం అందరం పాటిద్దాం అన్నారు,